Pubilshed from Eluru

PRGI NO : APTEL/25/A1219

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




ఏలురు ELURU | సంపుటి : 02 | సంచిక : 125 | మంగళవారం | ఏప్రిల్ 7, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ

Vol.No : 02 | Issue No : 125 | Tuesday | 7 APRIL 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



మధ్యప్రాచ్య శాంతి కోసం

## కలిసి పనిచేద్దాం

» చైనా - రష్యాలు ప్రతిన

బీజింగ్ : మధ్యప్రాచ్య శాంతి కోసం రష్యా - చైనాలు ప్రతినబూనాయి. హర్మూజ్ జలసంధి మూసివేత అనంతరం ప్రాంతీయ స్థిరత్వానికి, ఇంధన సరఫరా గొలుసుకు ప్రమాదం కలిగించే పరిస్థితిని

2 పేజీలో..



## పాకిస్తాన్ పాటే పాడుతున్న కాంగ్రెస్



» ప్రధాని నరేంద్ర మోడీ

గౌహతి : కాంగ్రెస్ పార్టీకి పాకిస్థాన్‌తో సంబంధాలు ఉన్నాయని ప్రధాని నరేంద్ర మోడీ అస్సాంలో జరిగిన ఎన్నికల ర్యాలీలో కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. సోమవారం అస్సాం బార్పేట ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న మోడీ..

2 పేజీలో..

## ఇరాన్‌తో యుద్ధం..

» ఆ దేశంలోని కుర్దులు మోసం చేశారంటూ ట్రంప్ ఆగ్రహం
» గత ఏడాది డిసెంబర్‌లో ఇరాన్‌లో ఆందోళనలు
» కుర్దుల ద్వారా నిరసనకారులకు ఆయుధాలు పంపించామన్న ట్రంప్
» ఆయుధాలు నిరసనకారులకు ఇవ్వకుండా తమ వద్ద ఉంచుకున్నారని ఆరోపణ

అమెరికా : ఇరాన్‌లోని కుర్దులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరాన్‌లో నిరసనకారులకు చేరవేసేందుకు తాము రహస్యంగా ఆయుధాలు పంపిస్తే, అవి వారికి చేరలేదని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఆయన తన ట్రూత్ సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు.ఇరాన్‌లో నిరసనకారులకు ఆయుధాలు చేరవేయాలనే ఉద్దేశంతో కుర్దుల ద్వారా వాటిని పంపించామని పేర్కొన్నారు. పెద్ద ఎత్తున తుపాకులు పంపించినట్లు తెలిపారు. కానీ ఈ ఆయుధాలు నిరసనకారులకు చేరలేదని అనుకుంటున్నానని, వాటిని కుర్దులు తమ వద్దనే ఉంచుకున్నట్లుగా ఉందని అసహనం వ్యక్తం చేశారు.

- మిగతా 2లో..

# నీరు ఉంటే.. సంపద ఉన్నట్లే



» జల సంరక్షణకు 100 రోజుల యాక్షన్ ప్లాన్
» రాష్ట్రానికి ద్రోహం చేసిన పార్టీ వైసీపీ
» యాడికి 'జలధార' సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు
» నీటి భద్రత..సాగునీటి సంఘాల బాధ్యత యాప్ లాంచ్
» అమరావతికి చట్టబద్ధతపై సీమ ప్రజల హర్షం
» తాడిపత్రి నియోజకవర్గ అభివృద్ధి నివేదికను ప్రజల ముందుంచిన సీఎం

ప్రజాభూమి ప్రతినిధి,తాడిపత్రి : జలమే సంపద... దాన్ని ఎంత పొదుపుగా వినియోగించుకుంటే అంత సంపదను సృష్టించవచ్చని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. 'జలధార'తో రాష్ట్రంలోని ప్రతీ ఎకరాకు సాగునీరు అందించేలా జలహారతి కార్యాచరణ చేపడదామని పిలుపునిచ్చారు. అనంతపురం జిల్లా, యాడికిలో 'జలధార..నీటి భద్రత-సాగు నీటి సంఘాల బాధ్యత' అనే కార్యక్రమంలో పాల్గొని 100 రోజుల యాక్షన్ ప్లాన్‌ను ముఖ్యమంత్రి విడుదల చేశారు. అనంతరం నీటి భద్రత-సాగునీటి సంఘాల బాధ్యత పేరుతో రూపొందించిన యాప్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ....నీరు మనందరికీ సర్వస్వమని, నీటిని సంరక్షించుకోడానికే వంద రోజుల యాక్షన్ ప్లాన్ చేపట్టామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. 'రాష్ట్ర వ్యాప్తంగా నీటి భద్రత కోసమే పనిచేస్తున్నాం. పరిగెత్తే నీటిని నిలబెట్టాలి, నిలబడిన నీటిని నిల్వ చేయాలి..నిలబడిన నీటిని జలాశయంలో చేసేందుకు ప్రయత్నించాలి. నీటి సంరక్షణకు ఇంకుడు గుంతలు, చెక్ డ్యామ్‌లు, తుంపర సేద్యం, సూక్ష్మసేద్యం లాంటి అనేక ప్రయత్నాలు చేసి ముందుకు వెళ్లాం. పంట కుంటలు, కాలువలు, చెరువుల్లో మట్టి తీసి పొలాలకు వేశాం. ఎన్టీఆర్ జలసిరి ద్వారా ట్రెంచ్‌లు, నీరు చెట్టు, నీరు-మీరు, నీరు-ప్రగతి లాంటి అనేక కార్యక్రమాలు చేపట్టాం.

2 లో

ప్రపంచంలోనే అతిపెద్ద

## పార్టీగా బిజెపి

» ఆనాటి నేతలు... నేటి మోడీతో మరింత బలోపేతం
» 47వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన పవన్



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సోషల్ మీడియా ఎక్స్‌లో శుభాకాంక్షలు తెలియజేశారు. భారతీయ జనతా పార్టీ 47వ వసంతంలో అడుగిడుతున్న శుభ తరుణాన ఆ పార్టీ పార్లమెంటరీ పక్ష నేత, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, బీజేపీ ఏపీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, పార్టీ నాయకులు, కార్యకర్తలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. దేశం పట్ల ప్రేమ, దేశ ప్రజల పట్ల అంకితభావం అనే సిద్ధాంతాలే ఆలంబనగా బీజేపీ ముందుకు వెళ్తోందన్నారు. మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి, ఎల్‌కే అద్వానీ లాంటి మహనీయుల సంకల్పం..

- మిగతా 2లో..



## తమిళనాడు హిందీని రుద్దడాన్ని ఎప్పటికీ అంగీకరించదు

ఉదయనిధి స్టాలిన్

చెన్నై : తమ రాష్ట్రంపై హిందీని రుద్దడాన్ని ఎప్పటికీ అంగీకరించమని తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయ నిధి స్టాలిన్ సోమవారం స్పష్టం చేశారు. తిరువయ్యూరు జిల్లాలో డిఎంకె అభ్యర్థి దురై చంద్రశేఖరన్ తరపున సోమవారం ఉదయనిధి స్టాలిన్ ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తమ రాష్ట్రం త్రిభాషా సూత్రాన్ని ఎప్పటికీ అంగీకరిందని, తమిళ, ఆంగ్ల ద్విభాషా విధానాన్ని అనుస రిస్తుందని అన్నారు. భాషా వివా దంపై ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ ను విమర్శించిన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేం ద్రప్రధాన్‌పై ఆయన విరుచుకుపడ్డారు.

- మిగతా 2లో..

త్వరలోనే ఆదిలాబాద్‌కు

# విమానాశ్రయం

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

» ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు కూడా వేదికలపై మాట్లాడే అవకాశం కల్పిస్తున్నామన్న రేవంత్
» ఆదిలాబాద్ జిల్లాలో అతిపెద్ద పారిశ్రామికవాడను ఏర్పాటు చేయనున్నట్టు వెల్లడి
» జిల్లాలో త్వరలో యూనివర్శిటీ నిర్మిస్తామన్న సీఎం



ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్ :

ఎన్నికలకు ముందు పీపుల్స్ మార్చ్ పేరుతో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్ర పిప్రి నుంచే మొదలయిందని... ఇక్కడి ప్రజలు ఇచ్చిన ధైర్యంతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పాదయాత్రకు మూడేళ్లు పూర్తయిన సందర్భంగా పిప్రిలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు.

ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధిపై ఆయన వరాల జల్లు కురిపించారు.గత ప్రభుత్వంలో ప్రతిపక్షాలను నిర్బంధించే సంస్కృతి ఉండేదని, కానీ తమ 'ప్రజాపాలన'లో ప్రతిపక్ష ఎమ్మెల్యే లకు కూడా వేదికలపై మాట్లాడే అవకాశం కల్పిస్తున్నామని సీఎం తెలిపారు. పార్టీలకు అతీతంగా, తమ ఎమ్మెల్యేలు లేని నియోజకవర్గాల్లో కూడా నిధులు కేటాయిస్తూ అభివృద్ధి చేస్తున్నామని స్పష్టం చేశారు. త్వరలోనే ఆదిలాబాద్‌కు విమానాశ్రయం రాబోతోందని, వీలైతే జూన్ 2వ తేదీన దీనికి శిలాఫలకం వేస్తామని ప్రకటించారు. వేలాది ఎకరాల్లో దేశంలోనే అతిపెద్ద పారిశ్రామి కవాడను ఇక్కడ ఏర్పాటు చేయబో తున్నామని, దీని ద్వారా స్థానిక యువతకు భారీగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని చెప్పారు.

2 పేజీలో..

రాష్ట్రానికి అదనంగా చేరిన 1.90 లక్షల

# డోసుల హెచ్‌పీవీ టీకా

3.45 లక్షల్లో ఇప్పటికే 33.19% మంది బాలికలకు వ్యాక్సిన్ పంపిణీ

» కొనసాగుతున్న వ్యాక్సిన్ కేంద్రాలు
» రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి మరో 1,90,890 డోసుల హె చ్ పీ వీ వ్యాక్సిన్ ను పంపించింది. గర్భాశయ ముఖ ద్వార (సర్వైకల్ క్యాన్సర్) బారి నుంచి తప్పించేందుకు 14-15 ఏళ్ల బాలికల కోసం కేంద్రం తొలివిడత కింద గత నెలలో 1,90,800 డోసుల హ్పూవ్ వ్యాక్సిన్ ను పంపింది. ఇందుకు అదనంగా మరో 1,90,890 డోసుల వ్యాక్సిన్ ను కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి పంపించినట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సోమవారం ఓ పత్రికా ప్రకటనలో వెల్లడించారు.

- మిగతా 2లో..





## అధికారం అంటే గొప్ప బాధ్యత

తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి

» పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకున్నామన్న భట్టి
» అధికారం అంటే హోదా కాదన్న డిప్యూటీ సీఎం
» 9 రోజుల్లో 9 వేల కోట్ల రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేశామని వెల్లడి

ప్రజాభూమి ప్రతినిధి, ఆదిలాబాద్ : తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదిలాబాద్ జిల్లా పిప్రి బహిరంగ సభలో మాట్లాడుతూ, 'పీపుల్స్ మార్చ్' పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకున్నామని, తమకు అధికారం అంటే హోదా కాదు, బాధ్యత అని ఆయన అన్నారు. కేవలం 9 రోజుల్లోనే రూ. 9 వేల కోట్లను రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో జమ చేశామని వివరించారు.

2 పేజీలో..



అమరావతిపై నీ కుట్రలు

## ఇక సాగవు జగన్

పంచుమర్తి అనురాధ

» వైసీపీ ఒక రాజకీయ పార్టీ కాదు.. అదొక డ్రామా కంపెనీ అంటూ అనురాధ ఫైర్
» దోపిడీకి, అభివృద్ధికి మధ్య తేడా తెలుసుకోవాలని హితవు
» ప్రజలు తిరస్కరించినా వైసీపీ తీరు మారడం లేదని ఆగ్రహం
» లోకేశ్ ప్రశ్నలకు సమాధానం చెప్పే ధైర్యం జగన్‌కు లేదని విమర్శలు

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : వైసీపీ తీరు ఒక రాజకీయ పార్టీలా కాకుండా, ప్రజలను మభ్యపెట్టే 'డ్రామా కంపెనీ'లా తయారైందని శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అమరావతి రాజధాని విషయంలో ఆ పార్టీ ఆడుతున్న నాటకాలు పరాకాష్ఠకు చేరాయని, 5 కోట్ల ఆంధ్రుల భవిష్యత్తుకు వ్యతిరేకంగా జగన్ చేస్తున్న కుట్రలు ఇకపై సాగవని ఆమె హెచ్చరించారు.

2 లో..

## సంపాదకీయం

# సహజవాయువు కోసం ఉద్యమించాల్సిందే !




పశ్చిమాసియా యుద్ధం వల్ల ఇంధనం, గ్యాస్ సమస్యలు తీవ్రం అవుతున్నాయి. ప్రధానంగా గ్యాస్ సమస్య తీవ్రత పెరుగుతోంది. ఈ యుద్ధం ఎప్పుడు ముగుస్తుందో తెలియడం లేదు. ట్రంప్ బెదిరింపులు, హుంకరింపులతో సమస్య మరింత జటిలం అవుతోంది. ఇరాన్ కూడా తగ్గేది లేదన్నట్లుగా పోరాడుతోంది. అమెరికా యుద్ధ విమానాలను కూల్చేస్తోంది. 48 గంటల గడువు ముగిసిన వేళ, నియంత ట్రంప్ ఏ దుర్మార్గాలకు ఒడిగడతాడో తెలియడం లేదు. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయిల్ యుద్ధం నేపథ్యంలో రాష్ట్రం తీవ్ర గ్యాస్ కొరతను ఎదుర్కొంటోంది. సాధారణ ప్రజలు, చిరు వ్యాపారులు హోటల్ నిర్వాహకులు, తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అన్ని తినుబండారాల ధరలు పెరుగుతున్నాయి. ఐదు రాష్ట్రాల ఎన్నికల అనంతరం కేంద్ర ప్రభుత్వం పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెంచుతుందన్న ప్రచారం కూడా సాగుతోంది. అదే జరిగితే నిత్యావసరాల ధరలు మిన్నంటే ప్రమాదం వుంది. మరోవైపు సహజవాయువు కేటాయింపులు లేక రాష్ట్రంలో గ్యాస్ ఆధారిత విద్యుదుత్పత్తి కేంద్రాలు మూతబడిన దుస్థితి ఏర్పడింది. ఫలితంగా అధిక రేటుకు డిస్కంలు విద్యుత్ కొనాల్సివస్తోంది.ఈ క్రమంలో దేశీయంగా సమస్యలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఇప్పటికే గ్యాస్ కొరతతో ప్రజలు అగచాట్లు పడుతున్నారు. హోటల్ పరిశ్రమ కుదేలవుతోంది. కట్టెల పొయ్యి లతో కొన్నిచోట్ల నెట్టుకు వస్తున్నారు. విద్యుత్ స్టవ్‌ల ఉత్పత్తి పెరిగింది. అయితే తగినంత విద్యుత్ సరఫరా కూడా కష్టంగానే ఉంది. ఎండాకాలం కావడంతో అడపాదడపా కరెంట్ కష్టాలు మొదలు అయ్యాయి. ఈ క్రమంలో కృష్ణా-గోదావరి బేసిన్‌లో ఉత్పత్తి అయ్యే చమురు, సహజ వాయువు విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తగు నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఇక్కడి సహజవాయువును గృహ, హోటల్ అవసరాలకు మళ్లించాలి. అప్పుడు డిమాండ్‌లో కనీసం 50శాతం అయినా అధిగమించగలం. ఒక రకంగా చెప్పాలంటే ఇది ఉభయ తెలుగు రాష్ట్రాల హక్కు. ఇక్కడి వనరులు వీరికే దక్కాలి. ఈ సహజవాయువులో కనీసం సగం ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించాలని సిపిఎం అధ్వర్యంలో వామపక్ష పార్టీలు, వివిధ ప్రజా సంఘాలు, సంస్థలకు చెందినవారు డిమాండ్ చేస్తున్నారు. వీరి డిమాండ్ కూడా న్యాయంగా ఉన్నదే. దాదాపు రెండు దశాబ్దాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఇదే డిమాండ్‌తో జనవిజ్ఞాన వేదికవంటి వివిధ సంస్థలు అనేక రూపాల్లో ప్రజా చైతన్య కార్యక్రమాలు నిర్వహించాయి. అయితే ఆ తరువాత ఉమ్మడి రాష్ట్ర విభజన కోరుతూ ఆందోళనలు, ఇతరేతర కారణాలతో అది వెనక్కు వెళ్లింది. ఈ గ్యాస్ వల్ల ఎపి ఆర్థిక వ్యవస్థ కూడా బలపడుతుంది. ప్రజల సమస్యలు తీరుతాయి. దీనిపై చంద్రబాబు పట్టుబట్టాల్సిన తరుణం ఇది. అయితే కార్పొరేట్ దిగ్గజాల చేతిలో ఉన్న ఈ వ్యవహారం విషయంలో చంద్రబాబు అంత తొందరగా నోరువిప్పుతారని అనుకోరాదు. డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ కూడ రాష్ట్ర ప్రయోజనాలపై దృష్టి పెట్టాలి. ఇక్కడ లభించే గ్యాస్ ఇక్కడి ప్రజలకు సరఫరా చేస్తే... రాష్ట్ర ప్రజలకు ఎంతగానో ఉపయోగపడగలదు. రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు కూడా ఆదాయం సమకూరుతుంది. ఈ విషయంలో స్థానిక ప్రజలే ఉద్యమాలు చేపట్టాల్సి ఉంది. బ్లో అవుట్‌లతో బాధలు పడుతున్న ప్రజలు, గ్యాస్ వల్ల లాభాలు కూడా పొందాలి. మన గ్యాస్ మనకే అని ఉద్యమించాలి. ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన కృష్ణా-గోదావరి డి6 బేసిన్‌లో ఉత్పత్తి అవుతున్న సహజ వాయువును రోజుకు 21 వేల టన్నులు ఉత్పత్తి అవుతోందని అంచనా. రిలయన్స్ కంపెనీ పైపులైన్లు ద్వారా ఇక్కడ నుండి మహారాష్ట్ర, గుజరాత్‌కు గ్యాస్ సరఫరా చేసుకుని అక్కడ పరిశ్రమలు, ఇతర అవసరాలకు విక్రయించి వేల కోట్ల రూపాయల లాభాలు సంపాదిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో వంట గ్యాస్ వినియోగం రోజుకు నాలుగు వేల టన్నులు. ఆయిల్ డ్రిల్లింగ్, ఇతర కార్యకలాపాలతో నిత్య కాలుష్యమేగాక బ్లో అవుట్‌లు, ఇతర ప్రమాదాల్లో రాష్ట్రం విలువైన ప్రాణాలను కోల్పోతున్నది. అత్యంత విలువైన సహజ వనరులను రాష్ట్రం కోల్పోతోంది. కనుక నష్టాలు రాష్ట్రానికి, లాభాలు రిలయన్స్‌కు చెందడం సరికాదు. ఇక్కడి సహజవాయువును కనీసం 50శాతం ఇక్కడి ప్రాంత ప్రజలకు కేటాయించిన తరవాతనే మిగతాది తరలించడం న్యాయం. మన తీరంలో ఉత్పత్తి అయ్యే గ్యాస్ రాష్ట్రానికి కేటాయిస్తే కరెంటు కష్టాలు కూడా తగ్గుతాయి. కాబట్టి రాష్ట్రంలో లభించే ప్రకృతి వనరులను సరిగా వినియోగించు కుంటే ఇలాంటి ఇబ్బందులు రావు. రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే గ్యాస్‌లో మన వాటా మనకు వస్తే రూ.950 ఉన్న సిలిండర్ ధర రూ.300-350కు, యూనిట్ కరెంటు రూపాయికి వచ్చే అవకాశం ఏర్పడుతుంది. పిఎన్‌జి ఇంకా తక్కువ ధరకే లభిస్తుంది. చమురు, సహజ వాయువు జాతీయ సంపద కనుక రాష్ట్రానికి ఇవ్వాల్సిన న్యాయమైన వాటా ఇచ్చి మిగిలినది ఇతర రాష్ట్రాలకు తీసుకెళితే ఎవరికీ అభ్యంతరం ఉండదు. మన సహజ వనరులను రిలయన్స్‌కు అప్పగించి, మనం ఇబ్బంది పడటం అన్యాయం. కెజి బేసిన్‌లో చట్టబద్ధంగా రావాల్సిన చమురు, సహజవాయువు వాటాను పొందేలా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తేవాలి. అవసరమైతే అసెంబ్లీ తీర్మానించాలి. ఈ విషయంలో అఖిలపక్షంలో చర్చించాలి. గతంలోకి వెళితే కృష్ణా-గోదావరి డి6 బేసిన్ ను రిలయన్స్ ఇండిస్ట్రీస్‌కు 20 ఏళ్ల క్రితం అప్పడున్న ప్రభుత్వాలు చట్టవిరుద్ధం గా కేటాయించాయి. భూగర్భ నిక్షేపాలను కనుగొన్నపుడు లభించే ఉత్పత్తుల్లో ఆయా కంపెనీలు కేంద్ర ప్రభుత్వానికి వాటాగా సరఫరా చేసే చమురు, సహజవాయువులో 50 శాతాన్ని సంబంధిత రాష్ట్రాలకు కేటాయించాలని 12వ ఆర్థిక సంఘం సిఫార్సు చేసింది. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ కూడా ఈ విషయాన్ని గురించి పెట్రోలియం మంత్రిత్వ శాఖను నిలదీసింది. కనుక ఆంధ్రప్రదేశ్ సముద్ర తీరంలో ఉత్పత్తి అవుతున్న కృష్ణా-గోదావరి బేసిన్ సహజ వాయువులో సగం రాష్ట్ర అవసరాలకు కేటాయించడం కేంద్ర ప్రభుత్వ బాధ్యత. దీనిని చంద్రబాబు లేవనెత్తడం మంచిది. కేంద్రంలో అధికారం పంచుకుంటున్న చంద్రబాబు ఈ విషయంలో ఇప్పటికైనా డిమాండ్ ముందుకు తీసుకుని రావాలి. రాష్ట్రాలకు రాజ్యాంగ బద్ధంగా ఇవ్వాల్సిన నిధులను కేంద్ర ప్రభుత్వం ఎలాగూ ఇవ్వడం లేదు. విభజన సమస్యలు అలాగే ఉన్నాయి. అయితే చంద్రబాబు కోరిన వెంటనే ఇప్పడు పనులు జరుగుతున్నాయి. అందువల్ల సహజ వాయువు విషయంలో ఒత్తిడి పెంచితే కేంద్రం దిగిరాక తప్పదు. ప్రజలు కూడా ఆందోళనలకు దిగితే తప్ప రాష్ట్రానికి చురుకు పుట్టదు.

# నీరు ఉంటే.. సంపద ఉన్నట్లే

నీటి భద్రతా కార్యక్రమంలో రైతులు, సాగునీటి సంఘాల లాంటి భాగస్వాములతో ఈ తరహా కార్యక్రమాలు నిర్వహించు కుంటున్నాం. అనంతపురం లాంటి ప్రాంతాల్లో కొన్ని ఏళ్లపాటు నీరే లేదు. నష్ట పోతున్న రైతులను ఆదుకోడానికి ఇన్ పుట్ సబ్సిడీ ఇచ్చింది కూడా టీడీపీనే. అనంతపురం జిల్లాలో నీటిని సద్వినియోగం చేసుకోవాలని డ్రిప్ ఇరిగేషన్ కార్యక్రమం తీసుకువచ్చాం. 90 శాతం మేర సబ్సిడీతో డ్రిప్ ఇరిగేషన్ పరికరాలను ఇచ్చింది కూడా గతంలో మేమే. మైక్రో ఇరిగేషన్‌పై గతంలో ఇచ్చిన నివేదికే ప్రామాణికంగా మారి దేశంలో అంతా వినియోగించే పరిస్థితి వచ్చింది. ప్రస్తుతం మైక్రో ఇరిగేషన్‌లో రూ.1,031 కోట్లు వ్యయం చేస్తూ దేశంలో నెంబర్ వన్‌గా ఉన్నాం. డ్రిప్ ఇరిగేషన్ వల్లే రాయలసీమ హార్టికల్చర్ హబ్‌గా మారింది. హార్టికల్చర్‌లో దేశంలో అగ్రస్థానంలో ఉన్నాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

**పూర్వోదయతో సీమ అభివృద్ధి :** రాయలసీమ అభివృద్ధికి ఒక ప్లాన్ ప్రకారం ముందుకెళున్నామని, కేంద్రం ప్రవేశపెట్టిన పూర్వోదయ పథకం ద్వారా రూ.30 వేల కోట్లు వస్తాయన్నారు. 'పెట్టుబడులు ద్వారా మరో రూ.70 వేల కోట్ల రాబట్టి అభివృద్ధి చేస్తాం. గడిచిన 21 నెలల్లో నీటి భద్రతా పరంగా చాలా మార్పులు వచ్చాయి. చెరువులు పెద్ద ఎత్తున నింపగలిగాం. జల సంరక్షణా చర్యల కారణంగా భూగర్భ జలాలను 1.92 మీటర్ల మేర అదనంగా పెంచగలిగాం. గత ఏడాది వేసవి ముందు 8, వేసవి తర్వాత 3 మీటర్లుగా భూగర్భజలాలు ఉన్నాయి. అనంతపురం జిల్లాలో గతంలో 13 మీటర్ల మేర ఉంటే ఇప్పుడు 11 మీటర్లకే భూగర్భ జలాలు అందుబాటులోకి వచ్చాయి. చేపట్టిన భూసంరక్షణ చర్యల కారణంగా 2.2 మీటర్ల మేర జలాలు పెరగటం సంతోషం కలిగిస్తోంది. అన్నమయ్య జిల్లాల్లో దీనిని ఓ ప్రజాఉద్యమంగా చేపట్టి విజయం సాధించారు. ఈ ఉద్యమంలో ప్రజలందరికీ నేను తోడుగా ఉంటాను. జిల్లాలో 5.7 టీఎంసీల నీళ్లు అందుబాటులోకి వచ్చాయి. 20 వేలకుపైగా ఎండిన బోర్లలో నీరు అందుబాటులోకి వచ్చింది. ఒక్క జిల్లాలో రూ.96 కోట్ల మేర విద్యుత్ ఆదా అయ్యింది. భూగర్భజలాలు పెరగటం మూలంగా హరిత ప్రాంతం పెరిగింది. ఇవన్నీ సానుకూలమైన అంశాలు' అని ముఖ్యమంత్రి అన్నారు.

**రబీ, ఖరీఫ్‌కు సమృద్ధిగా నీరు :** వర్షాకాలం కంటే ముందు 6 మీటర్ల లోతున, ఆ తర్వాత 3 మీటర్ల కంటే తక్కువగా భూగర్భ జలాలు అందుబాటులో ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు. తద్వారా రాష్ట్రంలో నీటి ఎద్దడి లేకుండా చేయవచ్చని అన్నారు. "రిజర్వాయర్లలో నీళ్లు నిండుగా ఉంటే ఎప్పటికప్పుడు మనం వినియోగించుకునే అవకాశం ఉంటుంది. శ్రీశైలం నీటిని వేర్వేరు చోట్ల ఎత్తిపోతల పథకాలు ఏర్పాటు చేసి నీరు తెచ్చుకుంటున్నాం. రాష్ట్రంలోనూ, రాయలసీమలోనూ ప్రతి ఎకరాకూ నీరు ఇచ్చే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. రాష్ట్రవ్యాప్తంగా ఒక్క ఖరీఫ్‌కు 547 టీఎంసీలు, రబీకి 343 టీఎంసీలు, పరిశ్రమలకు 28, తాగునీటికి 158 టీఎంసీల నీరు అవసరం అవుతుంది. మొత్తంగా 1300 టీఎంసీల వరకూ నీటి అవసరం ఉంటుంది. ఈ ఏడాదిలో 74 టీఎంసీల నీరు అనంతపురం వరకూ తీసుకువచ్చాం. హంద్రీనీవా ద్వారా చిట్టచివరి భూములకు కూడా నీరు తీసుకెళ్లాం. పట్టిసీమ నుంచి కృష్ణా డెల్టాకు తీసుకువచ్చి రబీకి, ఖరీఫ్‌కు ఇచ్చే నీటిని ఆదా చేసి శ్రీశైలం నుంచి రాయలసీమకు తరలించాం. భూమినే జలాశయంగా మార్చుకుని వినియోగించు కోవటం ద్వారా మెరుగైన నీటి నిర్వహణ చేపట్టవచ్చు. రబీ, ఖరీఫ్ పంటలు పూర్తి అయ్యాక కూడా ప్రస్తుతం మన రిజర్వాయర్లలో 65 శాతం నీటి నిల్వ ఉంది. దేశంలోనే అతితక్కువ వర్షపాతం పడే అనంతపురం జిల్లా కూటమి ప్రభుత్వం చూపిన చొరవ కారణంగా ఎక్కువ పండ్ల తోటలతో సంపన్నమైన ప్రాంతంగా మారిందని అన్నారు. గత పాలకులు విద్యుత్ ఛార్జీలు పెంచారని, రూ.1.24 లక్షల కోట్ల మేర అప్పులు చేశారని అన్నారు. కూటమి వచ్చాక గత ప్రభుత్వం పెంచిన సుమారుగా రూ.4,400 కోట్ల భారాన్ని కూడా ప్రజలపై వేయకుండా ప్రభుత్వమే భరిస్తోందని తెలిపారు. అలాగే తొలిసారి విద్యుత్ ఛార్జీల ట్రూ డౌన్ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు.

**పిచ్చి ముదిరి మావిగన్ మాటలు :** గత పాలకులు రాష్ట్ర ప్రజలకు అడ్రస్ లేకుండా చేశారని, ఇప్పుడు మీ రాజధాని ఏదంటే అమరావతి అని గర్వంగా చెప్పే రోజు వచ్చిందని సీఎం వ్యాఖ్యానించారు. 'గతంలో మూడు ముక్కలాట ఆడారు. ఇక మనకు ఒక్కటే రాజధాని నగరం. పార్లమెంటులో 50 పార్టీలు ఉంటే అందులో వైసీపీ మినహా 49 పార్టీలు అమరావతికి మద్దతు పలికారు. ఒక్క దిక్కుమాలిన వైసీపీ మాత్రమే రాష్ట్రానికి ద్రోహం చేసింది. పిచ్చి ముదిరి మావిగన్ అంటూ కొత్తపేరు తీసుకొచ్చారు. అమరావతి అని పలకడానికి కూడా ఇష్టం లేని వ్యక్తులు మావిగన్ అంటున్నారు. బాబాయిని చంపి నా చేతిలో కత్తి పెట్టిన వాళ్లు ఎలాంటి రాజకీయమైనా చేస్తారు. అమరావతి పనులు వేగంగా జరుగుతుంటే.. చూసి సహించలేక ఫ్రస్టేషన్‌తో అవినీతి జరిగిందని అంటున్నారు. 2047 నాటికి ఏపీని అగ్రస్థానంలోకి తీసుకెళ్లే బాధ్యత తీసుకున్నాం. దీనికి ప్రణాళికలు కూడా సిద్ధం చేశాం. ఉత్తరాంధ్ర నుంచి పశ్చిమ గోదావరి వరకూ విశాఖ, ప్రకాశం- నెల్లూరు వరకూ అమరావతి, తిరుపతి కేంద్రంగా రాయలసీమ ప్రాంతాల్లో అభివృద్ధి రీజియన్లుగా తయారవుతాయి' అని ఆశాభావం వ్యక్తం చేశారు.

**పెట్టుబడులు వస్తుంటే ఓర్చుకోలేకపోతున్నారు :** గత పాలకులు రాష్ట్రంపై పగపట్టారని, రాష్ట్రానికి పెట్టుబడులు, యువతకు ఉద్యోగాలు వస్తుంటే ఓర్వలేకపోతున్నారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ప్రతీ జిల్లాను అభివృద్ధి చేస్తున్నాం. ఆడబిడ్డల జోలికి వస్తే వారికి అదే చివరి రోజు అవుతుంది. ప్రజల ఆస్తులను కాపాడే బాధ్యత ప్రభుత్వానిదే. దేవాలయాలపై దాడులు చేసి తిరిగి ఎదురు దాడి చేస్తున్నారు. తిరుమలలో శ్రీవారి ప్రసాదం నాణ్యతను దెబ్బతీశారు. కల్తీ నెయ్యితో ఘోర అపచారం చేశారు. రాష్ట్రంపై విద్వేషం చూపించే వారికి సహకరిస్తే పౌరులందరికీ నష్టం కలుగుతుంది. పెట్టుబడులు తీసుకువస్తుంటే వారిని బెదిరిస్తున్నారు. ఇలాంటి వారిని దూరం పెట్టాలి. కరెంటు, నీరు లాంటి దీర్ఘకాలిక సమస్యలను క్రమంగా పరిష్కరించుకుందాం. అందరికీ సమర్థవంతమైన, జవాబుదారీ పాలన ఇవ్వాలన్నదే మా లక్ష్యం. రాష్ట్రమే నా కుటుంబం. అందరికీ న్యాయం చేసే బాధ్యత మాది. ఆర్థిక కష్టాలు ఉన్నప్పటికీ సూపర్ సిక్స్ పథకాల ద్వారా చేయూత అందిస్తున్నాం. పెట్టుబడులు వస్తే.. ఆదాయం వస్తుంది అప్పుడే సంక్షేమం చేయగలం. సుపరిపాలనకు ప్రజలంతా సహకరించాలని' చంద్రబాబు విజ్ఞప్తి చేస్తున్నాను.

**ప్రజల ముందే ప్రజంటేషన్ :** అనంతపురం జిల్లా, తాడిపత్రి పర్యటన సందర్భంగా నియోజకవర్గ ప్రోగ్రెస్ రిపోర్ట్‌ను యాడికి జలధార సభలో ముఖ్యమంత్రి చదవి వినిపించారు. వివిధ శాఖల పనితీరు నివేదికలను ప్రజల ముందు ప్రజెంట్ చేశారు. సరిగ్గా పనితీరు కనబరచని వివిధ శాఖలకు చెందిన అధికారులను వేదికపైకి పిలిపించి వివరణ అడిగారు. పనితీరును మెరుగు పర్చుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. అధికారులకు పూర్తిగా సహకరిస్తామని... అధికారులు, ఉద్యోగులు కూడా రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని కోరారు. భూవివాదాలనేవి లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారులకు స్పష్టం చేశారు. ట్రాక్టర్లల్లో ఇసుక తీసుకెళ్తున్నప్పుడు ఎవరైనా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారా..? అని ప్రజలనే నేరుగా సభలో సీఎం అడగ్గా... ఎవ్వరూ అడ్డుకోవడం లేదని ప్రజలు బదులిచ్చారు. దీనికి సీఎం స్పందిస్తూ...ఆదాయం తగ్గినా పర్వాలేదనుకుని ఉచిత ఇసుక విధానం అమలు చేస్తున్నామన్నారు.బాగా పని చేసిన అధికారును అభినందించాలంటూ ప్రజలతోనే సభలో చప్పట్లు కొట్టించారు. ఉద్యోగుల పనితీరు ఆధారంగా సూపర్ అచీవర్స్.. అచీవర్స్.. పెర్ఫార్మర్స్.. లెర్నర్స్ గా విభజిస్తున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. కొందరు అధికారులు గైర్హాజరు కావడంతో...ఇకపై తాను వచ్చే ప్రతీ సభకు జిల్లా అధికార యంత్రాంగం మొత్తం హాజరవ్వాలని ఆదేశించారు.

**జై అమరావతి అంటూ నినాదాలు :** ముఖ్యమంత్రి చంద్రబాబు జలధార కార్యక్రమంలో ప్రజావేదిక సభకు వచ్చేముందు ప్రజలు జై అమరావతి అంటూ నినాదాలు చేశారు. రాజధాని అమరావతికి పార్లమెంట్ చట్టబద్ధత కల్పించడంపై హర్షం వ్యక్తం చేశారు. స్వయంగా అమరావతి లోగో పట్టుకుని సభకు జేసీ ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. యాడికిలో సీఎం హెలికాప్టర్ దిగాక అమరావతి బ్యాడ్జిని అందించారు. సభలో రాజధానికి చట్టబద్ధతపై హర్షం వ్యక్తం చేస్తూ ప్లకార్డులు, జెండాలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ...రాష్ట్రానికి ద్రోహం చేసిన పార్టీ వైసీపీ అని వ్యాఖ్యానించారు. వైసీపీ ఓ దిక్కుమాలిన పార్టీ అంటూ ఘాటుగా విమర్శించారు. రాష్ట్రం మీద పగ పట్టినట్టు వైసీపీ వ్యవహరిస్తోందన్నారు. ఫ్యాక్షనిస్టులు, ముఠా నాయకుల కంటే ఘోరంగా రాష్ట్రాభివృద్ధిని వైసీపీ అడ్డుకుంటోందని దుయ్యబట్టారు. సభ అనంతరం పార్లమెంటులో అమరావతికి చట్టబద్ధత ఆమోదానికి గుర్తుగా సీఎంకు అమరావతి జ్ఞాపికను జేసీ పవన్ రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నిమ్మల రామానాయుడు, పయ్యావుల కేశవ్, స్థానిక ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డి, ఎంపీలు, జిల్లా ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తన ప్రసంగానికి ముందు ప్రజావేదిక వద్ద ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. నీటి సంరక్షణకు అనంతపురం జిల్లా, నియోజకవర్గంలో చేపట్టిన చర్యలను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డి వివరించారు. 100 రోజుల యాక్షన్ ప్లాన్‌కు సంబంధించిన వివరాలను ఫొటో ఎగ్జిబిషనులో అధికారులు ప్రదర్శించారు. డ్వాక్రా, స్థానిక మహిళలు తయారు చేసిన ఉత్పత్తుల స్టాల్స్‌ను, గ్రానైట్, డొలమైట్, సున్నపురాయి గనులకు సంబంధించిన స్టాల్ ను సందర్శించారు. హార్టికల్చర్ ఉత్పత్తులను కూడా సీఎం చంద్రబాబు పరిశీలించారు.

# పాకిస్తాన్ పాటే పాడుతున్న కాంగ్రెస్

దేశ భద్రతపై ప్రతిపక్షం వ్యవహరిస్తున్న తీరుకు ఇప్పటికే పలుమార్లు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చిందని విమర్శించారు. ఆపరేషన్ సింధూర్ సమయంలో కూడా కాంగ్రెస్ పార్టీ పాకిస్థాన్ పాటే పాడిందని ఆరోపించారు. కాంగ్రెస్, పాకిస్థాన్ సంబంధం ఇప్పటిది కాదని, ఎప్పటి నుంచో సాగుతున్నదని, ఇది జాతీయ భద్రతకు చాలా ప్రమాదకరమని ప్రధాని వ్యాఖ్యానించారు. ఆదివారం ఢిల్లీలో పవన్ ఖేరా, గువాహటిలో గౌరవ్ గొగోరు రెండు వేర్వేరు ప్రెస్ కాన్ఫరెన్స్‌లు నిర్వహించారని, ఆ కాన్ఫరెన్స్‌కి సంబంధించిన మొత్తం సమాచారాన్ని పాకిస్థాన్ సామాజిక మాధ్యమాల నుంచి తీసుకున్నట్టు తాము గుర్తించామని మోడీ తీవ్ర విమర్శలు గుప్పించారు. అస్సాంలో ఎన్నికలు దగ్గరపడుతున్న సమయంలో పాకిస్థాన్ ఛానల్ 11 టాక్ షోలను నిర్వహించిందని, ఇలా ఇంతకు ముందెప్పుడూ జరగలేదని, ప్రతి షోలోనూ చివరకు కాంగ్రెస్ గెలవాలని చెప్పారని ప్రధాని తెలిపారు. ఆదివారం జరిగిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లలో పాకిస్థాన్ జోక్యం ఉందని మోడీ అన్నారు.

# మధ్యప్రాచ్య శాంతి కోసం కలిసి పనిచేద్దాం

ఖండించడానికి, ఉద్రిక్తతలను తగ్గించేందుకు ఒత్తిడి తేవడానికి ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో తమ పదవులను ఉపయోగించుకోవాలని రష్యా-చైనాలకు చెందిన ఇద్దరు దౌత్యవేత్తలు అంగీకరించారు. వ్యూహాత్మక అంశాలపై రష్యాతో నిరంతర సంప్రదింపులు కొనసాగించడానికి తమ దేశం సిద్ధంగా ఉందని చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యి తెలిపారు. రష్యా- చైనాలు చేసే ఉమ్మడి ప్రయత్నాల ద్వారా ప్రాంతీయ శాంతిని నెలకొల్పడం, స్థిరత్వాన్ని పరిరక్షించడమే తమ ప్రధాన లక్ష్యాలని వాంగ్‌యి అన్నారు. మధ్యప్రాచ్యంలో నెలకొన్న సంఘర్షణ విస్తరణను నివారించడానికి, ఈ ప్రాంతంలోని దేశాల సమగ్రతను కాపాడటానికి రెండు ప్రధాన శక్తులు కలిసి రావడం.. వాటి ప్రభావం చాలా కీలకం. ఈ నేపథ్యంలో రష్యా- చైనాలు ప్రాంతీయ శాంతికి, ఉద్రిక్తతలు తగ్గించడానికి ప్రయత్నిస్తున్నాయి.

# తమిళనాడు హిందీని రుద్దడాన్ని ఎప్పటికీ అంగీకరించదు

జాతీయ విద్యా విధానాన్ని (ఎన్ఇపి) అమలు చేయాలని కేంద్రం తమిళనాడుపై ఒత్తిడి చేస్తోందని, తద్వారా రాష్ట్రంపై హిందీని రుద్దేందుకు యత్నిస్తోందని అన్నారు. ఈ విధానాన్ని అంగీకరించడమంటే, తమిళనాడుపై హిందీని రుద్దేందుకు కేంద్రానికి అనుమతి ఇవ్వడమే అవుతుందని అన్నారు.తిరువయ్యూరు నుండి చంద్రశేఖరన్ ఆరవసారి ఘన విజయం సాధించేలా చూడాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. 2021 ఎన్నికల్లో తంజావూరు జిల్లాలోని ఎనిమిది అసెంబ్లీ స్థానాలకు గాను ఏడు స్థానాల్లో విజయం సాధించామని, ఈ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో విజయాన్ని సాధించి తీరుతామనిఆశాభావం వ్యక్తం చేశారు. తనను అనుభవం లేని వాడిగా ముద్రవేసిన ఎఐఎడిఎంకె ప్రధాన కార్యదర్శి ఎడప్పడి పళనిస్వామిపై ఉదయనిధి స్టాలిన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'తన ఉనికిని నిలబెట్టుకునేందుకు నాయకుల కాళ్లపై పడే' పళనిస్వామి లాంటి అనుభవం మాత్రం తనకు లేదని ఆయన వ్యాఖ్యానించారు.

# త్వరలోనే ఆదిలాబాద్‌కు విమానాశ్రయం

తమ్మిడిహెట్టి నుంచి ప్రాణహిత ప్రాజెక్టును తిరిగి ప్రారంభిస్తామని, ఇందుకు సంబంధించి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సర్వేలు జరుగుతున్నాయని తెలిపారు. జిల్లాలో త్వరలోనే యూనివర్సిటీని నిర్మిస్తామని, అలాగే బాసర క్షేత్రాన్ని దేశంలోనే గొప్పగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం ఇప్పటివరకు రూ. 10 వేల కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు పథకం వేగంగా కొనసాగుతోందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం 2027 మార్చి వరకు జిల్లాల సరిహద్దు మార్పులకు అవకాశం లేదని, ఆ తర్వాత జ్యుడీషియల్ కమిషన్ వేసి బోథ్ రెవెన్యూ డివిజన్ వంటి డిమాండ్లను పరిష్కరిస్తామని చెప్పారు.

# అమరావతిపై నీ కుట్రలు ఇక సాగవు జగన్

మొదటి పేజీ తరువాయి

మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌లో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. వైసీపీ నేతల ద్వంద్వ వైఖరిని ఎండగట్టారు.

**అసలు దోపిడీ అంటే ఏంటో తెలుసా? :** అమరావతిలో దోపిడీ జరుగుతోందని జగన్ ఆరోపించడంపై అనురాధ తీవ్రంగా మండిపడ్డారు. "జగన్ గారూ.. అసలు దోపిడీకి, అభివృద్ధికి మధ్య ఉన్న తేడా మీకు తెలుసా?" అని ఆమె ప్రశ్నించారు. అసలైన దోపిడీ అంటే ఏంటో వివరిస్తానంటూ ఆమె పలు ఉదాహరణలు ఇచ్చారు. "తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని క్విడ్ ప్రో కో పద్ధతిలో వేల కోట్లు సంపాదించడాన్ని దోపిడీ అంటారు. అక్రమ ఆస్తుల కేసుల్లో ఇరుక్కుని ఏళ్ల తరబడి బెయిల్ మీద తిరగడాన్ని దోపిడీ అంటారు. వెంకట నరసయ్య అనే చేనేత కార్మికుడిని ముగ్గు గనుల కోసం పొట్టనబెట్టుకోవడాన్ని, 'సాక్షి' మీడియాను అడ్డుపెట్టుకుని బ్లాక్‌మెయిల్ చేయడాన్ని, భారతి సిమెంట్స్ కోసం నిబంధనలు ఉల్లంఘించడాన్ని దోపిడీ అంటారు" అంటూ నిప్పులు చెరిగారు.

**మద్యం, భూముల కుంభకోణాలపై విమర్శలు :** "మద్యపాన నిషేధం అని చెప్పి, జే-బ్రాండ్ల మద్యాన్ని అమ్ముతూ డిజిటల్ చెల్లింపులు లేకుండా నెలకు రూ.100 కోట్లకు పైగా బ్లాక్ మనీని జేబులో వేసుకోవడాన్ని ఏమంటారు? ఉత్తరాంధ్రను ఉద్ధరిస్తామని చెప్పి, విశాఖలో 41 వేల ఎకరాల భూములను కొట్టేయడాన్ని దోపిడీ అంటారు. పందికొక్కుల్లా ఎర్రచందనాన్ని స్మగ్లింగ్ చేయడం, ఇసుకను బంగారం చేసి పేదల ఇళ్ల నిర్మాణాన్ని అడ్డుకోవడం వంటివన్నీ దోపిడీ కాదా?" అని అనురాధ ప్రశ్నించారు. అన్యమతస్తులను టీటీడీ ఛైర్మన్‌లుగా నియమించి, స్వామివారి సొమ్మును కొల్లగొట్టిన పాపం మిమ్మల్ని వెంటాడుతోందని ఆమె వ్యాఖ్యానించారు.

**అభివృద్ధిని అడ్డుకుంటున్న కుట్రలు :** అమరావతి అభివృద్ధిని ప్రపంచమంతా ప్రశంసిస్తుంటే, వైసీపీ నేతలు మాత్రం బురద చల్లడమే పనిగా పెట్టుకున్నారని అనురాధ ఆగ్రహం వ్యక్తం చేశారు. "అంతర్జాతీయ యూనివర్సిటీలు, ఐటీ కంపెనీలు వస్తుంటే అడ్డుకోవడం మీ అవివేకం కాదా? పదేళ్లయినా రాజధాని లేదని దేశమంతా జాలి పడుతుంటే, మీకు మాత్రం చీమ కుట్టినట్లు కూడా లేదు" అని విమర్శించారు. రాజధానిని ఎలా దెబ్బతీయాలా అనే కుట్రతోనే వైవీ సుబ్బారెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి వంటి వారితో ప్రెస్ మీట్లు పెట్టించి విష ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.

**లోకేశ్ ప్రశ్నలకు సమాధానం చెప్పే ధైర్యం ఉందా? :** గతంలో ముఖ్యమంత్రిగా జగన్ ఎన్ని అబద్ధాలు ఆడారో, ఎన్ని యూ-టర్న్‌లు తీసుకున్నారో నారా లోకేశ్ వీడియో సాక్ష్యాలతో సహా బయటపెట్టారని అనురాధ గుర్తుచేశారు. "లోకేశ్ గారు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పే ధైర్యం మీకు ఉందా? అమరావతిపై అసెంబ్లీలో మాట్లాడిన మాటలకు, ఇప్పుడు చేస్తున్న కుట్రలకు పొంతన లేదని ఆయన ట్వీట్ చేస్తే బదులివ్వలేకపోయారు" అని ఆమె అన్నారు. 33 వేల ఎకరాలు త్యాగం చేసిన రైతుల గొప్పతనాన్ని ఓర్వలేకే ఈ కక్ష సాధింపు చర్యలని దుయ్యబట్టారు.

**ప్రజలు తిరస్కరించినా మారని వైఖరి :** ప్రజలు కేవలం 11 సీట్లు ఇచ్చి ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకుండా తిరస్కరించినా వైసీపీ తీరు మారలేదని అనురాధ విమర్శించారు. "పార్టీని ఎలా బాగు చేసుకోవాలో ఆలోచించకుండా, ఇంకా అమరావతిపై విషం చిమ్ముతున్నారు. మీ సైకో తత్వాన్ని పక్కనపెట్టి వాస్తవాలు మాట్లాడటం నేర్చుకోండి. అభివృద్ధిని అడ్డుకున్న పాపం మిమ్మల్ని వదిలిపెట్టదు" అని ఆమె హెచ్చరించారు. రాష్ట్ర రాజధానిపై విషం చిమ్మడం ఆపకపోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని, ప్రతి కుట్రకు తగిన ప్రతిఫలం అనుభవించక తప్పదని ఆమె స్పష్టం చేశారు.

# ఇరాన్‌తో యుద్ధం..

మొదటి పేజీ తరువాయి

గత ఏడాది డిసెంబర్‌లో ఇరాన్‌లో ఆందోళనలు చెలరేగిన విషయం తెలిసిందే. ఇక్కడి ప్రభుత్వాన్ని పడగొట్టాలనే ఉద్దేశంతో అమెరికా ఆయుధాలను పంపించే ప్రయత్నం చేసింది. ఇరాన్ ఇస్లామిక్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్న కుర్దుల ద్వారా నిరసనకారులకు ఆయుధాలను చేరవేయాలనుకుంది. కానీ ఈ ఆయుధాలు నిరసనకారులకు చేరకుండా కుర్దులు తమ వద్దనే ఉంచుకున్నారని తాజాగా ట్రంప్ ఆరోపించడం గమనార్హం.

# అధికారం అంటే గొప్ప బాధ్యత

ప్రతి కుటుంబానికి వర్తించేలా రూ. 5 లక్షల ఇందిరమ్మ బీమా పథకాన్ని తీసుకువచ్చామని, ఇళ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు వేగంగా సాగుతోందని చెప్పారు. సామాజిక అంతరాలు లేని సమాజం కోసం రాష్ట్ర వ్యాప్తంగా 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్' నిర్మిస్తున్నామని తెలిపారు. ఆదాయాన్ని సృష్టించి, ఆ సంపదను ప్రజలకే పంచడం తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. నాడు పాదయాత్రలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన ప్రతి హామీని నూటికి నూరు శాతం అమలు చేస్తామని భట్టి విక్రమార్క ఈ సందర్భంగా ప్రజలకు భరోసా ఇచ్చారు.

# ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బిజెపి

ప్రధాని మోదీ అచంచల విశ్వాసంతో కూడిన పోరాటంతో నేడు ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బీజేపీ కీర్తిని ఆర్జించిందని వెల్లడించారు. బీజేపీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం క్లిష్ట పరిస్థితుల్లో కూడా సమర్థవంతమైన విధానాలు అమలు చేస్తూ దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిందన్నారు. భారతీయ జనతా పార్టీ వికసిత్ సంకల్పం దేశాన్ని మరింత ప్రగతి పథంలో నడిపించాలని ఆకాంక్షిస్తున్నట్లు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు.

# రాష్ట్రానికి అదనంగా చేరిన 1.90 లక్షల డోసుల హెచ్‌పీవీ టీకా

మొదటి పేజీ తరువాయి

ఈ వ్యాక్సిన్ ను సదరు జిల్లాల్లోని బాలికల సంఖ్యకు అనుగుణంగా పంపించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారని వెల్లడించారు. వచ్చే మే నెల వరకు బాలికలకు నిరాటకంగా వ్యాక్సిన్ పంపిణీ జరుగుతుంది. పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ముగిసినందున వ్యాక్సిన్ పంపిణీలో మరింత వేగం పెరుగుతుంది.

**ఇప్పటికే 1.14 లక్షల మందికి వ్యాక్సిన్ పంపిణీ**

గ్రామ/వార్డు సచివాలయాల్లో రికార్డుల ఆధారంగా 14 ఏళ్లు పూర్తి చేసుకుని 15 ఏళ్లు దాటని బాలికలు రాష్ట్ర వ్యాప్తంగా 3.45 లక్షల మంది ఉన్నారు. వీరిలో సోమవారం మధ్యాహ్నం వరకు 1,14,512 (33.19%) మంది బాలికలకు వ్యాక్సిన్ ఇచ్చారు. అత్యధికంగా కర్నూలు జిల్లా-6,785, నెల్లూరు జిల్లాలో 6,726, వైఎస్సార్-6,725, అనంతపురం జిల్లాలో 6,655 మంది బాలికలకు చొప్పున వ్యాక్సిన్ పంపిణీ జరిగింది తక్కువగా పోలవరం జిల్లా-669, అల్లూరి సీతారామరాజు-1,063, శ్రీ సత్యసాయి-2,769, అనకాపల్లి జిల్లాలో 2,959 మందికి చొప్పున వ్యాక్సిన్ ఇచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికీ వాక్సిన్ పంపిణీ నిరాటకంగా కొనసాగుతోంది.

రాష్ట్రంలో కోల్డ్ చైన్ (వ్యాక్సిన్ భద్రపరిచే) సౌకర్యం ఉన్నట్లు గుర్తించిన ప్రాథమిక ఆరోగ్య, పట్టణ ఆరోగ్య కేంద్రా(1,645)ల్లో వ్యాక్సిన్ అందిస్తున్నారు. టీకా ఇచ్చిన అనంతరం బాలికలను 30 నిమిషాలపాటు అక్కడే ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇప్పటివరకు ఎటువంటి రియాక్షన్ కేసెస్ నమోదు కాలేదని అధికారులు తెలిపారు.

**మొత్తం 3.81 లక్షల డోసుల వాక్సిన్ రాక**

కేంద్ర మార్గదర్శకాలు అనుసరించి బాలికలకు వ్యాక్సిన్ పంపిణీ చేయడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందంజలో ఉంది. గర్భాశయ ముఖ క్యాన్సర్ను నివారించడంలో హెచ్పీ వ్యాక్సిన్ కీలక పాత్ర పోషిస్తోంది ఈ హెచ్పీవీ టీకా సురక్షితమైనది. ప్రభావవంతమైంది. రెండు విడతలుగా కలిపి రాష్ట్రానికి కేంద్రం నుంచి 3,81,780 డోసుల టీకా వచ్చింది. మరోవైపు..కేంద్రశీనుంచి వచ్చిన ఆదేశాల మేరకు తొలి విడతలో వచ్చిన వాక్సిన్ లో 500 డోసులను యానాశీకు అధికారులు పంపించారు.

# రైతు పక్షపాతి నెట్టెం.. సహకార రంగంలో నవశకం

**ఉయ్యూరులో రూ.49 లక్షలతో నిర్మించిన PACS నూతన భవనం ప్రారంభం**
**పది కోట్ల రూపాయల రుణాల చెక్కుల పంపిణీ.. లబ్ధిదారుల్లో హర్షాతిరేకాలు**
**నెట్టెం రఘురామ్ ఆధ్వర్యంలో దేశంలోనే టాప్-3లో కేడీసీసీ బ్యాంక్: ఎమ్మెల్యే బోడే ప్రసాద్ ప్రశంసలు**







ఉయ్యూరు( ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా) వ్యవసాయానికి వెన్నెముకగా, రైతులకు కొండంత భరోసాగా నిలుస్తూ కృష్ణా జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (KDCC) చైర్మన్ నెట్టెం రఘురామ్ నేతృత్వంలో సహకార రంగం కొత్త అధ్యాయాన్ని లిఖిస్తోంది. పెనమలూరు నియోజకవర్గంలోని ఉయ్యూరు పట్టణంలో రూ.49 లక్షల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (PACS) నూతన భవనాన్ని సోమవారం కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురామ్, స్థానిక ఎమ్మెల్యే బోడే ప్రసాద్ తో కలిసి ఘనంగా ప్రారంభించారు. సంఘం అధ్యక్షులు వాసు కునపరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం రైతుల సమక్షంలో పండుగలా సాగింది. రైతు క్షేమమే ధ్యేయం - నెట్టెం రఘురామ్ఈ సందర్భంగా చైర్మన్ నెట్టెం రఘురామ్ మాట్లాడుతూ, సహకార రంగం కేవలం అప్పులు ఇచ్చే సంస్థ మాత్రమే కాదని, అది గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలమైన పునాది అని స్పష్టం చేశారు. ఆయన ప్రసంగంలోని ముఖ్యాంశాలుతక్కువ వడ్డీకే రుణాలు పాడి పరిశ్రమ, వ్యవసాయం మరియు అనుబంధ రంగాల కోసం తక్కువ వడ్డీకే రుణాలు అందిస్తూ సామాన్యుల ఆర్థిక ఎదుగుదలకు కృషి చేస్తున్నాం.మహిళా సాధికా రత డ్వాక్రా (DWACRA) సంఘాల ద్వారా మహిళలకు పెద్దపీట వేస్తున్నాం. జిల్లాలోని అన్ని సహకార సంఘాల్లో కంప్యూటరైజేషన్ పూర్తి చేశాం. రైతులు ఆన్‌లైన్ సేవలని వినియోగించుకోవాలి. యువతకు ఉపాధి పీఎంఈజీపీ (PMEGP) పథకం ద్వారా నిరుద్యోగ యువత వ్యాపారవేత్తలుగా ఎదగడానికి బ్యాంకు పూర్తి సహకారం అందిస్తుంది."ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు మార్గదర్శకత్వంలో, కేడీసీసీ బ్యాంకును వాణిజ్య బ్యాంకులకు ధీటుగా అభివృద్ధి చేయడమే నా లక్ష్యం. మన జిల్లా బ్యాంకు దేశంలోనే టాప్-3 స్థానాల్లో నిలవడం మనం దరికీ గర్వకారణం." - నెట్టెం రఘురామ్, చైర్మన్, కేడీసీసీ బ్యాంక్

నెట్టెం రఘురామ్ సారథ్యంలో అద్భుత ప్రగతి: ఎమ్మెల్యే బోడే ప్రసాద్ఎమ్మెల్యే బోడే ప్రసాద్ మాట్లాడుతూ.. నెట్టెం రఘురామ్ సమర్థవంతమైన నాయకత్వంలో కేడీసీసీ బ్యాంక్ అద్భుతమైన వృద్ధిని సాధిస్తోందని కొనియాడారు. కూటమి ప్రభుత్వ హయాంలో రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తున్నామని, అందులో భాగంగానే రైతులకు మౌలిక వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. ఉయ్యూరు సొసైటీ భవనం ద్వారా అద్దె ఆదాయం సమ కూరి, సంస్థ మరింత లోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.₹10 కోట్ల రుణాల పంపిణీ ఈ వేదికపై 100 మందికి పైగా లబ్ధిదారులకు ₹10 కోట్ల విలువైన వ్యవసాయ మరియు డ్వాక్రా రుణాల చెక్కులను నెట్టెం రఘురామ్, బోడే ప్రసాద్ అందజేశారు. అనంతరం ఉయ్యూరు కేడీసీసీ బ్రాంచ్‌ను నెట్టెం రఘురామ్ ఆకస్మిక తనిఖీ చేశారు.

కౌంటర్ వద్ద ఉన్న వినియోగదారులతో నేరుగా మాట్లాడి, బ్యాంకింగ్ సేవలపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది పనితీరు పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, సహకార సంఘం ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# అన్యాయంగా ఇంటి కూల్చివేత

**మచిలీపట్నం కొబ్బరి తోట జనసేన కార్యకర్త శ్రీపతి వెంకటాచలం ఇంటిని కూల్చిన ఘటనపై బాధితుడు తరపు మాట్లాడిన న్యాయవాది చంద్రాల గోపికృష్ణ**
**చట్టాలను.. గౌరవ సుప్రీంకోర్టు ఆదేశాలను పాటించకుండా అన్యాయంగా శ్రీపతి వెంకటాచలంనికి చెందిన ఇంటిని మున్సిపల్ అధికారులు కూల్చివేశారు**



మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి

జస్టిస్ గావాయ్.. జస్టిస్ కె వి విశ్వనాథం నేతృత్వంలో. సుప్రీంకోర్టు అందించిన బుల్ డోజర్ జస్టిస్ తీర్పును అనుసరించి కొబ్బరి తోటలొ ఇంటి ని కూల్చివేత ఘటనలో బాధితుడు శ్రీపతి వెంకటచలం కు నష్టపరిహారం అందించాలి... బందరు కార్పొరేషన్ కమిషనర్ కోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తూ శ్రీపతి వెంకటాచలానికి చెందిన ఇంటిని కూలదొయడం చట్ట మరియు రాజ్యాంగ వ్యతిరేకం. కొబ్బరి తోటలోని 1.59 ఎకరాల వెంచర్ లో మనిషికో రకంగా అనుమతులు కల్పిస్తూ గౌరవ కోర్టులను సైతం అయోమయానికి గురి చేసేలా మున్సిపల్ కమిషనర్ వ్యవహరిస్తున్నారు. కొబ్బరి తోట వెంచర్ కు సంబంధించిన ఇంటి నిర్మాణాలలో కృష్ణాజిల్లా జూనియర్ సివిల్ కోర్టులో ఒకలా... గౌరవ హైకోర్టులో మరోలా నివేదికలు అందిస్తూ గౌరవ కోర్ట్ లను సైతం మున్సిపల్ కమిషనర్ తప్పుదోవ పట్టిస్తున్నారు. OS NO 409/2025 కృష్ణాజిల్లా జూనియర్ సివిల్ కోర్టులో శ్రీపతి వెంకటాచలానికి సంబంధించిన కేసు లో ఒకలా OS NO 3328/2024 గౌరవ హైకోర్టులో తోట నరేంద్ర కు చెందిన కేసులో మరోలా మున్సిపల్ కమిషనర్ వ్యవహరించడం కోర్టులను తప్పుదోవ పట్టించడమే. కొబ్బరి తోట వెంచర్ లో తమకు హక్కు ఉందంటూ కొండపల్లి వారు చేస్తున్న వాదనలలో వాస్తవం లేదన్నారు. 1941 నుండి 2026వ సంవత్సరం వరకు సుమారు 85 సంవత్సరాలు పాటు కొండపల్లి కి సంబంధించిన వారికి భూమికి ఎటువంటి సంబంధం లేదని పలు దఫాలుగా. కోర్టులో ప్రతికూలంగా తీర్పులు వచ్చాయి. 1964 సంవత్సరంలో కొండపల్లి కుటుంబానికి చెందిన ఒక వ్యక్తి కొబ్బరి తోట వెంచర్ కి సంబంధించిన భూమిని విక్రయించి తద్వారా సొమ్మును పొందినట్లుగా. కోర్టులో అంగీకరించడం వాస్తవం కాదా. కనీసం చట్టాలపై గౌరవం లేకుండా అన్యాయంగా నా క్లైంట్ శ్రీపతి వెంకటాచలం కు చెందిన ఇంటిని కూలదొసిన మున్సిపల్ అధికారులు వారికి సహకరించిన పోలీస్ సిబ్బందిపై న్యాయపరంగా పోరాటం జరిపి బాధితుడు వెంకటాచలం కు నష్టపరిహారం అందించే లాగా కృషి జరుపుతాం. కోర్టు అనుమతులతోనే కొబ్బరి తోట ఇంటిని కూలిచామంటున్న అధికారులు దానికి సంబంధించిన పత్రాలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. చట్టాలపై గౌరవం లేకుండా మెప్పుల కోసం అధికారులు పొంతన లేని విధానాలను అవలంబిస్తే చిక్కుల్లో పడతారని వాస్తవాన్ని గుర్తించుకోవాలి.

# మచిలీపట్నం కలెక్టరేట్ లో మజ్జిగ పంపిణీ చేసిన జాయింట్ కలెక్టర్




మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి

కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన ఉచిత మజ్జిగ శిబిరాన్ని జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ ప్రారంభించారుఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వేసవికాలంలో ఈ మజ్జిగ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నారని ఈ మజ్జిగ పంపిణీ ప్రతి సోమవారం జరుగుతుందని జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించే మీకోసం కార్యక్రమానికి వస్తుంటారని అందుకే ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమం వివిధ శాఖల ఉద్యోగుల సహకారంతో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కే. చంద్రశేఖర రావు, విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ పోతురాజు, కలెక్టరేట్ పరిపాలన అధికారి రాధిక తదితరులు పాల్గొన్నారు.




# మంగినపూడి బీచ్ సుందర తీరానికి అధికారుల నిర్లక్ష్యపు గ్రహణం

## మంత్రి కొల్లు రవీంద్ర సంకల్పం బాగున్నా.. క్షేత్రస్థాయిలో అడుగు తీయలేని వైనం

మచిలీపట్నం (ప్రజాభూమి కృష్ణాజిల్లా బ్యూరో):

కృష్ణా జిల్లా పర్యాటక రంగానికి మకుటాయమానంగా నిలిచే మంగినపూడి బీచ్‌ను అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలతో తీర్చిదిద్దాలని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారు. మచిలీపట్నం పోర్టుతో పాటు పర్యాటక రంగానికి పూర్వవైభవం తీసుకురావడమే ధ్యేయంగా ఆయన ప్రణా ళికలు రూపొందిస్తున్నారు.




అయితే, మంత్రి ఆలోచనలు కోటలు దాటుతున్నా, క్షేత్రస్థాయిలో అధికా రుల అశ్రద్ధ వల్ల పర్యాటకులు మాత్రం అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి నెలకొంది.మంత్రి ఆశయానికి తూట్లు పొడుస్తున్న అపరిశుభ్రతబీచ్‌ను సుందరవనంగా మారుస్తామని మంత్రి ప్రకటి స్తున్నా, అక్కడ పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తాచెదారం సందర్శకులను వెక్కిరిస్తోంది. 'స్వచ్ఛ భారత్' లక్ష్యాలను నీరుగారుస్తూ తీరమంతా దుర్వాసన వెదజల్లుతోంది. మంత్రి ఆశయాలకు అనుగు ణంగా అధికారులు ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులను పర్యవేక్షించడంలో విఫలమవుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.మహిళల కోసం కనీస వసతులు కరువు సముద్ర స్నానాలకు వచ్చే పర్యాటకులకు, ముఖ్యంగా మహిళలకు దుస్తులు మార్చుకునే గదులు లేకపోవడం పెద్ద సమస్యగా మారింది. పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో, ఇటువంటి కనీస సౌకర్యాల కల్పనపై అధికారులు దృష్టి సారించకపోవడం గమనార్హం.రిసార్ట్స్‌పై నిఘా పెంచాలిపర్యాటకుల సేదతీరడం కోసం ఏర్పాటు చేసిన రిసార్ట్స్ దారి తప్పుతున్నాయని, అక్కడ అసాంఘిక కార్యకలాపాలు సాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. మంత్రి పర్యవేక్షణలో అభివృద్ధి పథంలో పయనిస్తున్న మచిలీపట్నం ప్రతిష్ఠకు ఇటువంటి ఘటనలు మచ్చ తెచ్చే అవకాశం ఉంది.మంత్రి చొరవ చూపాలి.. అధికారులను పరుగులు పెట్టించాలిమంగినపూడి తీరానికి నిజమైన పూర్వవైభవం రావాలంటే మంత్రి కొల్లు రవీంద్ర మరోసారి ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది:బీచ్‌లోని వ్యర్థాలను వెంటనే తొలగించి నిరంతర శుభ్రతను పాటించేలా యంత్రాంగాన్ని ఆదేశించాలి.మహిళల సౌకర్యాలు తక్షణమే ఆధునిక డ్రెస్ చేంజింగ్ రూమ్స్ నిర్మించాలి.రిసార్ట్స్‌లో పారదర్శకత ఉండేలా పోలీసు, పర్యాటక శాఖల సమన్వయంతో తనిఖీలు చేపట్టాలి.మంత్రి చొరవతో మంగినపూడి బీచ్ నిజంగానే ఒక 'శృంగారవనం' (సుందరవనం) లా మారి, రాష్ట్రంలోనే అత్యుత్తమ పర్యాటక కేంద్రంగా నిలుస్తుందని పర్యాటకులు గట్టిగా ఆశిస్తున్నారు.





# నీటి వనరుల సంరక్షణతోనే భవిష్యత్ భద్రం మంత్రి కొల్లు రవీంద్ర

**మచిలీపట్నం నియోజకవర్గంలో 'సాగునీటి భద్రత-నీటి సంఘాల బాధ్యత' కార్యక్రమం పాల్గొన్న జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ రావు, డిసిఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ**



మచిలీపట్నం,ప్రజాభూమి రూరల్:

ప్రకృతి ప్రసాదించిన నీటి వనరులను ఎంత జాగ్రత్తగా కాపాడుకుంటే భవిష్యత్ తరాలకు అంత భద్రత ఉంటుందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మంగళవారం మచిలీపట్నం నియోజకవర్గం, కొత్తపూడి ట్యాంకు వద్ద నిర్వహించిన "సాగునీటి భద్రత - నీటి సంఘాల బాధ్యత" కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు, డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణలతో కలిసి కాలువ పనులను పరిశీలించి, కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు.భూగర్భ జలాల పెంపుపై ప్రత్యేక దృష్టిఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో సాగునీటి వనరుల ప్రాముఖ్యతను గుర్తించి 90 రోజుల ప్రత్యేక కార్యాచరణను చేపట్టామన్నారు. 2024 నాటికి 10.62 మీటర్లుగా ఉన్న భూగర్భ జల మట్టాన్ని ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల 8.70 మీటర్లకు మెరుగు పరచగలిగామని, సుమారు 640 టీఎంసీల భూగర్భ జలాలను పెంచడం గర్వకారణమని చెప్పారు. చెరువులను శుభ్రం చేసి నీటితో నింపడం ద్వారానే ఇది సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు. రైతులే సాగునీటి పర్యవేక్షకులు1995లో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న ప్పుడే చరిత్రలో తొలిసారిగా అధికారులతో పాటు రైతులకు భాగస్వామ్యం కల్పిస్తూ నీటి సంఘాలను ఏర్పాటు చేశారని మంత్రి గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వ లక్ష్యం ప్రతి శివారు ప్రాంతానికి (tail-end) సాగునీరు అందించడమేనని, పోలవరం ప్రాజెక్టు పూర్తయితే 190 టీఎంసీల నీటిని నిల్వ చేసుకుని ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లోని ప్రతి ఎకరాకు నీరందించవచ్చని ధీమా వ్యక్తం చేశారు.అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంరాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూనే, ఎన్నికల హామీ మేరకు 64 లక్షల మందికి పెన్షన్లు, ఉచిత గ్యాస్ సిలిండర్లు, 'తల్లికి వందనం' వంటి పథకాలను అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. అమరావతి రాజధాని విషయంలో గత ప్రభుత్వం రైతులను హింసించిందని, ఎన్ని కుట్రలు చేసినా ఆంధ్రుల శాశ్వత రాజధానిగా అమరావతే నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.అధికారుల పిలుపుజిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి నీటి చుక్కను ఒడిసిపట్టాలని, నీటి వృధాను అరికట్టడంలో నీటి సంఘాలు క్షేత్రస్థాయిలో బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యం ఉంటేనే ప్రభుత్వ లక్ష్యాలు నెరవేరుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ, మచిలీపట్నం మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కుంచె నాని, మండల పార్టీ అధ్యక్షులు కాగిత వెంకటేశ్వరరావు, క్లస్టర్ ఇంచార్జ్ లంకే శేషగిరి, వివిధ శాఖల అధికారులు, ఉపాధి హామీ కూలీలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం ప్రభుత్వ రాజముద్రతో పాస్ బుక్స్

**వక్కలగడ్డలో 747 మంది రైతులకు పాస్ పుస్తకాల పంపిణీ ప్రారంభించిన ఎమ్మెల్యే**



అవనిగడ్డ / చల్లపల్లి ప్రజాభూమి ప్రతినిధి

కూటమి ప్రభుత్వం రైతులకు నిబంధనల ప్రకారం ప్రభుత్వ రాజముద్రతో పాస్ బుక్స్ అంది స్తోందని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. సోమవారం చల్లపల్లి మండలం వక్కలగడ్డ గ్రామ పం చాయతీ కార్యాలయంలో రైతులకు 747 పట్టాదారు పాస్ బుక్స్ పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మె ల్యే ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ల్యాం డ్ టైటి లింగ్ యాక్ట్ పేరుతో రైతులను భయభ్రాంతులకు గురి చేసిందన్నారు. రైతుల ఆస్తి అయిన భూ హక్కు పత్రాలు పాస్ పుస్తకాలపై, రీ-సర్వే సరిహద్దు రాళ్ల మీద గత ముఖ్యమంత్రి ఫో టో వేసుకోవటం తో రైతుల్లో ఆందోళన నెలకొందన్న దశలో తాము రైతుల పక్షాన నిలిచి ఉద్య మించి నాటి ప్రభుత్వం కళ్ళు తెరిపించే ప్రయత్నం చేసినా స్పందన కొరవడిందన్నారు. ఈ దశలో ఎన్ని కల ముందు రైతులకు కూటమి ఇచ్చిన హామీ ప్రకారం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయటమే కాకుండా, రాష్ట్రవ్యాప్తంగా ప్రతి రైతుకు ప్రభుత్వ రాజ ముద్రతో పాస్ బుక్స్ అందిస్తోందన్నారు. అంతేకాకుండా ప్రతి పాస్ బుక్ రైతు పరి శీల న తరు వా తే ముద్రించి తప్పులకు తావులేకుండా పాస్ బుక్స్ జారీ చేస్తున్న ఘనత కూటమి ప్రభు త్వానికే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, తహసీల్దార్ ద్రోణ వల్లి వన జాక్షి, పీఏసీఎస్ చైర్మన్ మల్లుపెద్ది దుర్గామహేష్, ఆర్ఐ ఘంటసాల కృష్ణమోహన్, రీ-సర్వే డీటీ చి న్నం నీలిమ, పంచాయతీ కార్యదర్శి గరికపూడి శైలజ, వీఆర్ఓలు ప్రతిమ, కిరణ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

# తల్లి బిడ్డ సేఫ్

**శభాష్ మహేష్ బాబు కేసన (ఈ ఎం టి) కేసన రమేష్ బాబు సేవలు అభినందనీయం**




రేపల్లె/ ప్రజాభూమి ప్రతినిధి

బాపట్ల జిల్లా రేపల్లె గవర్నమెంట్ హాస్పిటల్ లో మద్దుల ఏసు కుమారి 27 పురిటి నొప్పులతో రేపల్లె గవర్నమెంట్ హాస్పిటల్ కి తీసుకురాగా హిమోగ్లోబిన్ (రక్తం) తక్కువ కావడంతో పురిటి నొప్పులు ఎక్కువ అవ్వడం వలన వైద్యులు తెనాలి గవర్న మెంట్ హాస్పిటల్ కు రిఫర్ చేశారు తదనంతరం 108 లో తెనాలి గవర్నమెంట్ హాస్పిటల్ కు తరలిస్తుండగా మార్గం మధ్యలోనే మగ బిడ్డకు జన్మ నిచ్చింది తల్లి బిడ్డ సేఫ్ గా హాస్పిటల్ కు చేరారని ఈఎంటి కేసన మహేష్ బాబు తెలిపారు అనం తరం తల్లి బిడ్డను హాస్పిటల్ కి చేర్చారు ఈఎంటి కేసన్న రమేష్ బాబు కి పైలెట్ బడుగు శ్రీనివాస్ కి డి ఎం వెంకటేశ్వరరావు ఓయి రావుల వెంకట మారుతి కుమార్ అభినందనలు తెలిపారు. తల్లి బిడ్డను కాపాడి మార్గం మధ్యలోనే సుఖ కాన్పు జరిగించి అంబులెన్స్ సర్వీస్ ఏమాత్రం తీసివేసేది కాదని వారి వల్ల ఎన్నో ప్రాణాలు కాపాడుతున్నారని వారిని అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

# మానసిక వికలాంగుల మధ్య వివాహ దినోత్సవ వేడుక

**కృష్ణాజిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్ రావు వివాహ దినోత్సవ వేడుక**

అవనిగడ్డ / అవనిగడ్డ ప్రజాభూమి ప్రతినిధి

అవినిగడ్డలోని ఎనిమిదో వార్డులో ఉన్న మానసిక వికలాంగుల పాఠశాలలో 35వ వివాహ దినోత్సవ వేడుక ఘనంగా చేసుకోవడం జరిగింది. ఈరోజు ఉదయం వికలాంగుల పాఠశాలకు వెళ్లి అక్కడ ఉన్న విద్యార్థిని, విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి,వారికి స్వీట్స్ పంచి, వారితో కలిసి భోజనం చేయటం జరిగింది. అనంతరం పాఠశాల సిబ్బందిని ఘనంగా సత్కరించడం జరిగింది. అనంతరం 35వ వివాహ దినోత్సవ సందర్భంగా గుర్తుగా ఆ పాఠశాల స్థలమునందు విద్యార్థి విద్యార్థినులతో కలిసి మామిడి మొక్కను పెట్టడం జరిగింది. ఈరోజు పిల్లలతో కలిసి ఈ కార్యక్రమం చేసుకోవటం మాకు చాలా సంతోషంగా ఉంది.ఎందుకంటే సమాజంలో ఇలాంటి పిల్లలకు మానసిక ధైర్యం నెలకొల్పడం కోసం, కుటుంబంతో కలిసి చేసుకునే వేడుకను ఈ పిల్లల మధ్య చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం. ఈరోజు పిల్లలకు స్వయంగా భోజనం వడ్డించి, కొంతసేపు వారి బాగోగులు తెలుసుకొని, ఆ పాఠశాలలో ఉన్న టీచర్స్ ను ఆ పిల్లలకు చేస్తున్న సేవకు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. అదే పాఠశాలలో పిల్లలకు ఫిజియోథెరపీ చేస్తున్న డాక్టర్ గారిని అభినందించి ఆయనకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. సమాజంలో దాతలు ముందుకు వచ్చి పుట్టినరోజులు మరియు పెళ్లి రోజులు, ప్రత్యేక సంద ర్భమైన రోజులు ఇలాంటి పిల్లల మధ్య జరుపుకున్నట్లయితే, అక్కడ ఉన్న పిల్లలకు వారి మానసిక స్థితిని మెరుగుపరచడానికి మన వంతు సహ కారం కూడా అందించిన వాళ్ళం అవుతాము. కేవలం పిల్లల మానసిక ధైర్యాన్ని పెంచడం కోసం మా దంపతులం ఈ వివాహ దినోత్సవ వేడుకను వారి మధ్యన జరుపుకోవడం జరిగింది.నాతోపాటు ఈ కార్యక్రమంలో నా మిత్రులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.



# ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి **4**

మంగళవారం 7, ఏప్రిల్ 2026


## పోలీస్ శాఖలో ఉంటూ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు.

### ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, హెచ్చరించారు.

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

భీమడోలు పరిధిలో పేకాట ఆడుతూ పట్టుబడిన ఏ.ఆర్. కానిస్టేబుల్‌ను విధులనుండి సస్పెండ్ చేస్తూ ఎస్పీ సంచలన ఉత్తర్వులు జారీ చేశారు. భీమడోలు ఎస్.ఐ. షేక్ మదీనా బాషాకి అందిన ఖచ్చితమైన సమాచారం మేరకు, భీమడోలు పరిధిలోని ఒక పేకాట శిబిరంపై పోలీసులు మెరుపు దాడి నిర్వహించారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న వ్యక్తులతో పాటు, ఏలూరు జిల్లా ఏ.ఆర్. విభాగానికి చెందిన కానిస్టేబుల్ ఎస్. ఆంజనేయులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. దీనితో భీమడోలు పోలీస్ స్టేషన్‌లో సదరు కానిస్టేబుల్‌పై, ఇతరులపై కేసు నమోదు చేయడం జరిగింది. శాంతిభద్రతలను కాపాడాల్సిన రక్షక భటుడే భక్షకుడిగా మారి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడటాన్ని జిల్లా ఎస్పీ తీవ్రంగా పరిగణించారు. శాఖాపరమైన క్రమశిక్షణను ఉల్లంఘించినందుకు గాను కానిస్టేబుల్ ఆంజనేయులును తక్షణమే విధులనుండి సస్పెండ్ చేస్తూ ఆదేశాలు ఇచ్చారు.

## వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామివారి నవమ బ్రహ్మోత్సవాలు

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి



ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండల పరిధిలోని నెక్కలం గొల్లగూడెం అడ్డ రోడ్‌లో ఉన్న శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారి నవమ వార్షిక బ్రహ్మోత్సవాలు గురువారం నుంచి ఆదివారం వరకు వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ శాశ్వత ధర్మకర్త పొట్లూరి వెంకట కృష్ణారావు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి రోజు ప్రత్యేక పూజలు, హోమాలు, ఉత్సవాలు జరుగుతాయని చెప్పారు. గురువారం విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, దీక్షాధారణ, రక్షాబంధనం నిర్వహించి, అనంతరం 108 కలశాలతో శ్రీవారికి స్నపనము తిరుమంజనం, అలంకరణ, నివేదన చేస్తారు. శుక్రవారం అగ్ని ప్రతిష్టాపన, మండలార్చనలు, కళ్యాణోత్సవ హోమాలు, 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం, ధ్వజారోహణం, గరుడ ప్రసాదం, తీర్థగోష్టి, రాత్రి ఎదురుకోలు ఉత్సవం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. శనివారం యాగశాలలో చతుస్థానార్చనలు, శ్రీ స్వామివారి కళ్యాణోత్సవం ఘనంగా జరుగగా, మధ్యాహ్నం అన్నసమారాధన, సాయంత్రం గరుడోత్సవం, నిత్య పూర్ణాహుతి, తీర్థగోష్టి, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి. ఆదివారం చతుస్థానార్చనలు, మహాపూర్ణాహుతి, కుంభప్రోక్షణ, కోట్నములు, అప్పగింతలు, అనంతరం చక్రస్నానం, తీర్థగోష్టి నిర్వహించి, రాత్రి ధ్వజావరోహణం, మూకబలి, ద్వాదశ ప్రదక్షిణలు, పవళింపు సేవ, మహాదాశీర్వచనంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని ఆలయ నిర్వాహకులు వెల్లడించారు.

## ఒకపక్క ఉరుములు మెరుపులు

### మరోపక్క భారీ ఈదురు గాలులు

### నల్లగా కమ్మేసిన మబ్బు

### ఒక్కసారిగా అతి భారీ వర్షం

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా



సాయంత్రం నాలుగు గంటలు ఒక్కసారిగా నల్లని మేఘాలు కమ్ముకున్నాయి, ఉదయం నుంచి ఎండ తాపానికి అల్లాడుతున్న ప్రజలకు కొంత ఉపశమనం లభించింది. అంతలోనే చిరుజల్లుగా మొదలైన వాన మెల్లమెల్లగా జోరందుకుంది. ఒకపక్క నుంచి ఈదురు గాలులు, మరోపక్క ఉరుములు మెరుపులతో వర్షం దంచి కొట్టింది. రోడ్లన్నీ జలమయమయ్యాయి. అప్పటిదాకా ఎండ తీవ్రతకి అల్లాడిన ప్రజలకు ఉపశమనం లభించింది. రోడ్లపక్క ఉన్న డ్రైనేజీలు పొంగిపొర్లాయి. గ్రామాల్లో పట్టణాల్లో రోడ్లు పక్కన వ్యాపారాలు నిర్వహించుకునే చిరు వ్యాపారస్తులు వర్షం కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

## ఏలూరు జిల్లా పోలీస్ కార్యాల యంలో పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమం

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.



ప్రజల యొక్క సమస్య లను త్వరి తగతిన, పారదర్శ కంగా పరిష్కరించడమే లక్ష్యంగా ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం ప్రజల సమస్యల పరి ష్కార వేదిక'కార్యక్రమం జరిగింది. జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఏఆర్ అదనపు ఎస్పీ జి ముని రాజా తో కలిసి ఫిర్యాదుదారుల నుండి నేరుగా అర్జీలను స్వీకరించారు. ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ స్వయంగా ఫిర్యాదు దారులతో మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అధికారులు తో జిల్లా ఎస్పీ వీడియో కాన్ఫరెన్స్ మాటలాడి సదరు ఫిర్యాదులపై చట్ట ప్రకారం తక్షణమే విచారణ చేపట్టి, నివేదికలను సమ ర్పించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు తమ సమస్యల కోసం జిల్లా కార్యాలయానికి రావాల్సిన అవసరం లేకుండా మరిన్ని వెసులుబాటులను ఎస్పీ వివరించారు. డబ్బు, సమయం వృథా చేసుకోకుండా నేరుగా సమీపంలోని సబ్-డివిజన్ లేదా సర్కిల్ కార్యాలయాల్లో ఫిర్యాదు చేయవచ్చు అనిఎస్పీ వివరించారు. ప్రజలు చేసిన ఫిర్యాదుల స్థితిగతులను తెలుసుకోవడానికి 1100 టోల్-ఫ్రీ నెంబర్ ఉపయోగపడుతుందన్నారు. ఈరోజు జరిగిన కార్యక్రమంలో 41 ఫిర్యాదులు అందినట్లు ఎస్పీ వివరించారు. దూర ప్రాంతం నుంచి వచ్చిన ఫిర్యాదుదారులకు సత్య సాయిబాబా ట్రస్ట్ వారు భోజనాలు అందించారు.

## భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయం వద్ద,సాయిబాబా గుడి రోడ్ నందు మరియు టిడొక్ ఇళ్ల వద్ద పార్టీ జెండా ను ఆవిష్కరించారు. పట్టణ అధ్యక్షులు కొల్లి కొండ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో ఉన్నమట్ల కబర్ధి,రావూరి సుధ,జక్కంపూడి కుమార్,కే వి కృష్ణ వర్మ,అల్లూరి పద్మవర్మ,కొల్లి నరసింహ మూర్తి,మల్లవోలు సురేష్, యర్రంశెట్టి పద్మారావు,గవర పవన్,వేరుకొండ దుర్గాప్రసాద్,నాలం బాబీ,బైలా శ్రీధర్, పసుపులేటి నందబాబు,కొణిజేటి గుప్త,శ్యామల గౌరీ,నాగలక్ష్మి,కోరాడా సూరిబాబు,సలాది రామచంద్రరావు,పడవల ఉమా,నందా అప్పలస్వామి, దుడే హరనాథ్,చందాని లక్ష్మీనారాయణ,బైలా ఆదిత్య,పవన్,చంద్రశేఖర్,దాంతు లూరి నాగేంద్రవర్మ తదితరులు పాల్గొన్నారు.

# చొదిమెళ్ళలో నీటి భద్రత కార్యక్రమం నిర్వహణ

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు



స్థానిక చొదిమెళ్ళ లోని రాయుడు చెర్వు వద్ద రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "నీటి భద్రత.. సాగు నీటి సంఘాల బాధ్యత" అనే బృహత్తర కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామ నాయుడు నేతృత్వంలో ఈ కార్యక్రమం కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధ కృష్ణయ్య (చంటి) పాల్గొన్నారు. రాష్ట్ర ఇరిగేషన్ ఎన్జీవోస్ అసోసియేషన్ అధ్యక్షుడు చోడగిరి శ్రీనివాస్, ఏలూరు తహశీల్దార్ గాయత్రి కలిసి ఎమ్మెల్యేను కార్యక్రమానికి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఏలూరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ మామిళ్లపల్లి పార్థసారథి, ఏలూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ పి. శివప్రసాద్, మున్సిపల్ కార్పొరేషన్ కో-ఆప్షన్ సభ్యుడు చోడే వెంకటరత్నం నాయుడు, శనివారపుపేట సొసైటీ ఛైర్మన్ కోనేరు వంశీ, క్వాలిటీ కంట్రోల్ సబ్ డివిజన్ డీఈఈ దేవరకొండ వెంకటేశ్వర్లు, జేఈ పసుపులేటి ప్రిసిల్లా, అసిస్టెంట్ ఇంజనీర్ ముసునూరి శివకృష్ణ, నీటి సంఘ అధ్యక్షుడు బెజవాడ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. యడ్లపల్లి శివ ఆధ్వర్యంలో రైతులు కూడా భారీగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ నీటి సంరక్షణను ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రేరణతో ఈ కార్యక్రమాన్ని 100 రోజులపాటు, జూలై 14 వరకు కొనసాగించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. నీటి సంఘాలు, రైతులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. అదనంగా, తన నియోజకవర్గంలోని మూడు మైనర్ ఇరిగేషన్ చెరువుల అభివృద్ధి కోసం సుమారు రూ.30 లక్షలను నాడవీ నిధుల కింద కేటాయించినట్లు వెల్లడించారు. భవిష్యత్తులో మరిన్ని నిధులు తీసుకొచ్చి చెరువులను అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.

## పాలకొల్లు నియోజకవర్గంలోని గ్రామ పంచాయతీల స్పెషల్ ఆఫీసర్లు వీరే

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు నియోజకవర్గం లోని పాలకొల్లు, ఎలమంచిలి, పోడూరు మండలాల లోని గ్రామపంచాయతీలకు నియమితులైన ప్రత్యేక అధికారులు వివరాలు ఉన్నాయి. పాలకొల్లు మండలంలో ఆగరు, ఆగర్తిపాలెం, చందపర్రు గ్రామాలకు ప్రత్యేక అధికారిగా తాసిల్దార్ వై డి కిషోర్ నిమిత్తరయ్యారు. బాగ్గేస్వరం, పాలకొల్లు రూరల్, వర్ధనం పీఎం పల్లి గ్రామాలకు డిప్యూటీ ఎంపీడీవో టీఎం బాబు, అరట్లకట్ట, బల్లిపాడు, పాలమూరు గ్రామాలకు ఏవో కే రాజశేఖర్, చింతపర్రు, గోరింటాడా, వడ్లవానిపాలెం గ్రామాలకు డిప్యూటీ ఎంపీడీవో టి యం బాబు బగేశ్వరం, పాలకొల్లు రూరల్, పీఎం పల్లి, వరి ధనం, జి ఎస్ డబ్ల్యూ ఎస్ డిప్యూటీ ఎంపీడీవో డిఎస్ పద్మావతి రావు చింతపర్రు, గోరింటాడా, సగం చెరువు వడ్ల అనుపాలెం ఎంపీడీవో ఎన్ ఎన్ ఉమామహేశ్వరరావు దగ్గులూరు, పూలపల్లి, ఉల్లంపర్రు, ఎంపీడీవో కార్యాలయ ఏవో కెవి రామదాసు నాయుడు దిగమర్రు, కొత్తపేట, పశు వైద్యాధికారి టీ వరప్రసాద్ గవరపేట,వెంకటాపురం, ఎస్ సుమ వాళ్ళ మర్రు ఎంఈఓ 2 ఆర్ అండ్ వి ఎస్ జి శర్మ లంకలకోడేరు, వెలివెల, ఎం ఈ ఓ 1 జి వీరాస్వామి శివదేవుని చిక్కాల, తిల్ల పూడి గ్రామాలకు పోడూరు మండలంలో తాసిల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ అప్పన చెరువు, పెనుమదం డిప్యూటీ ఎంపీడీవో పి నాగిరెడ్డి జిన్నూరు, ఎం ఎస్ జి ఓ డి శ్రీనివాస్ వేడంగి, ఎంపీడీవో బిఎస్ఎల్ మంగ కుమారి మట్టపర్రు గ్రామాలకు ఎలమంచిలి మండలంలో డిప్యూటీ ఎంపీడీవో పి దేవిడ్సన్ బాడవ, వైవిలంక, జి ఎస్ డబ్ల్యూ ఎస్ డిప్యూటీ ఎంపీడీవో భూసారపు శ్రీనివాస్ గుంపర్రు, ఇలపకుర్రు, కాంబోట్లపాలెం ఎఫ్ డి ఓ ఏ డి ఏడుకొండలు పెద్దలంకయలంక,కనకాయ యలంక, ఇంచార్జ్ ఎంపీడీవో జేడివి ప్రసాద్ అబ్బిరాజుపాలెం, అడవిపాలెం, ఆర్య పేట, బూరుగుపల్లి, దొడ్డిపట్ల, ఎలమంచి లంక, ఎలమంచిలి, కేఎస్ పాలెం, కొంతేరు గ్రామాలకు తాసిల్దార్ జి నాగ వెంకట పవన్ చించినాడ, కలగంపూడి, మేడపాడు ఎంఈఓ ఓ వన్ ఏ శ్రీ వాణి గంగపాలెం, మట్లపాలెం, ఎంపీడీవో ఆఫీస్ ఏవో సిహెచ్ అని పద్మజ కాజవెస్ట్, ఈస్టు, ఊటాడ, మండల అగ్రికల్చర్ ఏవో డి బాలా త్రిపుర సుందరి కట్టుపాలెం, లక్ష్మీపాలెం ఏఈ హౌసింగ్ కేవీ కే సుబ్బారావు నారిని మరక, వడ్డీ లంక, ఏ ఈ పి ఆర్ వైవిఆర్ నాగేశ్వరరావు నేరేడుమిల్లి, పెనుమర్రు గ్రామాలకు ప్రత్యేక అధికారులుగా నియమితులయ్యారు.

## బుట్టాయగూడెం ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన పి. చెన్నారావు.



ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయగూడెం

బుట్టాయగూడెం పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ గా పి. చెన్నారావు సోమవారం మధ్యాహ్నం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ పి. చెన్నారావు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో భూ సమస్యల పరిష్కారానికి, శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజల, సిబ్బంది సహకారంతో మండలంలో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేస్తామని వివరించారు. ఇప్పటివరకు ఎస్ఐగా ఇక్కడ పని చేసిన డి.దుర్గా మహేశ్వరరావు వీఆర్ కు వెళ్లారు.

## అత్యంత వైభవంగా శ్రీ సత్యదేవుని రథోత్సవం



ప్రజాభూమి ప్రతినిధి-అన్నవరం

కాకినాడ జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి సన్నిధిలో ఆదివారం శ్రీ స్వామి వారి రథోత్సవ సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు. వచ్చిన భక్తులు టికెట్ తీసుకుని స్వామివారి రథ సేవలో పాల్గొన్నారు. భక్తులు గ్రామస్తులు రథంతోపాటు రాజగోపురం చుట్టూ ప్రదక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ రథోత్సవ సేవలో ఆలయ వేద పండితులు, ఆలయ అర్చకులు, అర్చకులు,ఏ ఈ ఓ దామోర్ల కృష్ణారావు, గణపతి, దేవస్థానం అధికారులు భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### మన ఊరు మన జెండా స్తూపాల ఆవిష్కరణ

ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయగూడెం

మండలంలోని బుట్టాయగూడెం, కుమ్మరి గట్టు వద్ద భారతీయ జనతా పార్టీ 45 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నూతనంగా నిర్మించబడిన మన ఊరు - మన జెండా స్తూపాలను ఘనంగా ప్రారంభించారు. పోలవరం ఏఎంసి వైస్ చైర్మన్ కొండేపాటి రామ కృష్ణ ఆధ్వర్యంలో సోమవారం ప్రారంభించిన ఆయా స్తూపాల వద్ద భారతీయ జనతా పార్టీ పథకాలను రామకృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ఈ కార్యక్రమాలను భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ పిలుపుమేరకు రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ ఆదేశాల మేరకు చేపట్టినట్లు చెప్పారు. ఈ భారతీయ జనతా పార్టీ మన ఊరు మన జెండా స్తూపాలు ప్రజల యొక్క ఆశలు ఆశయాలు నెరవేర్చే విధంగా తీర్చిదిద్దడం జరిగిందని అన్నారు. ఈ మన ఊరు మన జెండా స్తూపాల వద్ద ఒక ప్రత్యేకమైన క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని,, ఈ కోడ్ ద్వారా ఆయా గ్రామాలలోని ప్రజలు వారి వారి పంచాయితీలకు కేటాయించబడిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి పనుల యొక్క నిధులు వాటిని ఎంత మేరకు సద్వినియోగం చేశారు, ఇంకనూ ఎంత మేరకు నిధులు నిల్వ ఉన్నవి అనే అంశాలతో పాటు ప్రభుత్వం చేపట్టే అన్ని అభివృద్ధి పథకాలు తెలుసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు.

ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి వంకా కాంచనమాల, బుట్టాయగూడెం మండల బిజెపి అధ్యక్షుడు కోసూరి నరేష్, భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి గూట్ల ధర్మ రాజు, భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శులు దొమ్మేటి లక్ష్మీ జనార్ధన రావు, పులపర్తి స్వరాజ్యలక్ష్మి భారతీయ జనతా పార్టీ యువ మోర్చా మండల అధ్యక్షులు గూట్ల బాల సాయి ప్రసన్న, భారతీయ జనతా పార్టీ ఏలూరు జిల్లా ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు పిల్లి అరవాల రాజు, కార్యకర్తలు సోము హరినారాయణ, మేణ్ణి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు. పార్టీలో కొత్తగా చేరిన షేక్ షాహిన్, రమణారెడ్డి, రామకృష్ణ, తదితరుల కు పార్టీ కండువాలు కప్పి, ఆహ్వానించారు. భారతీయ జనతాపార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ నేతలు, కార్యకర్తలు ఆయా ప్రాంతాలలో ప్రజలకు మిఠాయిలు పంచి, ఆనందోత్సాహలతో వేడుకలు జరుపుకున్నారు. అనంతరం మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు.




### దెందులూరు నియోజకవర్గం సోమవరప్పాడులో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌తో కలిసి

# 'నీటి భద్రత- సాగునీటి సంఘాల బాధ్యత' కార్యక్రమం.

### జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.



జిల్లాలో నీటి సంరక్షణ పనులు పూర్తిచేసేందుకు 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను రూపొందించినట్లు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. దెందులూరు మండలం సోమవరప్పాడు లో సోమవారం స్థానిక ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తో కలిసి 'నీటి భద్రత-సాగునీటి సంఘాల బాధ్యత' కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో ప్రతీ నీటి చుక్కని సంరక్షించేందుకు రాబోయే 100 రోజులలో తీసుకోవలసిన చర్యలపై ప్రణాళిక రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. జిల్లాలో గ్రామ, మండలాల వారీగా ఉన్న చెరువులు, కాలువలు, ఫీడర్ చానెల్స్ లను గుర్తించి వాటికి నీటి ప్రవాహం, నీటి నిల్వ సామర్థ్యాన్ని గుర్తించి నీటి ప్రవాహానికి తూడు, గుర్రపుడెక్క వంటిని అడ్డంకులు తొలగించడానికి, చెరువులలో నీటి నిల్వ సామర్ధ్యాన్ని పెంచేందుకు పూడికతీత, పునర్నిర్మాణం, ఆక్రమణల తొలగింపు తదితర పనులపై ఈనెల 15వ తేదీలోగా ప్రతిపాదనలను ఇంజనీరింగ్ శాఖ అధికారులు రూపొందించడం జరుగుతుందన్నారు. అనంతరం ప్రతిపాదించే పనులకు సంబంధించి 10 రోజులలోగా పరిపాలనా ఆమోదం అందించడం జరుగుతుందన్నారు. పనులను 70 రోజులలోగా పూర్తిచేసి, జులై, 14వ తేదీలోగా బిల్లులు సమర్పించేలా 100 రోజుల ప్రణాళిక రూపొందించామన్నారు. ప్రతిపాదనలు రూపొందించడంలో స్థానిక ప్రజాప్రతినిధుల సూచనలు పరిగణనలోనికి తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. వర్షపు నీటి పరిరక్షణ, భూగర్భ జలాల పెంపు ప్రధాన లక్ష్యంగా, జిల్లాలో భూగర్భ జల మట్టాలు వేసవి లో 6 మీటర్లు, వర్షాకాలం అనంతరం 3 మీటర్లకు చేరుకునేలా 'నీటి భద్రత- సాగునీటి సంఘాల బాధ్యత' కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం నుండి రాయితీలను పొందుతున్న ఉద్యానవన పంటల రైతులు తమ క్షేత్రంలో తప్పనిసరిగా ఫామ్ పాండ్స్ ఏర్పాటుచేసుకోవాలన్నారు.

దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ కురిసిన ప్రతీ వర్షపు చుక్కని పరిరక్షించడంతోపాటు భూగర్భ జల మట్టాలను పెంచేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 'నీటి భద్రత- సాగునీటి సంఘాల బాధ్యత' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. దెందులూరు నియోజకవర్గం గోదావరి, కృష్ణా డెల్టాలకు శివారు ప్రాంతంగా ఉందని, నాగార్జునసాగర్ కాలువ ద్వారా తమ నియోజకవర్గానికి సాగు నీరు సరఫరాను నిర్దేశించినప్పటికీ, ఇప్పటవరకు ఒక్క చుక్క నీరు కూడా రాలేదన్నారు. కావున 'నీటి భద్రత- సాగునీటి సంఘాల బాధ్యత' కార్యక్రమం దెందులూరు నియోజకవర్గానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. దెందులూరు నియోజకవర్గంలో 44 సాగునీటి సంఘాలు, 4 డిస్ట్రిబ్యూటరీ కమిటీలు , 209 చెరువులు ఉన్నాయని 'నీటి భద్రత- సాగునీటి సంఘాల బాధ్యత' కార్యక్రమంను దెందులూరు నియోజకవర్గంలో పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకునేలా అన్ని చెరువులు పూర్తిస్థాయి సామర్ధ్యంతో నీటితో కళకళ లాడేలా జిల్లాలోని ప్రతీ సాగు నీటి సంఘాల ప్రతినిధులు రైతులను సమాయత్తం చేసి ఈ కార్యక్రమంలో బాగస్వాములయ్యేలా చూస్తామన్నారు. పోలవరం ప్రాజెక్ట్ కుడి ప్రధాన కాలువ నీటిని వినియోగించి తన నియోజకవర్గంలో 15 వేల ఎకరాలకు సాగునీరు అందించడం జరిగిందన్నారు. 2014-19 కాలంలో దెందులూరు నియోజకవర్గంలో చెరువులు, కాల్వలు, చెక్ డాంలు మరమ్మత్తులు, అభివృద్ధికి ప్రతిపాదనలు సమర్పించానని, వాటిని ప్రస్తుత రేట్లకు అనుగుణంగా ప్రతిపాదనలు రూపొందించి సమర్పిస్తానని, వాటిని మంజూరు చేయాలనీ కోరారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ఈ దేవప్రకాష్, ఆర్డీఓ కిషోర్, జిల్లా వ్యవసాయ శాఖ జెడి షేక్ హబీబ్ భాష, ఏపి యంఐపి పిడి డా.యస్.రామ్మోహన్,జిల్లా ఉద్యానవన శాఖ అధికారి కె.షాజానాయక్, డిఆర్డిఏ పిడి టి.వి.విజయలక్ష్మి, పశుసంవర్ధక శాఖధికారి గోవిందరాజులు, డ్వామా పీడీ సుబ్బారావు, దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ గారపాటి రామసీత, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ పెనుబోయిన మహేష్ యాదవ్ అధికారులు, నియోజకవర్గంలోని తహసీల్దార్లు, ఎంపిడిఓ లు, సాగునీటి వినియోగదారుల సంఘాలు, డిస్ట్రిబ్యూటరీ సంఘాల ఛైర్మెన్స్, పాల్గొన్నారు.

# వర్షం గాలులకి నేలకు ఒరిగిన చెట్టు

ప్రజా భూమి ప్రతినిధి-పెదపాడు

పెదపాడు మండలం వసంతవాడ గ్రామంలో వసంతవాడ, గోగుంట రహదారిలో మంచినీటి చెరువు వద్ద చెరువు గట్టు మీద ఉన్న చెట్టు సోమవారం సాయంత్రం వర్షం కారణంగా వీచిన బలమైన గాలులకు నేలకు ఒరిగింది. సాయంత్రం సమయంలో రాకపోకలు సాగించే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గ్రామపంచాయతీ అధికారుల ఆదేశాల ప్రకారం, సిబ్బంది చెట్టును తొలగించి రాకపోకలు కొనసాగించే విధంగా చర్యలు తీసుకున్నారు. 03:00 గంటలకు పైగా రహదారిలో ప్రయాణం చేసే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. చెట్టు పంచాయతీ సిబ్బంది తొలగించిన తర్వాత అప్పటిదాకా కలిగిన అంతరాయం తొలగిపోయింది.



# సేవా పథంలో నిడదవోలు సరికొత్త రికార్డు

- 21 నెలల్లో 781 మందికి రూ.5.66 కోట్ల లబ్ధి
- మంత్రి కందుల దుర్గేష్
- పెరవలి మండలం తీపర్రులో 108 మంది లబ్ధిదారులకు రూ.54.45 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్ వోసీలు పంపిణీ చేసిన మంత్రి కందుల దుర్గేష్
- కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్య భద్రతకు కట్టుబడి ఉందని ప్రకటన



ప్రజా భూమి ప్రతినిధి-నిడదవోలు

నిరుపేదల ఆరోగ్య భద్రతే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, ఆపదలో ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఒక సంజీవనిలా మారుతోందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. సోమవారం నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలం తీపర్రులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 108 మంది లబ్ధిదారులకు రూ. 54,45,187 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు మరియు ఎల్ వోసీ పత్రాలను ఆయన స్వయంగా పంపిణీ చేశారు.

**సేవా యజ్ఞంలో మైలురాయి**

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఎవరైతే అనారోగ్యం బారిన పడి ఇబ్బందులు పడుతున్నారో వారికి బాసటగా నిలుస్తున్నామని ఈ క్రమంలో గత 21 నెలల కాలంలో నిడదవోలు నియోజకవర్గంలో మొత్తం 781 మందికి రూ. 5,66,65,438 ఆర్థిక లబ్ధి చేకూర్చామని, సేవా పథంలో ఇదొక రికార్డు అని పేర్కొన్నారు. నేడు పంపిణీ చేసిన వాటిలో 105 మందికి రూ.47,41,478 విలువైన చెక్కులు, ముగ్గురికి రూ.7,03,709 విలువైన ఎల్ వోసీ పత్రాలు ఉన్నాయని వివరించారు. ప్రతి 15 రోజులకోసారి లబ్ధిదారులకు చెక్కులు అందిస్తున్నామని, ఇదొక నిరంతర ప్రక్రియ అని తెలిపారు. వెలగపూడి సచివాలయంలోని సీఎంఆర్ఎఫ్ టీమ్ పనితీరును ఆయన అభినందించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ నాగరాజుకు మంత్రి దుర్గేష్ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్ వోసీ పత్రాలు పొందిన లబ్ధిదారులు మాట్లాడుతూ కార్పొరేట్ స్థాయి వైద్యం నిరుపేదలకు అందేలా చొరవ చూపిన , మంత్రి కందుల దుర్గేష్‌లకు లబ్ధిదారులు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మంత్రి దుర్గేష్ అందించిన చెక్కులతో తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటామని వెల్లడించారు.

**విజయవంతంగా సూపర్ సిక్స్ అమలు**

'తల్లికి వందనం', 'అన్నదాత సుఖీభవ', 'స్త్రీశక్తి', ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల వంటి హామీలను కూటమి ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తోందని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. ట్రాన్స్ జెండర్లకు, దివ్యాంగ శక్తి ద్వారా దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నామని, దివ్యాంగుల సహాయకులకు టికెట్ ధరలో 50 శాతం రాయితీ ఇస్తున్నామని గుర్తుచేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూర్చడమే తమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ నాగరాజు, కూటమి నాయకులు, లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## గజ్జరం లో రైతు భరోసా కేంద్రం ప్రారంభం



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

సార్వా సీజనులో రైతులు ధాన్యం కోతలు ప్రారంభిస్తున్న నేపథ్యం లో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు తెరిచి రైతులకు అండగా ఉండాలని భావించి, తాళ్లపూడి మండలం లో పి.పి.సి.కేంద్రాన్ని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. తాళ్లపూడి మండలం నీటి భద్రత పనుల కోసం తాళ్లపూడి మండలానికి విచ్చేసిన ముప్పిడి గజ్జరం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించటంతో పాటు పంట కు గంటల్లో డబ్బు రైతు ఖాతాలోకి వేసే భాద్యత కూడా ప్రభుత్వాన్ని తీసుకుందన్నారు. ఈ కార్యక్రమం లో ఆర్డీఓ ఆనందరావు, తహశీల్దార్ లక్ష్మీ లావణ్య, వ్యవసాయ శాఖ ఏడి శ్రీనివాస్, వ్యవసాయాధికారిని జి.రుచిత, వివిధ శాఖాధికారులు, ఉప సర్పంచి శేషు, కొర్లపాటి లక్ష్మణరావు, చలపతి ప్రకాష్, ఎన్డీయే కూటమి నాయకులు పాల్గొన్నారు.

# బొట్టు బొట్టు ఒడిసి పట్టు - నీటి ఎద్దడి ఉండదు ఒట్టు

కొవ్వూరు శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

ఎన్డీయే ప్రభుత్వం ఆలోచన ఎప్పుడూ రైతు శ్రేయస్సే కోసమే నని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందు చూపుతో రైతు శ్రేయస్సు దృష్టి లో పెట్టుకుని చేసే టీడీపీ హయాం లో చేపట్టిన నీరు చెట్టు కానీ, నేడు ఎన్డీయే ప్రభుత్వం చేపడుతున్న నీటి భద్రత అనే 100 రోజుల కార్యక్రమాలు కు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు భూమి పూజ చేశారు. భూగర్భ జలాల సామర్థ్యం పెంచి రైతుకు సాగు నీటి ఇబ్బందులు లేకుండా చూడటమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చేస్తున్న ఆలోచన అని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక భూగర్భ జలాల నిల్వలు పెంపొందించేందుకు గాను, గ్రామాల్లో వర్షాధారంగా ఉన్న చెరువులు శుభ్రం చెయ్యటం, డి సిల్టేషన్ చేయటం, సాగునీటి వసతి పెంచే విధంగా చర్యలు చేపట్టామన్నారు. తాళ్లపూడి మండలం లోని గజ్జరం రెవెన్యూ పరిధిలోకి వచ్చే కొత్త చెరువు అభివృద్ధికి భూమి పూజ చేశారు. ఓ ప్రక్క గోధావరి నది తీరం లో వుండే ఎత్తిపోతల పధకాలు అభివృద్ధికి ఇప్పటికే చర్యలు తీసుకున్నామని తెలిపారు. రైతు విత్తు నాటిన దగ్గర నుండి, ఫలసాయం చేతికి వచ్చే వరకు రైతు వెన్నంటి వుంటున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమానికి వచ్చిన ఎన్డీయే కూటమి నాయకులు రైతులు మాట్లాడుతూ మండలం లో ఇరిగేషన్ గుండాల చెరువు, పాత్రుడు చెరువుల, కృష్ణమ్మ చెరువు గురించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు. ఈ కార్యక్రమం లో కొవ్వూరు ఆర్డీఓ కె.ఆనందరావు, ఇరిగేషన్ అధికారులు సి.ఈ చినబాబు, ఎస్.ఈ. జి శ్రీనివాసరావు, తహసిల్దార్ లక్ష్మీ లావణ్య, ఎంపీడీఓ వేణుగోపాల రెడ్డి, డిప్యూటీ ఎంపీడీఓ వీరన్న, మండల ఏ.పి.ఓ రమాదేవి, యువ నాయకులు అల్లూరి విక్రమాదిత్య, అన్నదేవరపేట, పోచవరం సొసైటీ ల అధ్యక్షులు జి.వి, అనపర్తి ప్రసాద్, పైడిమెట్ట ఎత్తి పోతల అధ్యక్షులు ముళ్ల పూడి శ్రీ రామ చంద్రం మూర్తి , టీడీపీ మండల అధ్యక్షులు సిద్దా దుర్గారావు, యువగళం నాయకులు కాకర్ల సత్యేంద్ర, కూచిపూడి గణపతి తదితరులు పాల్గొన్నారు.

## నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమంలో చెరువులను పరిశీలించిన ఎమ్మెల్యే ,జిల్లా కలెక్టర్.



ప్రజాభూమి ప్రతినిధి ఏలూరు జిల్లా.

'నీటి భద్రత- సాగునీటి సంఘాల బాధ్యత' కార్యక్రమంలో పాల్గొనేందుకు సోమవారం సోమవరప్పాడు విచ్చేసిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి స్థానిక ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తో కలిసి సోమవరప్పాడు గ్రామంలో పలు చెరువులను పరిశీలించారు. గ్రామంలోని సోలా చెరువును పరిశీలించి ఆ ప్రాంత రైతులను వారి ప్రాంతంలో చెరువుల పరిస్థితిని, చేపట్టాల్సిన మరమ్మత్తులను గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సోలా చెరువు నీటి ప్రవాహానికి ఆడ్డంకి గా ఉన్న గుర్రపుడెక్కను తొలగించాలని, చెరువు నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచే విధంగా చెరువు గట్లు పటిష్టం చేయడం, పూడికతీత పనులు చేపట్టేలా ప్రతిపాదనలు తయారు చేసి వెంటనే సమర్పించాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. పెద్ద విస్తీర్ణంలో ఉన్న చెరువును వినియోగంలోకి తీసుకువస్తే ఆ ప్రాంత పరిసరాలలోని భూగర్భ జలమట్టాలు పెరుగుతాయన్నారు. అదేవిధంగా దెందులూరు నియోజకవర్గంలోని చెరువులన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించి శాశ్వత ప్రతిపదికన మరమ్మత్తులు చేపట్టేలా ప్రతిపాదనలు రూపొందించి సమర్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట ఇరిగేషన్ ఎస్ఈ దేవప్రకాష్, ఆర్డీఓ ఐ. కిషోర్, సాగునీటి వినియోగదారుల సంఘాలు, డిస్ట్రిబ్యూటరీ సంఘాల ఛైర్మెన్స్, పాల్గొన్నారు.

# రాజకీయ దురుద్దేశంతోనే తప్పుడు ప్రచారం

- పిర్యాదు చేస్తేనే నిజానిజాలు తెలుస్తాయి.
- జనసేన ఫ్లెక్సీ చించివేతపై కూటమి నేతలు క్లారిటీ.
- వివాదాలకు తావులేదు బాలాతంరంలో కూటమి నేతలు స్పష్టం.





ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

బాలాంతరం గ్రామంలో వివాదాలకు తావు లేకుండా కూటమినేతలంతా ఐక్యమత్యంగా గ్రామాభివృద్ధికి పాటుపడుతున్నామని గ్రామంలో ఫ్లెక్సీ చింపివేతపై జనసేన పార్టీకి అవమానం జరిగిందని కొందరు రాజకీయ దురుద్దేశ్యంతో తప్పుడు ప్రచారం చేయడంపై గ్రామానికి చెందిన పలువురు టిడిపి ,జనసేన పార్టీకి చెందిన కూటమి నేతల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు సోమవారం పలువురు కూటమినేతలు విషయాన్ని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ వాస్తవానికి ఫ్లెక్సీలో మంత్రి ఫోటో మాత్రమే చింపివేశారని ఆరోపణలు చేస్తున్న వ్యక్తులు ఫోటోలు మాత్రం భద్రంగానే ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఫోటో యథావిధిగా ఉందని వారు స్పష్టం చేశారు. అయితే జనసేన పార్టీకి అవమానం జరిగిందని సోషల్ మీడియాలో ప్రచారం చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. నిజంగా ఫ్లెక్సీ చించివేతలో అవమానం జరిగి ఉంటే ముందుగా పోలీసులకు ఫిర్యాదు చేయాలని అలా చేసిన నాడే నిజానిజాలు వెలుగులోకి వస్తాయని వీరు స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో ప్రచారం చేయటం వల్ల ఉపయోగం లేదని, పోలీసులకు ఫిర్యాదు చేస్తేనే కచ్చితంగా నిందితులను పట్టుకునే అవకాశం ఉందని ఇప్పటివరకు ఎందుకు పోలీసులకు ఫిర్యాదు చేయలేదని కూటమి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసి నిందితులను అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రశాంతంగా ఉన్న మా గ్రామంలో రాజకీయ దురుద్దేశంతో ఇటువంటి ఆరోపణలు చేయడం తగదని హెచ్చరించారు. టిడిపి, జనసేన పార్టీ కార్యకర్తలంతా ఐకమత్యంగా కలిసే ఉన్నామని ఇందులో ఎటువంటి సందేహం లేదని పేర్కొన్నారు . పార్టీ పెట్టిన నాటినుండి పార్టీ సిద్ధాంతాలు పవన్ కళ్యాణ్ ఆశయాల కోసం పనిచేస్తున్న తాము ఎటువంటి పలాపేక్ష ఆశించకుండా, పార్టీ కార్యకలాపాలతో పాటు, గ్రామాభివృద్ధే ద్యేయంగా కలిసి పనిచేస్తున్నామని ఈ సందర్భంగా జనసేన పార్టీకి చెందిన తెలగాని ప్రభుదాసు, మల్లిపూడి రాధాకృష్ణ,సలాది సాయి కృష్ణ లు పేర్కొన్నారు. గ్రామంలో ఇప్పటివరకు ఇలాంటి సంఘటనలు జరగలేదని ఇటీవల కాలంలో వేరే పార్టీలోంచి వచ్చి తమ రాజకీయ లబ్ధి కోసం ఐకమత్యంగా ఉన్న గ్రామాన్ని చీల్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు . ఏది ఏమైనా వాస్తవాలు తెలియాలంటే ఈ సంఘటనపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని ఈ సందర్భంగా కూటమి నాయకులు పేర్కొన్నారు . ఈ సంఘటనలో నిందితులను కనిపెట్టి కఠినంగా శిక్షించాలని కోరారు . ఈ కార్యక్రమంలో తెలగాని నాగబాబు, మట్టపర్తి లక్ష్మీ శ్రీనివాస్, రౌతు సత్యనారాయణ, మల్లిపూడి సూర్యచంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

## "ప్రతి నీటి చుక్కకు విలువ - 100 రోజుల నీటి సంరక్షణ యజ్ఞానికి శ్రీకారం"

ప్రజా భూమి ప్రతినిధి-నూజివీడు



నూజివీడు పట్టణంలోని పెద్ద చెరువు వద్ద సోమవారం నిర్వహించిన "నీటి భద్రత - సాగునీటి సంఘాలు బాధ్యత" కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి ముఖ్య అతిథిగా హాజరై 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను ప్రారంభించారు. రాష్ట్రంలో భూగర్భ జలాల స్థాయి పెంపు, నీటి వనరుల సంరక్షణ, సాగునీటి వ్యవస్థ బలోపేతం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి నీటి చుక్కను సంరక్షించడం మనందరి బాధ్యత అని, నీటి వృథాను నివారిస్తూ సమర్థ వినియోగం సాధించాలన్నారు. నూజివీడు నియోజకవర్గంలో చెరువులు, కాలువల పునరుద్ధరణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని, పూడికతీత, గట్ల బలోపేతం, మరమ్మతులు వంటి పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఏప్రిల్ 6 నుంచి జూలై 14 వరకు 100 రోజుల పాటు ఈ కార్యక్రమం కొనసాగుతుందని, వివిధ శాఖల సమన్వయంతో పనులు అమలు చేస్తామని పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే పనులు నాణ్యతగా, వేగంగా పూర్తవుతాయని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్నతో పాటు వివిధ శాఖల అధికారులు, సాగునీటి సంఘాల ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## సప్త ప్రదక్షిణాలకు పోటెత్తిన భక్తులు



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పాలకొల్లు పట్టణంలో వేం చేసివున్న శ్రీ క్షీర రామలింగేశ్వర స్వామి దేవస్థానం నందు సోమవారం సాయంత్రం ఐదు గంటల 30 నిమిషాలకు సప్త ప్రదక్షిణాల్లో మాడవీధులలో పాల్గొన్న సుమారు భక్తుల సంఖ్య 300 మంది ప్రదక్షణాలలో పాల్గొన్నారు . తదుపరి ఏడు గంటలకు శ్రీ స్వామివారి ధూప సేవ ఏడు గంటల 30 నిమిషాలకు శ్రీ స్వామివారి పంచహారతుల సేవ ఘనంగా జరిగింది. కార్యనిర్వహణాధికారి ముచ్చర్ల శ్రీనివాసరా వు, చైర్మన్ మీసాల రామచంద్ర రావు పాల్గొన్నారు.

# నీటి సంరక్షణలో ప్రజల భాగస్వామ్యం కీలకం

- లొల్ల లాకుల వద్ద వంద రోజుల యాక్షన్ ప్లాన్‌కు శ్రీకారం
- కలెక్టర్‌తో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు.



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

నీటి భద్రత, సంరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పిలుపునిచ్చారు. సోమవారం లొల్ల లాకుల వద్ద జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్‌తో కలిసి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "నీటి భద్రత - సాగునీటి సంఘాల బాధ్యత" పేరుతో వంద రోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమానికి ముందు కాటన్ దొర విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం లొల్ల లాకుల వద్ద ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ రాష్ట్రాన్ని కరవు రహితంగా మార్చడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్, వ్యవసాయం, పంచాయతీరాజ్, అటవీ, పశుసంవర్ధక శాఖలు సమన్వయంతో పనిచేస్తాయని వెల్లడించారు. వంద రోజుల కార్యాచరణను నాలుగు దశల్లో అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఏప్రిల్ 6-15: పనుల గుర్తింపు, ఏప్రిల్ 16-20: పరిపాలనా అనుమతులు, ఏప్రిల్ 21-జూలై 9: పనుల అమలు, జూలై 10-14: నివేదికల సమర్పణ మొదలైనవి. సాగునీటి సంఘాల సభ్యులు ఈ కార్యక్రమంలో కీలక పాత్ర పోషిస్తారని ఎమ్మెల్యే తెలిపారు. చెరువులు, కాల్వల శుభ్రత, చెక్ డ్యాంల మరమ్మతులు, ఫీడర్ ఛానెల్స్ శుభ్రపరిచే పనులు, పూడిక తొలగింపు వంటి చర్యలు చేపడతామని చెప్పారు. ఈ చర్యల ద్వారా వరద ముప్పు తగ్గడంతో పాటు నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందని, రైతులకు దీర్ఘకాలికంగా మేలు జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## అంకితభావంతో చేసిన సేవలు మరువలేనివి

-ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ రామలింగేశ్వరరావు

ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం



దేవాలయాల అభివృద్ధికి రాంబాబు చేసిన సేవలు అమోఘమైనవని ఆయన సేవలను మర్చిపోలేనివని ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ అమలాపురం డివిజన్ రామలింగేశ్వరరావు కొనియాడారు. యాండ్ర రాంబాబు పదవి విరమణ సందర్భంగా ఏర్పాటుచేసిన అభినందన సన్మాన సభలో ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ రామలింగేశ్వర రావు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. పేరూరు గ్రూప్ టెంపుల్స్ కు రికార్డ్ అసిస్టెంట్ గా 43 ఏళ్ల పాటు పనిచేయడం చిన్న విషయం కాదని అన్నారు. శ్రీముత్యాలమ్మ ,శ్రీ రాజ్య లక్ష్మమ్మ, శ్రీలక్ష్మీనరసింహ స్వామి , శ్రీ సోమేశ్వర స్వామి ల దేవాలయాలకు ఆయన రికార్డు అసిస్టెంట్ గా ఎన్నో సేవలు అందించారన్నారు. అలాగే రాం బాబు పని చేసిన కాలంలో ఉన్నత స్థాయి అధికారుల మనలను పొందుతూ 43 ఏళ్లపాటు సేవలందించడం మామూలు విషయం కాదని ఆయన కొనియాడారు. అనంతరం రాంబాబు మాట్లాడుతూ దేవస్థానం లో పనిచేయడం ఏనాడో చేసుకున్న అదృష్ట మని తాను పనిచేసిన ప్రతి చోట అధికారులు తనకు అన్ని విధాల సహకరించా రని వారికి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవా దాలు తెలిపారు .అనంతరం రాంబాబు దంపతులకు కే కార్తిక, గంగాధర్ , ఎస్ మహేంద్ర , ఆర్ .రామచంద్ర కుమార్ తోపాటు మాజీ ఈవో బొక్కవెంకటేశ్వరావు తదితరులు పాల్గొనీ పూలమాలలు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో రాంబాబు బంధువులు అభిమానులు దేవస్థానం ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు,

# వ్యవసాయమే... మన రాష్ట్రానికి వెన్నెముక

- జగన్ హయాంలో రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు.
- కూటమి ప్రభుత్వ హయంలో ధాన్యం అమ్మిన కొన్ని గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు.
- ఆత్రేయపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు మరియు కలెక్టర్ మహేష్ కుమార్.



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.

రైతే రాజని, వ్యవసాయమే మన వెన్నుముకని, మన రాష్ట్రం వ్యవసాయాధారిత రాష్ట్రమని, వ్యవసాయమే మన బ్రతుకుతెరువని, మన రాష్ట్ర అభివృద్ధి వ్యవసాయం మీద ఆధారపడి ఉందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. ఆత్రేయపురంలో సోమవారం ఆయన జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్, రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్, ఆకుల రామకృష్ణ, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు లక్ష్మీనారాయణ, వాడపల్లి దేవస్థానం పాలకమండలి చైర్మన్ ముదునూరి వెంకటరాజు,పాలూరి సత్యానందం, సివిల్ సప్లై అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, తదితరులతో కలిసి రబీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో తొలి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆత్రేయపురంలో ప్రారంభిస్తున్నామన్నారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యంలో తేమ శాతాన్ని పరీక్షించారు. కొనుగోలు విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 23 లక్షల మెట్రిక్ తనుల ధాన్యం కొనుగోలు చేయడానికి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. 5.40 కోట్ల గోతాలను సిద్ధం చేసిందన్నారు. ధాన్యాన్ని రవాణా చేసేందుకు 17,200 లారీలు సిద్ధం చేసిందన్నారు. గ్రేడ్ ఏ రకం ధాన్యానికి క్వింటాకు రూ.2,389లు, సాధారణ రకం ధాన్యానికి రూ.2,369లు చెల్లిస్తుందన్నారు. జగన్ ప్రభుత్వ హయాంలో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ధాన్యం అమ్ముకుంటే డబ్బులు వస్తాయో, రావో, ఎప్పుడు వస్తాయో తెలియని దౌర్భాగ్య పరిస్థితి, బరకాలు లేని పరిస్థితి, గిట్టుబాటు ధరలు లేని పరిస్థితులు, ఈ కేవైసీ జరగని పరిస్థితులు అప్పుడు ఉండేవన్నారు. అటువంటి పరిస్థితులు సరిదిద్దుకుని నేడు ధాన్యం అమ్ముకున్న కొన్ని గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ అవుతుందన్నారు. రైతులు అమ్ముకున్న ధాన్యానికి ఆరు గంటల్లోనే డబ్బులు ఇస్తున్న ఏకైక ప్రభుత్వం ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలోని కూటమి ప్రభుత్వానిదన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

మంగళవారం 07 ఏప్రిల్ 2026

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించండి

## 12న జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని వాల్ పోస్టర్ విడుదల



ప్రజాభూమి, పుట్లూరు.

పుట్లూరు మండల కేంద్రంలో నీ ఎంపీడీవో ఆఫీస్ వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ, ఏ పి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 10 నుంచి 12వ తేదీ వరకు అనంతపురం నుండి బండ్లపల్లి వరకు పాదయాత్ర 12వ తేదీ బండ్లపల్లి లో భారీ బహిరంగ సభ జయప్రదం చేయాలని, వాల్ పోస్టర్లు రిలీజ్ చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి, సిపిఐ మండల కార్యదర్శి, డి,పెద్దయ్య మాట్లాడుతూ మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి, జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలి, కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం గ్రామీణ పేదల కూలీలకు, చిన్న, సన్నకారు రైతులకు అండగా ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం రద్దు చేసింది. దాన్ని స్థానంలో ఎలాంటి హక్కు లేనటువంటి వి భి జీ రాంజీ, పథకాన్ని ప్రవేశపెట్టింది. గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఇప్పటివరకు హక్కుగా పొందుతున్న ఉపాధిని గ్రామీణ పేదలు కోల్పోయే పరిస్థితులు దాపరించాయి. గతంలో ఏయే గ్రామాలలో పనులు కల్పించాలనే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. అయితే నేడు ఈ అధికారాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్నది. అలాగే గతంలో కేంద్రం 90 శాతం నిధులు కేటాయిస్తుండగా, 10 శాతం మాత్రమే రాష్ట్ర ప్రభుత్వాలు భరించేది. నేడు రాష్ట్ర ప్రభుత్వాలు 40 శాతం ఖర్చులు భరించాల్సి ఉన్నందున అనేక రాష్ట్ర ప్రభుత్వాలు చేతులెత్తే ప్రమాదం ఉన్నది. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేసిన తరువాత వలసలు తగ్గి గ్రామీణ పేదల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడిన విషయాన్ని అందరూ గుర్తుంచుకున్నారు.కానీ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఒక వైపు కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ వారి ఆస్తులు పెంచుతూ, మరోవైపు చట్టాలు మార్చి పేదల కడుపు కొట్టడానికి పూనుకుంటున్నది. చివరకు కమ్యూనిస్టు పార్టీల మద్దతుతో అధికారంలోకి వచ్చిన యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని సైతం తిలోదకాలిస్తున్నారు. ఫలితంగా గ్రామీణ భారతదేశం మరింత కష్టాలకు గురయ్యే పరిస్థితులు నెలకొన్నాయి. కావున జి రామ్ జి చట్టాన్ని రద్దుచేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం యధావిధిగా కొనసాగించాలని దేశంలో మొట్టమొదటిసారిగా ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించిన బండ్లపల్లి గ్రామం వరకు భారత కమ్యూనిస్టు పార్టీ, వ్యవసాయ కార్మిక సంఘం, పాదయాత్ర తలపెట్టడం జరిగినది, ఏప్రిల్ 10న అనంతపురంలోని సమతాగ్రామ్ నుండి ప్రారంభించి 12వ తేదీ వరకు పాదయాత్ర కార్యక్రమంకు కే,రామకృష్ణ మాజీ ఎమ్మెల్యే, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య , సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్ , సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాఫర్ , భారతీయ కేక్ మజ్దూర్ యూనియన్ జాతీయ ప్రధాన కార్యదర్శి, గుల్జార్ సింగ్ గొరియా , జాతీయ కార్యదర్శి వి ఎస్ నిర్మల్ , ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, జల్లి విల్సన్ మాజీ ఎమ్మెల్సీ, అధ్యక్ష కార్యదర్శులు కోటేశ్వరరావు , అవును శేఖర్ , జిల్లా సిపిఐ కార్యదర్శి నారాయణస్వామి , ఇతర పార్టీ నాయకులు పాదయాత్ర పాల్గొంటారు, చివరి రోజు 12వ తేదీ బండ్లపల్లి లో భారీ బహిరంగ సభ జరుగును. ఈ బహిరంగ సభకు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటు సభ్యుడు, డి, రాజా , సిపిఐ జాతీయ నాయకులు, కే, నారాయణ , ఇతర రాజకీయ పార్టీల నాయకులు పాల్గొంటారు.కావున వ్యవసాయ కూలీలు, పేదలు, దళితులు, చేతి వృత్తిదారులు, రైతులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నాం. పాల్గొన్నవారు సహాయ కార్యదర్శి:-రాజు, డి హెచ్ పి స్ మం"అధ్యక్షులు,పెద్దన్న, చేతివృత్తి దారుల సమాఖ్య మం"అధ్యక్షులు,ఓబుళపతి, , ఓబుళరాజు, దేవుడు, నారాయణ, పుట్లూరు నారాయణ, సూరి, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఘన స్వాగతం

## జలధార - నీటి భద్రత - సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు




ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

అనంతపురం జిల్లా, యాడికి మండలంలోని వేములపాడు వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు సోమవారం ఉదయం చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఘన స్వాగతం లభించింది. రాష్ట్ర ముఖ్యమంత్రికి రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ప్రభుత్వ విప్ రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, హిందూపురం ఎంపీ బికే. పార్థసారథి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు జేసీ.అస్మిత్ రెడ్డి, గుమ్మనూరు జయరాం, పరిటాల సునీత, అమిలినేని సురేంద్రబాబు, పల్లె సింధురారెడ్డి, బండారు శ్రావణిశ్రీ, ఎంఎస్.రాజు, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి.ప్రభాకర్ రెడ్డి, ఎడిసిసి బ్యాంకు చైర్మన్ ఎం.కేశవరెడ్డి, అహుడా చైర్మన్ టిసి.వరుణ్, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు ఘన స్వాగతం పలికారు.జలధార– నీటి భద్రత – సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నీరు మనందరికీ సర్వస్వం... దానిని సంరక్షించుకోడానికే వంద రోజుల యాక్షన్ ప్లాన్ చేపట్టాం. రాష్ట్ర వ్యాప్తంగా నీటి భద్రత కోసమే పనిచేస్తున్నాం. పరిగెత్తే నీటిని నీటిని నిల్వ చేయాలి, జలాశయాలు నింపేందుకు ప్రయత్నించాలి. ఇంకుడు గుంతలు, చెక్ డ్యామ్ లు, తుంపర సేద్యం, సూక్ష్మసేద్యం లాంటి అనేక ప్రయత్నాలు చేసి ముందుకు వెళ్లాం. పంటకుంటలు, కాలువలు, చెరువుల్లో మట్టి తీసి పొలాల్లో వేశాం. ఎన్టీఆర్ జలసిరి ద్వారా ట్రెంచ్ లు, నీరు చెట్టు, నీరు మీరు, నీరు ప్రగతి లాంటి అనేక కార్యక్రమాలు చేపట్టాం.



నీటి భద్రతా కార్యక్రమంలో రైతులు, సాగునీటి సంఘాల లాంటి భాగస్వాములతో ఈ తరహా కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నా. అనంతపురం లాంటి ప్రాంతాల్లో కొన్ని ఏళ్లపాటు నీరే లేదు. నష్ట పోతున్న రైతులను ఆదుకోడానికి ఇన్ పుట్ సబ్సిడీ ఇచ్చింది కూడా టీడీపీనే, అనంతపురం జిల్లాలో నీటిని సద్వినియోగం చేసుకోవాలని డ్రిప్ ఇరిగేషన్ కార్యక్రమం తీసుకువచ్చాం. 90 శాతం మేర సబ్సిడీ తో డ్రిప్ ఇరిగేషన్ పరికరాలను ఇచ్చింది కూడా గతంలో మేమే. మైక్రో ఇరిగేషన్ పై గతంలో ఇచ్చిన నివేదికే ప్రామాణికంగా మారి దేశంలో అంతా వినియోగించే పరిస్థితి వచ్చింది. ప్రస్తుతం మైక్రో ఇరిగేషన్ లో రూ.1,031 కోట్లు వ్యయం చేస్తూ దేశంలో నెంబర్ వన్ గా ఉన్నాం. డ్రిప్ ఇరిగేషన్ వల్లే రాయలసీమ హార్టికల్చర్ హబ్ గా మారింది. హార్చికల్చర్‌లో దేశంలో అగ్రస్థానంలో ఉన్నాం. పూర్వోదయ స్కీమ్ ద్వారా కేంద్రం నుంచి రూ.30 వేల కోట్లు, ప్రైవేటు ద్వారా మరో రూ.70 వేల కోట్లతో అభివృద్ధి చేస్తాం. గడచిన 21 నెలల్లో నీటి భద్రతా పరంగా చాలా మార్పులు వచ్చాయి. చెరువులు పెద్ద ఎత్తున నింపగలిగాం. జల సంరక్షణా చర్యల కారణంగా భూగర్భజలాలను 1.92 మీటర్ల మేర అదనంగా పెంచగలిగాం. ఇక మనకు ఒక్కటే రాజధాని నగరం. పార్లమెంటులో 50 పార్టీలు ఉంటే అందులో వైసీపీ మినహా 49 పార్టీలు అమరావతికి మద్దతు పలికారు. ఒక్క దిక్కుమాలిన వైసీపీ మాత్రమే రాష్ట్రానికి ద్రోహం చేసింది. పిచ్చి ముదిరి మావిగన్ అంటూ పేరు పెట్టారు. అమరావతి అని పలకడానికి కూడా ఇష్టం లేని వ్యక్తులు మావిగన్ అంటున్నారు. అమరావతి పనులు వేగంగా జరుగుతుంటే.. చూసి సహించలేక ఫ్రస్టేషన్ తో అవినీతి జరిగిందని అంటున్నారు. 2047 నాటికి ఏపీని అగ్రస్థానంలోకి తీసుకెళ్లే బాధ్యత తీసుకున్నాం. దీనికి ప్రణాళికలు కూడా సిద్ధం చేశాం. ఉత్తరాంధ్ర నుంచి పశ్చిమ గోదావరి వరకూ విశాఖ, ప్రకాశం– నెల్లూరు వరకూ అమరావతి, తిరుపతి కేంద్రంగా రాయలసీమ ప్రాంతాల్లో అభివృద్ధి రీజియన్లుగా తయారవుతాయి. గత పాలకులు రాష్ట్రంపై పగపట్టారు. హంద్రీనీవా ద్వారా చిట్టచివరి భూములకు కూడా నీరు తీసుకెళ్లాం. రాష్ట్రానికి పెట్టుబడులు, ఉద్యోగాలు వస్తుంటే ఓర్వలేకపోతున్నారు. ప్రతీ జిల్లాను అభివృద్ధి చేస్తున్నాం. ఆడబిడ్డల జోలికి వస్తే వారికి అదే చివరి రోజు అవుతుంది. ప్రజల ఆస్తులను కాపాడే బాధ్యత ప్రభుత్వానిదే. దేవాలయాలపై దాడులు చేసి తిరిగి ఎదురు దాడి చేస్తున్నారు. తిరుమలలో శ్రీవారి ప్రసాదం నాణ్యతను దెబ్బతీశారు. కల్తీ నెయ్యితో ఘోర అపచారం చేశారు. జలధారతో ప్రతీ ఎకరానికీ జలహారతి ఇచ్చేలా మనం అంతా కలిసి కార్యాచరణ చేపడదాం అని అన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడు తూ, దేశంలోనే అత్యల్ప వర్షపాతం నమోదయ్యే జిల్లాల్లో రెండో స్థానంలో ఉన్న అనంతపురం జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి సస్యశ్యామలం చేయాలన్నది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పమని అన్నారు.



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 100 రోజుల జలధార కార్యక్రమం ద్వారా సాగునీటి సంఘాలను బలోపేతం చేయడంతో పాటు భూగర్భ జలాలను పెంచడంలో ఈ కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. అలాగే అనంతపురం జిల్లాను హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేయడంలో ముఖ్యమంత్రి విశేష కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా లక్ష టన్నుల అరటిని ఇరాన్ దేశానికి ఎగుమతి చేయడం జిల్లాకు గర్వకారణమని తెలిపారు. రాజధాని అమరావతి కోసం రైతులు చేసిన త్యాగాలను గుర్తుచేస్తూ, పార్లమెంటులో రాజధాని బిల్లు ఆమోదం పొందడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. అనంతపురం జిల్లా అభివృద్ధి పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చూపిస్తున్న ప్రత్యేక శ్రద్ధకు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి దృష్ట్యా కొన్ని ముఖ్యమైన విన్నపాలను కూడా ఎంపీ రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారు. హంద్రీ--నీవా సుజల స్రవంతి కాలువలను గుంతకల్లు, తాడిపత్రి, శింగనమల ప్రాంతాలకు విస్తరించి సాగునీటి సౌకర్యం కల్పించాలని కోరారు. కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్న రోగుల కోసం తాడిపత్రి, గుంతకల్లు పట్టణాలలో డయాలసిస్ సెంటర్లను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అరటి పంట ఎగుమతులను ప్రోత్సహించే విధంగా తాడిపత్రి ప్రాంతంలో కోల్డ్ స్టోరేజ్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని కోరారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా నష్టపోయిన ఉద్యానవన రైతుల రుణాలపై వడ్డీ మాఫీ చేసి వారిని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా మన్ కీ బాత్ కార్యక్రమంలో అనంతపురం రైతుల శ్రమను ప్రశంసించడం జిల్లా ప్రజలకు గర్వకారణమని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని తెలిపారు.

# హిందూ,ముస్లింల ఐక్యతతోనే దేశాభివృద్ధి -కల్లూరు సర్వమత సమ్మేళనంలో సూఫీ సాధువులు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూ, ముస్లింలు ఐక్యంగా ఉండటం వల్లే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని సాధువులు పేర్కొన్నారు. హిందూపురం సమీపంలోని కల్లూరు హజరత్ సయ్యద్ మహమ్మద్ యుసుపుల్లా షా కమాల్బాషా ఖాద్రీ సద్గురువు దివ్య సమాధి వద్ద సర్వమత సమ్మేళనం ఆధ్యాత్మిక గురువుల ఐక్యతా సమ్మేళనం ఘనంగా జరిగింది. హజరత్ రఫీవుల్లా షా కమల్ పోషాఖాద్రి గురువు దర్గా పీఠాధిపతి, ఆధ్వర్యంలో ఉత్సవాలను నిర్వహించారు. ప్రతి సంవత్సరం తరహాలో కుల మతాలకు అతీతంగా హిందూ, ముస్లిశీ సోదరులు సంయుక్తంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహేశ్వరానంద స్వామీజీ హిందూ, ముస్లిం ల ఐక్యత, శ్రీపాదపాదరేణు (బూడిదగడ్డపల్లి)అశ్వర్థ నారాయణ స్వామి సమాజంలోని రుగ్మతలు, ఉమర్ అలీషా ఆధాత్మిక పీఠం, పీఠాపురం, హృదయాల కల్మషాలను తొలగించడం, రియాజ్ వుద్దీన్ షా రఫాయి గురువు, బీజాపూర్, హిందూ, ముస్లిం సంప్రదాయాల సారూప్యతపై ప్రసంగించారు. అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు ఉమర్ ఫారూఖ్ ఖాన్ మాట్లాడుతూ, జాతీయ సమైక్యత దేశ సుస్థిరత దేశ అభివృద్ధి తోనే భారత దేశం అగ్ర రాజ్యాలకు దీటుగా అఖండ భారత్ గా నిలబడాలంటే హిందూ, ముస్లిం ల ఐక్యత తోనే సాధ్యమన్నారు. హిందూ, ముస్లిమ్ సిఖ్ ఇసాయీ ఆపస్ మే భాయీ భాయీ హిందూ ముస్లిం ల ఐక్యత వర్ధిల్లాలి అని నినదించారు. హిందూపురం వన్ టౌన్ సిఐ రాజగోపాల్ నాయుడు సమాజంలో మతం పాత్రపై, ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య, మాజీ ఎమ్మెల్వే అబ్దుల్ ఘనీ, రోచస్మాన్, చేనేత కార్మిక నాయకులు ఏసీ నాగరాజు, దౌలా సాహెబ్, ఆల్ ఇండియా నందమూరి బాలకృష్ణ ఫ్యాన్స్ అధ్యక్షులు నంబూరి సతీష్, సింగిల్ విండో అధ్యక్షులు లేపాక్షి నరసింహులు, ఎస్సీ కార్పొరేషన్ సభ్యురాలు రామాంజినమ్మ, హిందూ ముస్లిం సూఫీ సాధువులు శాంతి సందేశాన్ని వినిపించారు. ఈ కార్యక్రమంలో హిందూ, ముస్లింల మత పెద్దలు పాల్గొన్నారు.



# డ్రగ్స్ మహమ్మారిపై యుద్ధానికి శ్రీకారం

## -- సైకిల్ యాత్ర, వీడియో సమావేశాలతో

## యువతలో విస్తృత అవగాహన




ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ

డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై యువతలో అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. తిరుపతి నుండి విశాఖపట్నం వరకు నిర్వహిస్తున్న సైకిల్ యాత్ర ద్వారా మత్తు పదార్థాల వ్యతిరేక సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళుతున్నారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా పోలీసు అధికారి, జిల్లా కలెక్టర్, ఉప పోలీసు మహానిరీక్షకులు పాల్గొని డ్రగ్స్ ప్రమాదాలపై స్పష్టమైన సూచనలు చేశారు. యువత తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో బి.ఎన్. కండ్రిగ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కే. రమణయ్య ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక ఎస్సై హరిప్రసాద్, మండల విద్యాశాఖ అధికారి రవీంద్రనాథ్ పాల్గొని విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను వివరించారు. డ్రగ్స్ నిర్మూలనలో సమాజంలోని ప్రతి వర్గం భాగస్వామ్యం కావాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉపాధి హామీ చట్ట పరిరక్షణకు పాదయాత్ర

## -జయప్రదం చేయాలని సీపీఐ పిలుపు

## -గోడ పత్రికల విడుదల



ప్రజాభూమి, హిందూపురం టౌన్

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న పాదయాత్రను విజయవంతం చేయాలని సీపీఐ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు హిందూపురం పట్టణంలోని టీటీడీ కళ్యాణ మండపంలో సీపీఐ, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పాదయాత్ర పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా సీపీఐ హిందూపురం కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ, ఈ నెల 10 నుంచి 12వ తేదీ వరకు అనంతపురం నుండి బండ్లపల్లి వరకు పాదయాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పాదయాత్రలో సీపీఐ జాతీయ కార్యదర్శి కే. రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్యతో పాటు రాష్ట్ర ప్రజా సంఘాల నాయకులు పాల్గొననున్నారని చెప్పారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని, వివిజి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ పాదయాత్ర చేపడుతున్నట్లు వివరించారు. ఏప్రిల్ 12న జరిగే ముగింపు బహిరంగ సభకు సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, జాతీయ నాయకులు పల్లా వెంకటరెడ్డి, రాజా తదితర ముఖ్య నేతలు హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో వామపక్ష నాయకులతో పాటు ప్రజా సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సహాయ కార్యదర్శి మారుతీ రెడ్డి, కార్యవర్గ సభ్యులు సమీవుల్లా, కమల్ భాష, చాంద్ బాషా, శ్రీనివాసులు, నౌషాద్, అన్సార్, ప్రసాద్, వి. నాగేంద్ర, ఆర్. నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్టీయూ ఆడిటోరియంలో జరుగుతున్న 15వ స్నాతకోత్సవ వేడుకలలో రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం అనంతపురం లోని జేఎన్టీయూ ఎన్టీఆర్ ఆడిటోరియంలో సోమవారం జరుగుతున్న 15వ స్నాతకోత్సవ వేడుకలలో రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ పాల్గొన్నారు. స్నాతకోత్సవం వేడుకల్లో పాల్గొని తిరిగి అమరావతికి బయలుదేరిన రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్. పుట్టపర్తికి బయలుదేరిన రాష్ట్ర గవర్నర్ స్థానిక జేఎన్టీయూ అనంతపురంలో 15 వ స్నాతకోత్సవ వేడుకలు ముగిసిన అనంతరం మధ్యాహ్నం 2.30 గంటలకు జేఎన్టీయూ గెస్ట్ హౌస్ నుండి రోడ్డు మార్గాన బయలుదేరిన రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్. ఈ సందర్భంగా సాదరంగా వీడ్కోలు పలికిన జిల్లా జాయింట్ కలెక్టర్ సి .విష్ణు చరణ్, హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ ప్రొఫెసర్ మధు మూర్తి, వై స్ ఛాన్సలర్ సుదర్శన్ రావు, రిజిస్ట్రారర్ కృష్ణయ్య, డైరెక్టర్ ఆఫ్ ఎవల్యూషన్ డా. నాగప్రసాద్ నాయుడు తదితరులు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి ఎస్పీ సతీష్ కుమార్ ,చిత్తూరు ఏఎస్పీదేవదాస్, అనంతపురం డి ఎస్ పి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# భూమి చూపించి న్యాయం చేయండి

## -ప్రజా సమస్యల పరిష్కార వేదికలో రైతు వినతి



ప్రజాభూమి, హిందూపురం టౌన్

తమ పిత్రార్జితం ఆస్తిలో తన వాటా సర్వే చేయించి హద్దులు నిర్ణయించాలని ఓ రైతు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఇందుకు సంబంధించి హిందూపురం మండలం చౌళూరు గ్రామపంచాయతీ సి.రామచంద్రపురం గ్రామానికి చెందిన రైతు బోయ లక్ష్మీనారాయణ తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. నాకు సంబంధించి మా పిత్రార్జితం ఆస్తి మొత్తం 2.38 ఎకరాలలో గత 1992వ సంవత్సరంలో ప్రభుత్వ ఇళ్ల నిర్మాణం కోసం మా వద్ద అప్పటి ప్రభుత్వం 60 సెంట్లు కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. సర్వే నెంబర్.127 /1సి లో 89 సెంట్లు మా అనుభవంలో ఉండగా మిగిలిన 89 సెంట్లు 127 /1ఎ లో ఉన్నట్లు తెలిపారు. ఈ భూమిని సర్వే చేసి హద్దులు నిర్ణయించాలని దాదాపు మూడు సంవత్సరాలుగా కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదని వాపోయారు. పలుమార్లు సర్వే కోసం చలానాలు చెల్లించి సర్వే చేసి ఇవ్వాలని కోరినప్పటికీ కూడా స్పందన లేకపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. కనీసం కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ సర్వే కార్యక్రమంలోనైనా తనకు న్యాయం చేయాలని గత మూడు నెలలుగా కార్యాలయం చుట్టూ తిరుగుతున్నప్పటికీ కరుణించేవారు ఎవరూ లేకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా అధికారులు తగు చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కార్మిక నాయకులు రవికుమార్ తో కలిసి బోయ లక్ష్మీనారాయణ కోరారు.

# చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయం

ప్రజాభూమి, హిందూపురం టౌన్




వేసవిని దృష్టిలో ఉంచుకొని ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని వక్తలు పేర్కొన్నారు. సోమవారం సద్గురు యోగి నారాయణ సేవా సమితి ఆధ్వర్యంలో హిందూపురం పట్టణంలోని పలు ప్రాంతాల్లో చలివేంద్రాలను అధికారులు, వ్యాపారవేత్తలు ప్రారంభించారు. విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద డిఈ చంద్ర నాయక్ ప్రారంభిచగా గాంధీ సర్కిల్ వద్ద ఓంకార్ బట్టల షోరూం యజమాని ఓం ప్రకాష్ ప్రారంభించారు. అలాగే పెరిగి రహదారిలో విఘ్నేశ్వర ట్రేడర్స్ వృద్ధి ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని వ్యాపారవేత్త విశ్వనాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజల దాహార్తి తీర్చేందుకు సద్గురు యోగి నారాయణ సేవా సమితి ముందుకు రావడం పట్ల అవకాశాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు కృష్ణమూర్తి, నాగన్న, విష్ణు సాయి, శ్రీనివాసులు, సద్గురు యోగి నారాయణ సేవా సమితి అధ్యక్షులు రవిశంకర్, గోకుల్, అయ్యప్ప చాట్ శబరి, ఎస్సార్ మహేష్ కుమార్, రాజ్యలక్ష్మి మోహన్, మెకానిక్ బసవరాజు, వెంకట రామప్ప, మణి, రఘు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

మంగళవారం 07 ఏప్రిల్ 2026

## తారు రోడ్డు ఏర్పాటు చేయాలని ఎగువగూలూరు దళితులు ఒంటి కాళ్లతో నిరసన ......

ప్రజా భూమి ప్రతినిధి: పుత్తూరు



పుత్తూరు మండలం తడుకు పంచాయతీ ఎగువగూలూరు దళితులు ఒంటి కాళ్ళతో రోడ్డు మీద నిరసన తెలియజేయాదమైనది. ఈ సందర్భంగా దళిత గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వై నందయ్య మాట్లాడుతూ,తడుకు – సిరుగురాజుపాలెం రింగు రోడ్డు 5కి.మీ కలదు. రోడ్డు కంకర రాళ్లు తేలిపోయి గుంతలు గుంతలుగా ఏర్పడడంతో ప్రజలు,వృద్ధులు, వికలాంగులు,గర్భవతులు, విద్యార్థులు ఈ మార్గంలో వెళ్లాలంటేనే నరక యాతన పడుతున్నారు. అలాగే అత్యవసర వాహనాలు రావాలంటే కూడా చాలా ఇబ్బందిగా తయారుఅయినది. రాత్రి వేళలో వెళ్లాలంటే ప్రజలకి ప్రమాదాలు జరుగుతున్నది. ఈ విషయంగా అనేకసార్లు అధికారులకు అర్జీలు కూడా ఇవ్వడమైనది. రాష్ట్ర లిముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లి గ్రామీణ రోడ్లకు లక్షలు,కోట్లు మంజూరు చేస్తున్నాము అని చెబుతున్న క్షేత్ర స్థాయిలో పట్టించుకోవడం లేదు. ఈ రోడ్డు విషయంగా జిల్లా పంచాయతీ రాజ్ అధికారులు 2025 ఏప్రిల్ 6 నుండి 2026 ఏప్రిల్ 6 వరకు రెండు నెలలో రోడ్డు ఏర్పాటు చేస్తాం అని కాల యాపన చేస్తున్నారు. కానీ ఏ మాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు. ఇకనైనా తిరుపతి జిల్లా కలెక్టర్ డా ఎస్.వెంకటేశ్వర్లు నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ఈ రింగు రోడ్డు విషయంగా స్పందించి, ప్రజలకి రోడ్డు సౌకర్యం కలిగించి రాక పోకలకు ఏర్పాటు చేస్తారని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో దళితులు కె.కాతవరాయన్, కె.నాగూర్, వి.నాగార్జున, ఏ.రామయ్య, టి.గిరిబాబు, బాలగురప్ప, పి.చెంగలరాయులు తది తరులు పాల్గొన్నారు.

## ఏఐటీయుసి రాష్ట్ర 18వ మహాసభలను జయప్రదం చేయండి

### ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి తొండు మల్లికార్జున్ పిలుపు

ప్రజా భూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్



ఏప్రిల్ 26 నుండి 29వ తేదీ వరకు నాలుగు రోజులపాటు తిరుపతిలో జరిగేటువంటి ఏఐటి యుసి మహాసభను జయప్రదం చేయాలని బియ్య గోడౌన్ లో కార్యకర్తలతో కలిసి కరపత్రాలు విడుదల చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సిపిఐ పార్టీనియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య,ఏఐటియుసి ఆఫీస్ బేరర్ మురళి పాల్గొని మాట్లాడుతూ భారతదేశంలో ఏర్పాటైన మొట్టమొదటి కార్మిక సంఘం ఆలిండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ)ఈ సంఘం ఏర్పడి 106 వ సంవత్సరం జరుగుతుంది అని కార్మికుల హక్కుల సాధనలో చట్టాల రూపకల్పనలో కార్మికులకు రక్షణ కల్పించడంలో కనీస వేతనాలు సాధన 8 గంటల పని విధానం అమలు పరచడం లో కార్మికులకు అండగా ఉద్యోగ భద్రత కోసం అలుపెరగని పోరాటం చేస్తున్నటువంవి ఏఐటీయూసీ పోరాటపలిమేనని తెలిపారు 26వ తేదీ తిరుపతిలో జరుగుతున్నటువంటి భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున కార్మికులు కర్షకులు పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా కోరారు ఈ కార్యక్రమంలో సీతారాంపేట బాలాజీ,మోహన్ ,దేవేంద్ర, రమేష్ తదితరులు పాల్గొన్నారు

## అమెరికా నాసా స్పేస్ కాంటెస్ట్ లో విజేతగా శ్రీ చైతన్య

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్

పట్టణంలోని శ్రీరామ్ నగర్ కాలనీ శ్రీచైతన్య విద్యార్థులు అమెరికా ఎన్ ఎస్ ఎస్ (నాసా స్పేస్ సెటిల్మెంట్) ప్రతిష్టాత్మకమైన



నందు తమ ప్రతిభను చాటి ఘన విజయాన్ని సాధించారు. కాన్సంట్ 2026ఈ అద్భుతమైన విజయంతో ప్రపంచ స్థాయిలో శ్రీచైతన్య విద్యార్థులు తమ మేధస్సును,కృషి,పట్టుదలను చాటిచెప్పారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఎ.రూపాదేవి మాట్లాడుతూ మా విద్యార్థులు చేసినటువంటి ఎంపీరియా–ఇన్(స్పేస్ హోటల్) ప్రాజెక్టు వరల్డ్ మెరిట్ ప్రైజ్ వరల్డ్ మెరిట్ ప్రైస్ సాధించడం మా పాఠశాలకు గర్వించదగ్గ విషయం అని తెలిపారు. ఈ పోటీలలో 31 దేశాలు పాల్గొనగా 134 విన్నింగ్ ప్రాజెక్టుల్లో 80 అవార్డులు భారత్ చేజిక్కించుకోగా అందులో 57 అవార్డులు శ్రీచైతన్య విద్యాసంస్థల విద్యార్థులవే కావడం చాలా గొప్ప విషయం అని కొనియాడారు. ఎజిఏం సురేష్ మాట్లాడుతూ అంతర్జాతీయ పోటీలలో తమ విద్యాసంస్థలు సాధించిన విజయాలు దేశానికి గర్వకారణంగా నిలవడం ఎంతో ఆనందంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీన్ త్రివేణి,ఇన్చార్జులు శ్రీహరి, వంశీ,నాసా ఇంచార్జ్ కవిత,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతిలో బీజేపీ 46వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహణ

### - సేవా కార్యక్రమాలతో కార్యకర్తల ఉత్సాహం.

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.



భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవాన్ని తిరుపతి జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి జల్లి మధుసూదన్ పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పార్టీ స్థాపకులకు నివాళులర్పించి, బీజేపీ సిద్ధాంతాలు, దేశాభివృద్ధిలో పార్టీ పాత్రపై నాయకులు ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, దేశ అభివృద్ధి, సామాజిక



సమానత్వం, ప్రజల సంక్షేమం కోసం బీజేపీ కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు ప్రజలకు నేరుగా లబ్ధి చేకూ రుస్తున్నాయని అన్నారు. జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ మాట్లాడుతూ, పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని, గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత విస్తరించేందుకు కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో పార్టీకి మరింత ప్రజాదరణ పెరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కార్యకర్తలు సంబరాలు నిర్వహించడంతో పాటు, పేదలకు అన్నదానం, రక్తదానం వంటి సేవా కార్యక్రమాలు కూడా చేపట్టారు. పార్టీ పట్ల తమ అంకితభావాన్ని చాటుతూ నినాదాలతో కార్యాలయం పరిసరాలు మార్మోగించాయి. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ - గంజాయికి వ్యతిరేకంగా జిల్లా పోలీస్ శాఖ ఈగల్ టీం సమన్వయంతో యువతకు అవగాహన సదస్సు

- దండి మార్చి 2.0 డ్రగ్ ఫ్రీ ఆంధ్రప్రదేశ్ మిషన్ లో భాగంగా సైకిల్ యాత్రను ప్రారంభించిన జిల్లా కలెక్టర్, ఎస్పీలు
- మన సమాజం మీద మాదక ద్రవ్యాల ప్రభావం ఎక్కువగా ఉంటుంది
- మాదకద్రవ్యాల ప్రభావం తో చాలా దేశాలు చిన్నాభిన్నం అయ్యాయి
- డ్రగ్స్ వద్దు బ్రో అంటూ పిలుపునిచ్చిన రాష్ట్ర ప్రభుత్వం : జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్
- మాదక ద్రవ్యాల వాడకం నిర్మూలన భాధ్యత పోలీస్ లతో పాటు యువతపై కూడా ఉంది :జిల్లా ఎస్ పి ఎల్. సుబ్బారాయుడు

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.





మాదకద్రవ్యాల ప్రభావంతో చాలా దేశాలు చిన్నాభిన్నం అయ్యాయని, యువత మత్తుకు బానిసలు కాకూడదని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. సోమవారం ఎస్.వి యూనివర్సిటీ ఆడిటోరియంలో దండి మార్చ్ 2.0 -- మాదకద్రవ్య రహిత ఆంధ్రప్రదేశ్ మిషన్ లో భాగంగా జిల్లా పోలీస్ శాఖ ఈగల్ టీం సమన్వయంతో అవగాహన సదస్సు నిర్వహించి తిరుపతి నుండి విశాఖపట్నం వరకు చేపట్టదలచిన సైకిల్ యాత్రను జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పి ఎల్.సుబ్బారాయుడు, జెసి ఆర్.గోవిందరావు, అడ్మిన్ ఎస్పి ఈగల్ సంస్థ కె. నగేష్ బాబులతో కలసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ అవగాహన సదస్సుకు వర్చువల్ విధానంలో ఈగల్ ఐజి ఏకే రవికృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్. మాట్లాడుతూ మన సమాజం పై మాదక ద్రవ్యాల ప్రభావం ఎక్కువగా ఉంటుందనన్నారు. మాదకద్రవ్యాల ప్రభావంతో చాలా దేశాలు చిన్నాభిన్నం అయిపోయాయన్నారు. అటువంటి పరిస్థితి రాకూడదని మన దేశంలోని రాష్ట్ర ప్రభుత్వాలు మాదక ద్రవ్యాల వినియోగం పై కఠిన చర్యలు చేపడుతున్నాయన్నారు. యువత మత్తుకు బానిసలు కాకూడదని, మాదక ద్రవ్యాల సరఫరా, వినియోగం ద్వారా ఆరోగ్య రీత్యా, చట్టరీత్యా ఎదురయ్యే సమస్యల పై యువతకు పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నదన్నారు. మన రాష్ట్రంలో దండకారణ్యాల పరిధిలో ఉన్న ప్రాంతాలలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యల కారణంగా చాలా వరకు గంజాయి సాగు తగ్గిపోయిందన్నారు. ప్రభుత్వం చాలా కఠినంగా ఉండి ఒక 'ఈగల్' టీమ్‌ను ఏర్పాటు చేసి, సీనియర్ ఐపిఎస్ అధికారుల ఆధ్వర్యం లో చర్యలు చేపట్టిందన్నారు. జిల్లా ఎస్పి మాట్లాడుతూ జిల్లాలో డ్రగ్స్ మరియు గంజాయి వినియోగాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. విద్యార్థులు సమాజ భవిష్యత్తని వారు సరైన మార్గంలో నడిస్తేనే దేశ అభివృద్ధి సాధ్యమని తెలిపారు. ప్రస్తుతం యువతలో కొంతమంది డ్రగ్స్ మరియు గంజాయి వంటి మాదక ద్రవ్యాలకు బానిసలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్ వినియోగం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. ఇటువంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అవసరమైతే పీడీ యాక్ట్ .కూడా అమలు చేస్తామని తెలిపారు. డ్రగ్స్ నిర్మూలన ప్రతి గ్రామం, ప్రతి వార్డు, ప్రతి పాఠశాల మరియు ప్రతి కుటుంబం నుండి ప్రారంభం కావాలని సూచించారు. ఎక్కడైనా డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం తెలిసిన





వెంటనే 1972 టోల్ ఫ్రీ నంబర్‌కు లేదా జిల్లా పోలీస్ వాట్సాప్ గ్రూప్‌కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. డ్రగ్స్ నిర్మూలన పోలీసులకే పరిమితం కాకుండా ప్రతి విద్యార్థి ఒక బాధ్యతాయుత పౌరుడిగా వ్యవహరించాలని, సమాజంలో ఉన్న ఈ రుగ్మతను నిర్మూలించేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు. గంజాయి అమ్మకం, సరఫరా లేదా వినియోగం అన్నీ నేరాలేనని స్పష్టం చేశారు. ఈ సందేశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు మీడియా ప్రతినిధులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు ఈ అవగాహనను తమ కుటుంబ సభ్యులు, స్నేహితులతో పంచుకోవాలని సూచించారు. ఈగల్ ఎస్పి మాట్లాడుతూ జిల్లాలో డ్రగ్స్ మరియు గంజాయి వినియోగాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సదస్సులో దాదాపు 1,15,000 మంది విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా పాల్గొన్నారన్నారు. విద్యార్థులు సమాజ భవిష్యత్తు అని పేర్కొంటూ, వారు సరైన మార్గంలో నడిస్తేనే దేశ అభివృద్ధి సాధ్యమని తెలిపారు. ప్రస్తుతం యువతలో కొంతమంది డ్రగ్స్ మరియు గంజాయి వంటి మాదక ద్రవ్యాలకు బానిసలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఆర్డిఓ రామ్మోహన్, ఎస్.వి యూనివర్సిటీ విసి నరసింగారావు, శ్రీ పద్మావతి యూనివర్సిటీ విసి వి.ఉమ, ఎస్వీ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొ. భూపతి నాయుడు, అడిషనల్ ఎస్పీ రవిమనోహరాచారి, కలాం వైబ్రెంట్స్ వ్యవస్థాపకుడు దండి విజయ్ కలాం, సిబ్బంది, విద్యార్థులు, ప్రొఫెసర్లు, తదితరులు పాల్గొన్నారు.

## వరదయ్యపాలెం మండల అధ్యక్షుడు కే,దిలీప్ రాయల్ నాయకత్వంలో కార్యకర్తలు కూటమి నేతల జనసందోహం నడుమ ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి వరదయ్యపాలెం



ప్రపంచంలోనే భారతదేశాన్ని నెంబర్ వన్ స్థానంలో నిలిపిన ఘనత బీజేపిదే వరదయ్యపాలెంలో బీజేపి 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పార్టీ అధ్యక్షుడు కే,డిల్లీ ప్రకాష్ (దిలీప్ రాయల్) ఆధ్వర్యంలో కనీ వినీ ఎరుగని రీతిలో అంగరంగ వైభవంగా జరిగింది. బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు కూటమి నాయకులు జనసందోహం నడుమ ఎన్నడూ లేనివిధంగా ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగ చేపట్టారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. పేదలకు అన్నదానం స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు దిలీప్ రాయల్ మాట్లాడుతూ అద్వానీ వాజ్ పాయ్, మోడీ వంటి మహా నేతల నాయకత్వంలో దేశాన్ని ప్రపంచంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలిపిన ఘనత బీజేపికే దక్కిందని అన్నారు. దేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తూ పేదల సంక్షేమం అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత బీజేపిదే అన్నారు, ఈ సందర్భానికి విచ్చేసిన వరదయ్యపాలెం మండలం సింగల్ విండో చైర్మన్ ఆణిముత్యం నందకిషోర్ రెడ్డి, మాట్లాడుతూ కూటమి పార్టీ 15 ఏళ్ల పాటు విజయం దూసుకుపోయి అందరూ ఇప్పుడు కలిసిమెలిసిగా ఉండాలని తెలియజేశారు, జనసేన పార్టీ, చిత్తూరు తిరుపతి, ఉమ్మడి కార్యదర్శి, తడ శ్రీనివాసులు, మాట్లాడుతూ డబల్ ఇంజన్ సర్కార్ రాష్ట్ర , ప్రధానమంత్రి మోడీ , ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, నాయకత్వంలో, అభివృద్ధి పదంలో దూసుకుపోతుందని తెలిపారు, మాజీ పార్టీ మండల అధ్యక్షులు , పురుషోత్తం మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ బలోపేతానికి అన్ని విధాలుగా కృషి చేస్తానని తెలిపారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీలు కలిసికట్టుగా పనిచేసే విజయం వైపు ముందుకు సాగాలని తెలిపారు, కార్యక్రమంలో ,బిజెపి నాయకులు సుబ్బరతమ్మ , ఎం జె కుమార్, మాజీ అధ్యక్షుడు పురుషోత్తం, డివిఎంసి, నెంబర్ గుత్తి త్యాగరాజు, తీ,మురళీ ఓబీసీ మోర్చా డిస్టిక్ కార్యదర్శి , ఓబిసి మోర్చా కమ్యూనిటీ అధ్యక్షులు వాసు రెడ్డి, మాజీ ఉపాధ్యక్షులు, బోర్ర ప్రసాద్, యువ మోర్చా అధ్యక్షులు కల్లూరిమల్లికార్జున్ ,జనరల్ సెక్రెటరీ వేలూరు సూర్యనారాయణ, ఓ బి సి మోర్చా అధ్యక్షులు శ్రీనివాసులు,కిసాన్ మోర్చా అధ్యక్షులు, వాటం బెడ్ అంకయ్య, వైస్ ప్రెసిడెంట్ లు గోపి, సుబ్రహ్మణ్యం, లోకేష్, కార్యదర్శి, ముని బాబు, మోహన్ శెట్టి, పురుషోత్తం, నాగేంద్ర, తెలుగుదేశం పార్టీ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మంది రమణయ్య, నాయకులు, తొండ కోటి, గోవర్ధన్, మహిళా అధ్యక్షురాలు, మునుభూషణమ్మ , జనసేన నాయకులు పసుపులేటి విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

## అసాంఘిక కార్యకలాపాలపై కట్టుదిట్టమైన చర్యలు

### - విజిబుల్ పోలీసింగ్ ద్వారా క్షేత్రస్థాయి పర్యవేక్షణ - డ్రోన్ కెమెరాల ద్వారా నిఘా తక్షణ చర్యలు.

### - తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ అధికారులు విస్తృతంగా విజిబుల్ పోలీసింగ్



ప్రజాభూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్



శ్రీకాళహస్తి పట్టణంలోని వన్ టౌన్ సిఐ ప్రకాష్ ఆధ్వర్యంలో ప్రజలకు భద్రత భావన కలిగించడంతో పాటు, అసాంఘిక కార్యకలాపాలను ముందస్తుగానే గుర్తించి అడ్డుకునేలా ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. రోడ్లు, ప్రజా ప్రదేశాలు, సున్నిత ప్రాంతాల్లో పోలీస్ బలగాల ఉనికిని పెంచి నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. అసాంఘిక కార్యకలాపాలు జరిగే అవకాశమున్న ప్రాంతాలను డ్రోన్ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ఇతర రహస్య ప్రదేశాల్లో జరుగుతున్న అనుమానాస్పద కార్యకలాపాలను గుర్తించి, తక్షణమే స్పందిస్తూ సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు. ఈ సాంకేతిక పర్యవేక్షణ ద్వారా ఎలాంటి ఘటనలు జరగకుండా ముందస్తు నిరోధ చర్యలు అమలు చేస్తున్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు కఠిన చర్యలు జిల్లాలో శాంతి భద్రతలను కాపాడడంలో పోలీసులు ప్రత్యేక చొరవ చూపుతున్నారు. ప్రజల భద్రతే లక్ష్యంగా పోలీస్ యంత్రాంగం కఠినమైన చర్యలు చేపడుతోంది. అసాంఘిక కార్యకలాపాలపై ఎటువంటి ఉపేక్ష లేకుండా కట్టుదిట్టమైన విధానాలతో పనిచేస్తూ, సమాజంలో శాంతి మరియు సుస్థిరతను పరిరక్షించేందుకు కృషి చేస్తున్నారు. కార్యక్రమంలో పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## రుయా సూపరింటెండెంట్ మనోహర్ కు అభినందనలు

ప్రజాభూమి ప్రతినిధి :తిరుపతి

నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన రుయా ఆసుపత్రి సూపరింటెండెంట్ మనోహర్ ను సిఐటియు



రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి, నగర నేత కే. వేణుగోపాల్, రుయా ఆసుపత్రి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ నేతలు గురవయ్య, మునిచంద్ర, నరసింహులు, కాంచన, కుమార్, రాధ తదితరులు సోమవారం నాడి ఉదయం ఆయన చాంబర్లో కలిసి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా రుయా సూపరింటెండెంట్ మనోహర్ మాట్లాడుతూ తాను ఇక్కడే విద్యార్థిగా, అధ్యాపకునిగా, వైద్యునిగా, సూపరింటెండెంట్ గా పనిచేసే అదృష్టం దొరికిందని తాను కిందిస్థాయి నుంచి ఎదిగిన మనిషినని ప్రజలకు ఉద్యోగులు కార్మికులకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి ఆసుపత్రి అభివృద్ధికి తోడ్పడుతానని ఈ కృషిలో తనకు అన్ని పక్షాలు మద్దతునిచ్చి బలపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు

## గ్రామపంచాయతీలలో మొదలైన ప్రత్యేక అధికారుల పాలన

ప్రజా భూమి ప్రతినిధి నారాయణవనం

గ్రామపంచాయతీలలో సర్పంచులు పదవి కాలం ముగియడంతో సర్పంచ్ ల స్థానంలో ప్రభుత్వం ప్రత్యేక అధికారులును నియమించింది. నారాయణవనం మండలంలోని 19 గ్రామ పంచాయతీల పాలనకు ప్రత్యేక అధికారులను జిల్లా కలెక్టర్ నియమించినట్లు ఎంపీడీవో అరుణ తెలిపారు. నారాయణవనం, భీముని చెరువు, ఎరుకంబట్టు, కీలగరం, వెంకటకృష్ణపాలెం, అరణ్యం కండ్రిగ పంచాయతీలకు ప్రత్యేక పాలన అధికారిగా ఎంపీడీవో అరుణ కు దిగువ కనకంపాలెం, కశింమిట్ట, కళ్యాణపురం, కొండల చెరువు, తిరువట్యం, పాలమంగళం ఉత్తరం పంచాయతీలకు తాసిల్దార్ రోజా రాణి ప్రత్యేక పాలన అధికారిగా వ్యవహరిస్తారు. బ్రాహ్మణతాంగల్, సముదాయం, బొబ్బరాజుపాలెం, తుంబూరు, నైనారు కండ్రిగ పంచాయతీలకు ప్రత్యేక పాలన అధికారిగా డిప్యూటీ ఎంపీడీవో రవికుమార్ విధులు నిర్వహిస్తారు. వేతల తడుకు పంచాయతీకి ఎంఈఓ కోదండ నాయుడు పాలమంగళం దక్షిణ పంచాయతీకి పశువైద్యాధికారి లక్ష్మీపార్వతి ప్రత్యేక పాలన అధికారులుగా నియమించినట్లు ఎంపీడీవో అరుణ తెలిపారు. ప్రత్యేక అధికారులుగా నియమించబడిన అధికారులు అందరూ తమ శాఖ బాధ్యతలతో పాటు వారికి కేటాయించిన పంచాయతీలలో అదనపు బాధ్యతలు నిర్వహించాల్సి ఉంటుంది.

## ప్రజల సమస్యలకు పరిష్కార వేదికగా "పబ్లిక్ గ్రీవిన్స్ రిడ్రెస్సల్ (ప్రజా ఫిర్యాదుల పరిష్కారం)" కార్యక్రమం...

### ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయకండి.

### సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కార్యక్రమంలో 41 ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్.పి తుషార్ డూడి,

ప్రజా భూమి ప్రతినిధి: చిత్తూరు





ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్.పి తుషార్ డూడి, ఆదేశించారు. "ప్రజలు తమ సమస్యలపై న్యాయం పొందేలా నిబద్ధతతో పని చేయాలి". జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు, నేరుగా ఎస్.పి ని అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ మరియు అడ్మిన్ ఇంచార్జ్ ఎస్.ఆర్.రాజశేఖర రాజు ని మరియు చిత్తూరు ఈస్ట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామచంద్ర ని కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. "ప్రతి ఫిర్యాదును సమగ్రంగా పరిశీలించి, త్వరితగతిన విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేయడమే మా లక్ష్యం" అని ఎస్.పి అన్నారు. ఈ ఫిర్యాదులపై తక్షణ చర్య తీసుకొని ప్రజలు న్యాయం పొందేలా చూడాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. "పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యలను చట్టబద్ధంగా పరిష్కరించాల్సిన బాధ్యత ఉంది," అని ఎస్.పి మరోసారి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మొత్తం 41 ఫిర్యాదులు అందాయి, వాటి వివరాలు... చీటింగ్ -- 3, కుటుంబ తగాదాలు -- 4, వేధింపులు -- 2, భూ తగాదాలు -- 11, డబ్బు తగాదాలు -- 7, చిన్న గొడవలు -- 5, పోలీసు సేవలు -- 3, బెదిరింపులు - 1, ఆస్తి తగాదాలు -- 5. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## కోలా హలంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### రాఘవ కుప్పం హరీష్ రెడ్డి, బిజెపి పట్టణ అధ్యక్షులు

ప్రజా భూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మరియు జిల్లా అధ్యక్షులు సూచనలతో, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ నాయకత్వంలో వారి సూచనలు మేరకు పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు శ్రీకాళహస్తి పట్టణంలోని పలు చోట్ల జెండా ఆవిష్కరణ జరిగినది. రామసేతు బ్రిడ్జి దగ్గర,పూసల వీధి, త్రిసూలాంబ గుడి దగ్గర సీనియర్ నాయకులుచే ఆవిష్కరణ కోలాహలంగా జరిగినది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ జన



సంఘ్ నుండి బిజెపి ఆవిర్భవించి 47 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పార్టీ అంత్యోదయ స్ఫూర్తితో దేశంలోని అట్టడుగు సామాన్య ప్రజలకి రాజకీయంగా, ఆర్థిక ఫలాలు అందే విధంగా సుపరిపాలన లక్ష్యంగా, సేవయే పరమావధిగా , దేశమే ప్రథమం అంటూ జనసంఘ్ కాలం నుండి నేటి వరకు పార్టీ జెండాను మోసిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ . దేశ సేవకే అంకితమై, నిరంతరం శ్రమిస్తున్న కోట్లాది మంది భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చిలకా రంగయ్య, రాష్ట్ర కార్య వర్గ సభ్యురాలు కంద్రిగ ఉమా, మన ఊరు మన జెండా జిల్లా కన్వీనర్ మరియు జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కూనాటి నాగ రాజు, జిల్లా అధికార ప్రతినిధి కొండేటి గోపాల్, జిల్లా ఉపాధ్యక్షులు మేళా గారం సుబ్రహ్మణ్యం రెడ్డి, శ్రీకాళహస్తి దేవస్థానం ప్రత్యేక ఆహ్వానితురాలు చాగణం శైలజ, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షులు ప్రజ్ఞశ్రీ, మండల అధ్యక్షులు ఏడం కృష్ణయ్య, భగీర్తి వెంకటేష్, సీనియర్ నాయకులు గరికపాటి రమేష్ బాబు, ఉమా సింగ్, కుప్పా ప్రసాద్, అమర్నాథ్, ఇమిడి శెట్టి మోహన్ రావు, కన్నా వెంకటేశ్వర్లు, మద్దు వాసు యాదవ్, పుణ్యం ఢిల్లీ కుమార్, కోనేటి అయ్యప్ప, చందు రాయల్, బాల, గోవర్ధన్, చొక్కాని రవిచంద్ర, యతీష్, సజ్జా హరీష్, కిరణ్ మణి,ఫ్లెక్సీ కృష్ణా రెడ్డి, శేషు కుమార్, పునీత్, యస్వంత్, వహీదా బేగం,రవి రాయల్, ధనుష్, చోటు, కుమార్, దక్కిలి శివ, సిద్దు రాయల్, సుబ్రాయలు, తులసి, భాను, మనోహర్, అనిల్ కుమార్, హరి, కిరణ్, రాజా నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ ఇన్వెస్ట్‌మెంట్ / ట్రేడింగ్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - జిల్లా ఎస్పీ తుషార్ డూడి

ప్రజా భూమి ప్రతినిధి :చిత్తూరు

ఇటీవలి కాలంలో ఆన్‌లైన్ ఇన్వెస్ట్‌మెంట్ మరియు ట్రేడింగ్ పేరుతో జరుగుతున్న సైబర్ మోసాలు గణనీయంగా పెరుగుతున్నాయని జిల్లా ఎస్పీ తెలిపారు. తక్కువ సమయంలో అధిక లాభాలు వస్తాయని చెప్పి, సోషల్ మీడియా, వాట్సాప్, టెలిగ్రామ్ వంటి వేదికల ద్వారా ప్రజలను మోసం చేసే సంఘటనలు ఎక్కువగా నమోదవుతున్నాయని పేర్కొన్నారు. ఈ మోసగాళ్లు మొదట ప్రజలను ఆకర్షించడానికి "స్టాక్ మార్కెట్ స్పెషల్ ట్రైనింగ్", "క్రిప్టో ఇన్వెస్ట్‌మెంట్ గైడెన్స్", "డబుల్ ప్రాఫిట్ స్కీమ్" వంటి పేర్లతో వాట్సాప్ లేదా టెలిగ్రామ్ గ్రూపులకు ఆహ్వానిస్తారు. ఆ గ్రూపుల్లో నకిలీ ట్రేడింగ్ స్క్రీన్‌షాట్లు, లాభాలు వచ్చినట్లు చూపే వీడియోలు, ఇతర సభ్యులుగా నటించే వ్యక్తుల ద్వారా నమ్మకం కలిగిస్తారు. మొదట చిన్న మొత్తంలో పెట్టుబడి పెట్టిస్తారు. ఆ తర్వాత నకిలీ యాప్ లేదా వెబ్‌సైట్ ద్వారా లాభాలు వచ్చినట్లు చూపించి మరింత డబ్బు పెట్టాలని ప్రోత్సహిస్తారు. తరువాత భారీ మొత్తంలో డబ్బు పెట్టిన తర్వాత, "టాక్స్ చెల్లించాలి", "విత్‌డ్రా ఫీజు", "సెక్యూరిటీ డిపాజిట్" వంటి పేర్లతో మరింత డబ్బు అడుగుతారు. చివరకు బాధితులు డబ్బు వెనక్కి తీసుకోవడానికి ప్రయత్నిస్తే, అకౌంట్లు బ్లాక్ చేసి సంప్రదింపులు నిలిపివేస్తారు. ఈ విధంగా అనేక మంది ప్రజలు లక్షల రూపాయలు కోల్పోతున్నారు. కొంతమంది బాధితులు తమ జీవిత పొదుపులను కోల్పోయిన ఘటనలు పోలీసుల దృష్టికి వచ్చాయి. ఈ నేపథ్యంలో ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని ఎస్పీ గారు సూచించారు. ఎస్పీ సూచనలు: 1. తక్కువ సమయంలో అధిక లాభాలు వస్తాయని చెప్పే ఎటువంటి ఇన్వెస్ట్‌మెంట్ స్కీమ్స్‌ను నమ్మవద్దు. 2.అనుమానాస్పద వాట్సాప్ / టెలిగ్రామ్ గ్రూపుల్లో చేరవద్దు. 3. గూగుల్ ప్లే స్టోర్ లేదా



అధికారిక వెబ్‌సైట్లకు సంబంధం లేని యాప్‌లను డౌన్‌లోడ్ చేయవద్దు. 4.ఎటువంటి యాప్ లేదా వెబ్‌సైట్ ద్వారా డబ్బు పెట్టుబడి పెట్టే ముందు, ఆ సంస్థ నిజమైనదేనా అనే విషయాన్ని పూర్తిగా ధృవీకరించుకోవాలి. 5. తెలియని వ్యక్తుల సూచనలతో షేర్ మార్కెట్ లేదా క్రిప్టో ట్రేడింగ్ చేయవద్దు. 6. "విత్‌డ్రా ఫీజు", "టాక్స్ క్లియరెన్స్" వంటి పేర్లతో డబ్బు అడిగితే అది మోసమని గుర్తించాలి. 7. ఎవరైనా తమ బ్యాంక్ వివరాలు, ఓటీపీలు, పాస్‌వర్డ్ అడిగితే ఇవ్వవద్దు. 8. ఇలాంటి మోసాలకు గురైతే వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేసి లేదా సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలి. ప్రజలు సోషల్ మీడియాలో కనిపించే ప్రకటనలు, యూట్యూబ్ వీడియోలు లేదా తెలియని నంబర్ల నుండి వచ్చే కాల్స్ ఆధారంగా పెట్టుబడులు పెట్టకూడదు. అధిక లాభాల వాగ్దానాలు చేసే స్కీమ్స్ ఎక్కువగా మోసపూరితమైనవే కావచ్చని గుర్తుంచుకోవాలి. చిత్తూరు జిల్లా పోలీసులు సైబర్ నేరాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారు. ఇటువంటి మోసాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ, ఇతరులను కూడా అవగాహన కల్పించాలని కోరారు.

## శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు ఖండన...

### కోట వినుత దంపతులకు టీడీపీ నేతల గట్టి హెచ్చరిక



ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్



శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పై జనసేన పార్టీకి చెందిన మాజీ, బహిష్కృత నేత కోట వినుత మరియు కోట చంద్రబాబు నాయుడు చేసిన అసభ్యకర వ్యాఖ్యలను తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. పోలీసు వ్యవస్థను ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కి అనుకూలంగా "గుండాల్లా వ్యవహరిస్తున్నారు" అని కోట వినుత చేసిన ఆరోపణలు పూర్తిగా అసత్యమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పార్టీ నాయకులు విజయ్ కుమార్ , కాసరం రమేష్ , నాగమల్లి దుర్గాప్రసాద్ , జి. గోపీనాథ్ , షకీర్ అలీ ,కే . సుధాకర్ రెడ్డి ,అలాగే మహిళా నాయకులు అనిత , సుమతమ్మ మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ స్వయంగా పార్టీ నుంచి బహిష్కరించిన కోట వినుత పార్టీకి సంబంధం లేని వ్యక్తి అని పేర్కొన్నారు. ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కి సంబంధం లేకుండానే, చట్టబద్ధంగా అనుమతులు లేని అక్రమ నిర్మాణాన్ని మున్సిపల్ అధికారులు కూల్చివేశారని తెలిపారు. చట్టపరమైన వ్యవహారాల్లో ఎవరైనా తప్పు చేస్తే, వారు తమ పార్టీ వారైనా సరే ఎమ్మెల్యే ఎప్పుడూ సహించరని అన్నారు. అలాంటి నిష్పక్షపాత నాయకుడైన సుధీర్ రెడ్డి పై అసత్య ఆరోపణలు చేయడం, అసభ్యకరంగా మాట్లాడడం అనేది పూర్తిగా అనైతికమని టీడీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కోట వినుత మరియు ఆమె భర్త కోట చంద్రబాబు నాయుడు కి గట్టి హెచ్చరిక జారీ చేస్తూ, ఇకముందు ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి గురించి అసత్య ప్రచారాలు, అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించబోమని స్పష్టం చేశారు. అవసరమైతే అదే స్థాయిలో సమాధానం ఇస్తామని హెచ్చరించారు. అలాగే, ఈ ఘటనపై శ్రీకాళహస్తి 1వ పట్టణ పోలీస్ స్టేషన్‌లో కోట వినుత , కోట చంద్రబాబు నాయుడు పై ఫిర్యాదు నమోదు చేసినట్లు తెలిపారు. పోలీసులు చట్టబద్ధంగా వ్యవహరించి, సంబంధిత వ్యక్తులను అరెస్ట్ చేసి విచారణ జరిపి, ఇలాంటి కుట్రపూరిత రాజకీయాలకు చెక్ పెట్టాలని టీడీపీ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

### మన ఊరు మన జెండా రెపరెపలాడిన కాషాయ జెండా

ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం




రామచంద్రపురం మండలం లో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు జనార్ధన్ నాయుడు ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో కలిసి ఘనంగా చేశారు. ఇదే సందర్భంగా మన ఊరు మన జెండా ను ఆవిష్కరించి కాషాయ జెండాను ఎగురవేశారు. అలాగే కార్యకర్తలు నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఆవిర్భావం తరువాతనే భారత దేశంలో హిందుత్వానికి రక్షణ కలిగిందని, మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో అంథోదయ స్ఫూర్తితో సుపరిపాలన లక్ష్యంగా సేవయే పరమావధిగా, అంటూ దేశమే ప్రథమంగా అంటూ జన సంఘ కాలం నుండి నేటి వరకు పార్టీ జెండాను మోసిన మహనీయుల త్యాగాలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కాయం హరినాథ్ రెడ్డి, ప్రభాకర్ నాయుడు, మునయ్య, గోపినాదరెడ్డి, రాజీవ్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## నీటి భద్రతకు గ్రామస్థాయి శ్రీకారం -- పెద్దపాలవేడు చెరువుకు పునరుద్ధరణ చర్యలు ప్రారంభం

ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి. ఎన్ కండ్రిగ మండలంలో ని పెద్దపాలవేడు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన "నీటి భద్రత - సాగు నీటి సంఘాల బాధ్యత" కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా ఏప్రిల్ 6 నుండి జూలై 5, వరకు 90 రోజులపాటు నిర్వహించే ఈ ప్రత్యేక కార్యక్రమం ద్వారా చెరువుల పునరుద్ధరణ, నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు లక్ష్యంగా చర్యలు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమం నాలుగు దశల్లో అమలు కానుంది. మొదటి దశలో పనుల గుర్తింపు, కార్యాచరణ ప్రణాళికను 10 రోజుల్లో సిద్ధం చేయనుండగా, నిధుల మంజూరు ప్రక్రియను 5 రోజుల్లో పూర్తి చేయనున్నారు. అనంతరం 70 రోజులపాటు పనుల అమలు జరగనుండగా, చివరిగా 5 రోజులపాటు రిపోర్టింగ్, డాక్యుమెంటేషన్ చేపడతారు. ప్రారంభ కార్యక్రమంలో రైతులు, స్థానిక ప్రజల్లో నీటి సంరక్షణపై అవగాహన కల్పించారు. సమన్వయంతో తక్షణమే పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. ఈ సందర్భంగా రైతులు తమ సమస్యలను వివరించారు.పెద్దపాలవేడు చెరువును అధికారులు, ప్రజాప్రతినిధులు పరిశీలించి, చేపట్టాల్సిన మరమ్మత్తులు, అభివృద్ధి పనులను గుర్తించారు. చెరువు పునరుద్ధరణతో సాగునీటి సమస్యలు పరిష్కారమవుతాయని, రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు, చెంచు రామానాయుడు, మామిళ్ళపల్లి సుధాకర్ నాయుడు, సింగిల్ విండో అధ్యక్షుడు భాస్కర్ యాదవ్, మండల తహసీల్దార్, లక్ష్మీనారాయణ ఎంపీడీవో, వెంకటరత్నమ్మ ఇరిగేషన్ అధికారులు, నీటి సంఘం అధ్యక్షులు, రైతులు పాల్గొన్నారు.



## స్విమ్స్ ఆసుపత్రి కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపిన.... తిరుపతి స్థానిక రిజర్వేషన్ పోరాట సమితి

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.



స్విమ్స్ ఆస్పత్రి కాంటాక్ట్ కార్మికులు 39 రోజులుగా సిఐటియు ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో జీతాలు పెంచాలని చేస్తున్న రిలే నిరాహార దీక్షలో పాల్గొని వాళ్ళు చేస్తున్న పోరాటానికి తిరుపతి స్థానిక రిజర్వేషన్ పోరాట సమితి తరపున సంపూర్ణ సంపూర్ణ మద్దతు తెలియ చేయడం జరిగింది. 39 రోజులగా కాంటాక్ట్ కార్మికులు ఎండలో కూర్చొని ఉంటే స్విమ్స్ డైరెక్టర్ కి చీమ కుట్టినట్లు గా కూడా లేదు స్విమ్స్ కాంట్రాక్ట్ కార్మికులు శ్రమ దోపిడి వెట్టి చాకిరికి గురవుతున్నారు వెట్టి చాకిరీ చట్ట ప్రకారం నేరం కార్మికుల దగ్గర వెట్టి చాకిరి చేయించుకుంటున్న స్విమ్స్ ఆసుపత్రి ఉన్నతాధికారులపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయాలి స్విమ్స్ డైరెక్టర్ అనిచివేత అధికమైతే తిరుగుబాటు తీవ్రం అవుతుంది కాంటాక్ట్ కార్మికుల న్యాయమైన కోరికలను వెంటనే తీర్చాలి లేకపోతే స్విమ్స్ మూసుకోవాల్సి వస్తుంది పెద్ద మనసుతో కాంటాక్ట్ కార్మికులకు జీతాలు 30 వేలకు పెంచాలని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో సిఐటియు జాతీయ కార్యవర్గ సభ్యులు కందాలపు మురళి గారు జేఏసీ నాయకుల వెంకటేష్ .బుజ్జమ్మ వేణుగోపాల్ .తదితరులు పాల్గొన్నారు

## నాయుడుపేట లో శ్రీకాళహస్తి దేవస్థానం చైర్మన్ 'కొట్టే సాయి' పర్యటన.. ఘనస్వాగతం పలికిన టిడిపి నాయకులు ఎస్ జె జువెలరీ అధినేత పొట్లపూడి రాజేష్!

ప్రజాభూమి ప్రతినిధి: నాయుడుపేట



ఆత్మీయ కలయిక: శ్రీకాళహస్తీశ్వరుని ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఉండాలని ఆకాంక్ష! శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు చైర్మన్ శ్రీ కొట్టే సాయి సోమవారం నాయుడుపేట పట్టణంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మరియు 'ఎస్.జె. జువెలరీస్' అధినేత పోట్లపూడి రాజేష్ వ్యాపార సంస్థను మర్యాదపూర్వకంగా సందర్శించారు.ఘన సత్కారం: తమ సంస్థకు విచ్చేసిన చైర్మన్ కొట్టే సాయి కి రాజేష్ సాదర స్వాగతం పలికారు. అనంతరం ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించి, అభినందనలు తెలియజేశారు. శ్రీకాళహస్తి క్షేత్ర అభివృద్ధికి చైర్మన్ చేస్తున్న కృషిని రాజేష్ కొనియాడారు. భక్తులకు మరిన్ని మెరుగైన వసతులు కల్పించే దిశగా పాలకమండలి తీసుకుంటున్న నిర్ణయాలపై ఈ సందర్భంగా వారు చర్చించుకున్నారు. సంతోషం వ్యక్తం చేసిన చైర్మన్: రాజేష్ ఆత్మీయతకు సంతోషం వ్యక్తం చేసిన కొట్టే సాయి , శ్రీకాళహస్తీశ్వరుని కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ మర్యాదపూర్వక భేటీలో పలువురు నాయకులు, వ్యాపార ప్రముఖులు మరియు అభిమానులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రజల సహకారం అత్యవసరం -- డీఎస్పీ శ్రీనివాసరావు...

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.



యువతే మార్పుకు మార్గదర్శకులు కావాలి సీఐ జయచంద్ర అన్నారు. వైబ్రెంట్స్ ఆఫ్ కలాం ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైన ప్రపంచంలోనే అతిపెద్ద మాదక ద్రవ్యాల నిర్మూలన ఉద్యమం "దండి మార్చ్ 2.0" సైకిల్ యాత్ర రేణిగుంట మీదుగా కొనసాగింది. ఉమ్మడి 13 జిల్లాలు, 100 నియోజకవర్గాల్లో నిర్వహిస్తున్న ఈ మహత్తర కార్యక్రమానికి సంఘీభావం తెలుపుతూ రేణిగుంట పోలీసులు యాత్రికులకు ఘన స్వాగతం పలికారు. డ్రగ్స్ ఫ్రీ ఆంధ్రప్రదేశ్ మిషన్‌కు మద్దతుగా తిరుపతి నుంచి విశాఖపట్నం వరకు సుమారు 1000 కిలోమీటర్ల మేర నిర్వహిస్తున్న ఈ సైకిల్ యాత్రలో పాల్గొన్న యాత్రికులు తిరుచానూరు రైల్వే స్టేషన్ వద్దకు చేరు కోగానే, రేణిగుంట డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐ జయచంద్ర, ఎస్సైలు నాగరాజు, సుధాకర్, పోలీసు సిబ్బంది, విద్యార్థులు వారిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించగా, అనంతరం యాత్రికులతో కలిసి సైకిల్ ర్యాలీ నిర్వహించారు. డీఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ, మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రజల సహకారం అత్యవసరమని పేర్కొన్నారు. యువత మత్తు పదార్థాల బారిన పడకుండా సమాజం మొత్తం బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. అవగాహన కార్యక్రమాల ద్వారా మాత్రమే ఈ సమస్యకు సమర్థవంతమైన పరిష్కారం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. సీఐ జయచంద్ర మాట్లాడుతూ, యువతే సమాజ మార్పుకు మార్గదర్శకులని, వారు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకొని మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు, యువత, సామాజిక సంస్థలు చురుకుగా ముందుకు వచ్చి మాదక ద్రవ్యాల నిర్మూలనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుడు మహాత్మా గాంధీ చేపట్టిన దండి యాత్ర స్ఫూర్తితో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడమే లక్ష్యంగా కొనసాగుతోంది. "డ్రగ్స్ వద్దు బ్రో -- సైకిల్ ముద్దు బ్రో", "డ్రగ్స్‌కు నో చెప్పండి -- జీవితానికి యెస్ చెప్పండి" వంటి నినాదాలతో యాత్ర ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, 7వ,విద్యార్థులు, యువత, సామాజిక కార్యకర్తలు పాల్గొని మత్తు పదార్థాల నిర్మూలనకు తమ వంతు సహకారం అందించారు



## చెరువుల మరమ్మత్తు భూగర్భ జలాలు పెంచడం లక్ష్యంగా ఆయకట్టు సభ్యుల సమావేశం

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చెరువులన్నీ నింపి భూగర్భ జల మట్టాన్ని పెంచడమే లక్ష్యంగా జల వనరుల సంరక్షణే లక్ష్యంగా 100 రోజుల ప్రత్యేక కార్యచరణగా నీటి భద్రత, సాగునీరు బాధ్యత లో భాగంగా ఆయకట్టు సభ్యులు సమావేశమయ్యారు, చెరువుల మరమ్మత్తు నీటి నిలువలపై అవగాహన సదస్సు నిర్వహించారు,, ఈ కార్యక్రమానికి టిడిపి నేత మాజీ పార్లమెంటు ఉపాధ్యక్షుడు చెర్లోపల్లి సుబ్రహ్మణ్యం రెడ్డి, మండల అధ్యక్షుడు ఇ ముని చంద్రారెడ్డి, నాగరాజు ఏఈఈ ఇరిగేషన్, ఎలమండ్యం గ్రామపంచాయతీ కార్యదర్శి ఏ సుజాత , ఎస్ కాలేషా ఇరిగేషన్ అసిస్టెంట్, అధికారులు, టిడిపి పార్టీ నాయకులు, నీటి ఆయకట్టుసంఘాల సభ్యులు , రైతులు, తదితరులుపాల్గొన్నారు.

# ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 10

మంగళవారం 07 ఏప్రిల్ 2026


## ఘనంగా పులివర్తి వినీల్ జన్మదిన వేడుకలు



ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం

చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని తనయుడు పులివర్తి వినిల్ జన్మదిన వేడుకలు రామచంద్రపురం మండలంలో ఘనంగా జరిగాయి. 2024 సంవత్సరంలో జరిగిన ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయానికి పులివర్తి వినీల్ చేసిన కృషి అమోఘమని తిరుమలరెడ్డి అన్నారు. తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ జన్మదిన వేడుకలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తిరుమలరెడ్డి ఆధ్వర్యంలో భారీ కేకను కట్ చేసి పలుగురికి పంచిపెట్టారు. ఈ సందర్భంగా తిరుమలరెడ్డి మాట్లాడుతూ గత సార్వత్రిక ఎన్నికలలో ఎమ్మెల్యే పులివర్తి నాని విజయానికి తనయుడు చేసిన కృషి అమోఘం అన్నాడు. ఇప్పుడు కూడా చంద్రగిరి నియోజకవర్గంలో యువతకు ఉపాధి కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో కూడా గెలుపే లక్ష్యంగా పనిచేస్తున్నారని కొనియాడారు. శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలంటూ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల సింగల్ విండో అధ్యక్షుడు జనార్దన్ చౌదరి, కోర హరిప్రసాద్ నాయుడు, సుబ్రహ్మణ్యం యాదవ్, ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా పథకం కింద రూ.2 లక్షల ఆర్థిక సహాయం అందజేత

### ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ ఆర్. వెంకటరమణ

ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ



తిరుపతి జిల్లా బి. ఎన్ కండ్రిగ మండల కేంద్రంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు శాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా పథకం కింద రూ.2 లక్షల ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారుడికి అందజేశారు. వెస్ట్ వరత్తూరు గ్రామానికి చెందిన మద్దాల నాగరత్నమ్మ గత సంవత్సరం సెప్టెంబర్ 7న గుండెపోటుతో మరణించగా, ఆమె నామినీ అయిన ఎం. సుబ్బుక్రిష్ణయ్యకు ఈ ఆర్థిక సహాయం అందించారు. బ్యాంకు శాఖ మేనేజర్ ఆర్. వెంకటరమణ చేతుల మీదుగా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 18 నుండి 50 సంవత్సరాల మధ్య వయస్సు గల వారు ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా పథకంలో సంవత్సరానికి రూ.436 ప్రీమియంతో చేరవచ్చని తెలిపారు. ఈ పథకం కింద సహజ మరణానికి రూ.2 లక్షల బీమా రక్షణ లభిస్తుందని పేర్కొన్నారు. అలాగే 18 నుండి 70 సంవత్సరాల వయస్సు గల వారు ప్రధానమంత్రి సురక్ష బీమా పథకంలో రూ.20 ప్రీమియంతో చేరి ప్రమాద మరణానికి రూ.2 లక్షల వరకు బీమా పొందవచ్చని వివరించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో తమ బ్యాంకు పరిధిలో మొత్తం రూ.18 లక్షల ఆర్థిక సహాయం లబ్ధిదారులకు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అధికారి శరత్ వేద, అధికారి ఎన్. సందీప్, సహాయక ప్రాజెక్టు మేనేజర్ సి. మునెయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాయుడుపేటలో ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి నాయుడు పేట టౌన్

నాయుడుపేట మండలం రూరల్ బిజెపి కార్యాలయంలో సోమవారం భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జెండాను ఆవిష్కరించారు. అనంతరం బిజెపి సీనియర్ నాయకులు ఏవిఎస్ రవీంద్ర మాట్లాడుతూ 1980 ఏప్రిల్ 6వ తేదీన భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించిందని తెలిపారు.నేటికి 46 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా తిరుపతి జిల్లా నాయుడుపేట రూరల్ మండలం కార్యాలయం వద్ద నాయకులు జెండా ఆవిష్కరించి స్వీట్లు పంచుకున్నట్లు తెలిపారు.మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపాయి ఖఅవని సవాళ్లు ఎదుర్కొని 3 సార్లు ప్రధానమంత్రిగా పరిపాలన సాగించారని,ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 3 సార్లు ప్రధానమంత్రిగా ఎన్నికయ్యారని తెలిపారు.2014 నుండి తిరుగులేని నాయకుడిగా అనేక అభివృద్ధి పనులు చేస్తూ భారతదేశాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు.ప్రపంచ దేశాలకు సైతం తిరుగులేని నాయకుడిగా పీఎం మోదీ ఎదుగుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు నాయుడుపేట రూరల్ మండలం సీనియర్ నాయకులు రవి,గురు ప్రసాద్ రాజు,వేణయ్య, సుబ్బారావు,నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

### -- శిశు సంక్షేమ శాఖ అధికారి రెడ్డి. దేవ కుమారి




ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గంలోని స్త్రీశిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ పోస్టుల భర్తీ కోసం అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు స్త్రీశిశు సంక్షేమ శాఖ అధికారి రెడ్డి.దేవకుమారి తెలిపారు. బుచ్చినాయుడు కండ్రిగ మండల పరిధిలోని ఎన్టీఆర్ నగర్ (ఎస్సీ), నేరినికండ్రిగ (జనరల్), తలారివెట్టు యానాది కాలనీ (ఎస్టీ), మొక్కల చేను (ఎస్టీ), అరిగిలకండ్రిగ ఎస్టీ కాలనీ (ఎస్టీ), గాజులపెల్లూరు యానాది కాలనీ (ఎస్టీ), జంబుగోళం (జనరల్), కనమ నంబేడు (ఎస్టీ), నీరుపాకోట యానాది కాలనీ (ఎస్టీ), పూసలపల్లి (జనరల్), తహనగర్ (జనరల్), భవానీ శంకరాపురం (జనరల్), కాటూరు యానాది కాలనీ (ఎస్టీ), పద్మావతిపురం (జనరల్), పట్టాభి కాలనీ (ఎస్టీ), టిబి పురం (జనరల్), పెల్లేటి వారి కండ్రిగ పంచాయతీలోని రెడ్డిగుంట బాడవ (జనరల్) ప్రాంతాల్లో ఈ ఖాళీలను కేటాయించినట్లు ఆమె వివరించారు. ఈ పోస్టులకు దరఖాస్తు చేయదలచిన అభ్యర్థులు సంబంధిత కేటగిరికి చెందిన వివాహితులై, స్థానికులై ఉండాలి. కనీస అర్హతగా పదో తరగతి ఉత్తీర్ణత అవసరమని, అయితే అర్హులైన అభ్యర్థులు లేని పక్షంలో 8వ తరగతి విద్యార్హత కలిగిన వారిని కూడా పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. అభ్యర్థుల వయస్సు 2026 జూలై 1 నాటికి 21 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల మధ్య ఉండాలి. అర్హులైన వారు 2026 ఏప్రిల్ 6 నుంచి 18వ తేదీ వరకు స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. అభ్యర్థుల ఎంపిక ఇంటర్వ్యూ ద్వారా నిర్వహించబడుతుందని ఆమె పేర్కొన్నారు. అర్హత కలిగిన మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అధికారులు కోరుతున్నారు.

## సుధీర్ రెడ్డిపై వ్యక్తిగత విమర్శలు తగదు-వజ్రం కిషోర్, కార్యనిర్వాహక కార్యదర్శి



ప్రజాభూమి ప్రతినిధి: శ్రీకాళహస్తిటౌన్

గత వైసిపి అరాచక పాలనకు ఎదురొడ్డి పోరాడి, గత ఎన్నికలలో ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత శ్రీకాళహస్తి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులతో పాటు జనసేన మరియు బిజెపి కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వస్తున్న శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పైన అక్కసుతో జనసేన బహిష్కృత నేత కోట వినుత వ్యక్తిగత విమర్శలు చేయడాన్ని శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్ తీవ్రంగా ఖండించారు.సుధీర్ రెడ్డి.... అధికారులను ప్రభావితం చేయరు!ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి మాట్లాడుతూ... చట్టాన్ని అనుసరించి రూపొందించిన నియమనిబంధనలకు అనుగుణంగా ప్రజాపాలన సాగిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో అధికార యంత్రాంగాన్ని తమ వ్యక్తిగత స్వలాభం కోసం ఎవ్వరూ ప్రభావితం చేయరని, అలాగే శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కూడా నిబంధనలను అతిక్రమించి పనిచేయమని అధికారులను ప్రభావితం చేయరని గుర్తు చేస్తూ, సుధీర్ రెడ్డి ని ఉద్దేశించి నిన్నటి రోజు కోట వినుత చేసిన చౌకబారు విమర్శలను ఖండిస్తూ, పరిపాలనా సంబంధిత విషయాలలో గాని, అధికారుల విధుల నిర్వహణలో గాని సుధీర్ రెడ్డి ఏనాడూ జోక్యం చేసుకోలేదనే విషయాన్ని వినుత తెలుసుకుంటే మంచిదని హితవు పలికారు. పొత్తు ప్రకటించింది...2023 లోఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన సలహా మండలి సభ్యులు యం.సుబ్బయ్య మాట్లాడుతూ... నాటి వైసిపి ప్రభుత్వం బనాయించిన అక్రమ కేసు కారణంగా అరెస్టు కాబడి రాజమండ్రి కేంద్ర కారాగారంలో ఉన్న నాటి ప్రతిపక్ష నాయకుడు నారా చంద్రబాబు నాయుడు కి సంఘీభావంగా వారిని 17 సెప్టెంబరు, 2023 తేదీన జైలులో కలిసి పరామర్శించిన అనంతరం, బయట విలేఖరుల సమావేశంలో ప్రసంగిస్తూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తెలుగుదేశం పార్టీ మరియు జనసేన కలిసి 2024 లో జరిగే ఎన్నికలలో పోటీ చేస్తాయని ప్రకటించారు.అప్పటి వరకు జనసేన మరియు తెలుగుదేశం పార్టీ ఎవరికి వారు విడివిడిగా తమ రాజకీయ కార్యకలాపాలు నిర్వహించే వారు. అటువంటప్పుడు 2019-24 మధ్యలో వినుత మా నాయకుడు సుధీర్ రెడ్డి కోసం పనిచేసి, వారిని మోశానని చెప్పుకోవడమనేది సత్య దూరం అని, తెలుగుదేశం పార్టీకి గాని, శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలకు గాని సుధీర్ రెడ్డి అను నిత్యం అందుబాటులో ఉంటూ వారికి అండగా నిలబడి, ఎన్నికలలో గెలిచారని గుర్తు చేశారు. అటు టిడిపి గాని, ఇటు బొజ్జల కుటుంబం గాని అధికార దుర్వినియోగం చేయరు. అటు తెలుగుదేశం పార్టీ గానీ, ఇటు బొజ్జల సుధీర్ రెడ్డి కుటుంబం గానీ వ్యక్తిగత స్వార్థం కోసం అధికార యంత్రాంగాన్ని ఏనాడూ దుర్వినియోగ పరచలేదని, నిబంధనలను అతిక్రమించి నిర్మించిన అక్రమ కట్టడాలపై అధికారులు చర్యలు తీసుకుంటే, దానిని సుధీర్ రెడ్డి కి ఆపాదించడాన్ని తీవ్రంగా ఖండిస్తూ, జనసేన నుండి బహిష్కరణకు గురైన కోట వినుత దంపతులు తమ తీరు మార్చుకోమని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు హితవు పలికారు.

మీకూ జనసేనకు సంబంధం లేదు

తెలుగుదేశం పార్టీ, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని ఎన్డీయే కూటమి పక్షాలైన తెలుగుదేశం పార్టీ, జనసేన మరియు బిజెపి ల మధ్య ఆరోగ్యకరమైన సమన్వయం ఉన్నదని, ఇటు శ్రీకాళహస్తి నియోజకవర్గంలో కూడా పైన పేర్కొన్న మూడు పార్టీల మధ్య పటిష్ఠమైన సంబంధాలు కొనసాగుతున్నాయని తెలిపారు. మూడు పార్టీలకు చెందిన కార్యకర్తలు మరియు నాయకులు ఒకరినొకరు గౌరవించుకోవడంలో ఎక్కడా లోపాలు లేవని, జనసేనకు సంబంధం లేని వినుత మాట్లాడుతూ... జనసేన కార్యకర్తలకు ఏదో అన్యాయం జరిగిందని అసత్యాలు ప్రచారం చేయడం మానుకోవాలని హెచ్చరించారు.

తిరుపతిలో ప్రచారం చేసి... శ్రీకాళహస్తిలో క్రెడిట్ కావాలంటే!

శ్రీకాళహస్తి నియోజకవర్గానికి జరిగిన గత ఎన్నికలలో ఎన్డీయే కూటమి అభ్యర్థి అయిన తెలుగుదేశం పార్టీ నాయకులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి గెలుపు కోసం జనసేన పార్టీ తమ శక్తిమేరకు పని చేశారని, శ్రీమతి వినుత మాత్రం తిరుపతి శాసనసభ ఎన్నికలలో పోటీ చేస్తున్న జనసేన పార్టీ అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు గెలుపుకోసం విస్తృతంగా ప్రచారంలో మునిగితేలారని గుర్తు చేశారు. కాబట్టి, జన సైనికుల కష్టాన్ని వినుత ఒక్కటే సొంతం చేసుకోవడానికి ప్రయత్నించడం దుర్మార్గపు చర్య అని తెలుగుదేశం పార్టీ తొట్టంబేడు మండల ప్రధాన కార్యదర్శి చిల్లకూరు మణి ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, గిరిజన సలహా మండలి సభ్యులు యం.సుబ్బయ్య, తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, తొట్టంబేడు మండల ప్రధాన కార్యదర్శి చిల్లకూరు మణి, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తిరుపతి పార్లమెంటు నాయకులు గంగనపల్లి రమేష్, సులేమాన్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్రిక్తంగా మారుతున్న స్విమ్స్ ప్రాంగణం

### - హామీలు అమలు చేయకపోతే 'వర్క్ టు రూల్' ను పాటిస్తాం- సిఐటియు



ప్రజా భూమి ప్రతినిధి: తిరుపతి

స్విమ్స్ కార్మికులకు అధికారులు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో పోరాటం రోజురోజుకూ ఉద్రిక్తంగా మారుతోంది. గత 39 రోజులుగా రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తున్న కార్మికులు, ఏప్రిల్ 2వ తేదీన స్విమ్స్ డైరెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చి 5వ తేదీ నుంచి పోరాటాన్ని ఉధృతంగా ముందుకు తీసుకెళ్తామని స్పష్టంగా తెలియజేశారు. అయినప్పటికీ యాజమాన్యం స్పందించకపోవడంతో, నిర్ణయించిన ప్రకారమే కార్మికులు వందలాదిమంది డైరెక్టర్ కార్యాలయం ముందు బైఠాయించారు. దీంతో స్విమ్స్ ప్రాంగణం మొత్తం ఉద్రిక్త వాతావరణానికి దారితీసింది. హామీలు ఇచ్చి మోసం చేయడం యాజమాన్యానికి అలవాటుగా మారిందని కార్మికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ పోరాటానికి అనేకమంది ప్రముఖులు, ట్రేడ్ యూనియన్ నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు సంఘీభావం ప్రకటించారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి, సీనియర్ జర్నలిస్టు రాఘవ, స్థానిక హక్కుల పోరాట సమితి అధ్యక్షులు డిఎంసి భాస్కర్, ఆర్టీసీ యూనియన్ జిల్లా కార్యదర్శి ఇ శివకుమార్, తిరుపతి జిల్లా కాంట్రాక్ట్ వర్కర్స్ జేఏసీ చైర్మన్ నాగ వెంకటేష్, సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి ఎన్ మాధవ్, నగర అధ్యక్షులు పి బుజ్జి, ఆటో యూనియన్ నగర కార్యదర్శి జి వాసు, టీటీడీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సిద్దు, కార్యదర్శి వి ప్రభాకర్, హమాలి యూనియన్ కార్యదర్శి పి రమేష్ తదితరులు పాల్గొని కార్మికులకు పూర్తి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ---గత నాలుగేళ్లుగా కార్మికులు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని, యాజమాన్యం స్పందించకుండా కాలయాపన చేయడం పూర్తిగా కార్మిక వ్యతిరేక ధోరణి అని మండిపడ్డారు. న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించకుండా పదేపదే గడువులు కోరుతూ మోసం చేయడం ఆపాలని అన్నారు. సమస్యను తక్షణమే పరిష్కరించకపోతే ఈ పోరాటాన్ని మరింత ఉధృతం చేసి వర్క్ టు రూల్ పాటించాల్సివస్తుందని స్పష్టం చేశారు. గత సంవత్సరం మే 25 నుంచి జూన్ 10 వరకు జరిగిన సమ్మెలో ఉన్నతాధికారులు కార్మికుల డిమాండ్లు న్యాయమైనవేనని అంగీకరించి మూడు నెలల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కానీ 11 నెలలు గడిచినా పరిష్కారం లేకపోవడం యాజమాన్య వైఫల్యానికి నిదర్శనం. తరువాత కూడా పలుమార్లు తేదీలు ప్రకటించి మాట తప్పడం వారి అలవాటుగా మారింది. ఇది కార్మికుల విశ్వాసాన్ని దెబ్బతీసే చర్యగా పేర్కొన్నారు. ఫిబ్రవరి 27 నుంచి ప్రారంభమైన రిలే నిరాహార దీక్షలు నేటికి 39వ రోజుకు చేరుకున్నాయి. కార్మికులు రోగుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సహనంతో పోరాటం కొనసాగించినప్పటికీ, యాజమాన్యం మాత్రం స్పందించకపోవడం పరిస్థితిని తీవ్రమయ్యేలా చేసింది. ఇకపై కార్మికుల సహనాన్ని పరీక్షించవద్దని, వెంటనే చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రేపటి నుంచి తిరుపతి నగరంలోని మేధావులు, ట్రేడ్ యూనియన్‌లు, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు పెద్ద ఎత్తున ఈ పోరాటంలో భాగస్వామ్యం కానున్నాయి. సమస్యను వెంటనే పరిష్కరించకపోతే ఈ ఉద్యమాన్ని రాష్ట్ర స్థాయికి తీసుకెళ్తామని సిఐటియు హెచ్చరించింది. స్విమ్స్ ప్రతిష్టను దెబ్బతినే పరిస్థితి రాకముందే యాజమాన్యం గౌరవప్రదంగా సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే వేణుగోపాల్, యూనియన్ కార్యదర్శి రవి, అధ్యక్షులు వి సూరి, మారి ముత్తు, గోపి, జనార్ధన్, వెంకటేష్, బి వెంకటేష్, కోటయ్య, రాజా, జయమ్మ, సుభాషిణి తదితరులు పాల్గొన్నారు

## గత వైసిపి ప్రభుత్వం చెత్త పన్ను వేసి చెత్తను ప్రజల మధ్యనే వదిలేసింది చెత్త ప్రభుత్వం : ఎమ్మెల్యే పులివర్తి నాని



ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి రూరల్

తిరుపతి గ్రామీణ మండలం దుర్గసముద్రం పంచాయతీ వద్ద గల డంపింగ్ యార్డును పురపాలక శాఖ మంత్రి నారాయణ ,ఇతర అధికారులతో కలిసి పరిశీలించిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని.సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ తప్పిదాల వల్లే రాష్ట్రంలోని మునిసిపాలిటీలలో చెత్త పేరుకుపోయింది. మన ప్రియతమ ముఖ్యమంత్రి ఇతర దేశాలలో పర్యటించినప్పుడు చెత్త నుండి సంపద సృష్టి ఎలా అన్నదానిపై అధ్యయనం చేశారు.



మన కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో సుమారు 100 డంపింగ్ యార్డ్ లలో చెత్త నుండి సంపదను సృష్టించే విధంగా ఏర్పాట్లను చేశారు. అంతేకాకుండా సాలీడు వేస్ట్ మేనేజ్మెంట్ ఎనర్జీ ప్లాంట్ ఏర్పాట్లకు కృషి చేస్తున్నారు. అందుకోసం దుర్గసముద్రం వద్ద గల డంపింగ్ యార్డ్ ఆనుకునే సుమారు పది ఎకరాలు స్థల పరిశీలన చేస్తామన్నారు. ఇందులో కొంతమంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు రానున్నాయి. చుట్టూ ఉన్న ప్రజలకు ఇబ్బంది కలగకుండా సమీకరించిన చెత్త నుండి విద్యుత్తుతోపాటుగా బ్రిక్స్ తయారీకి ఉపయోగించుకోవచ్చు. రాబోయే రోజులలో చెత్త రహిత ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అన్నారు. మరి కొన్ని సమస్యలను మంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు జేసీ గోవింద రావ్, తిరుపతి మున్సిపల్ కమిషనర్ మౌర్య , కూటమి నాయకులు, కార్యకర్తలు,అధికారులు పాల్గొన్నారు.



## నీటి భద్రత -- సాగు నీటి సంఘాల బాధ్యతపై 100 రోజుల కార్యక్రమానికి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, శ్రీకాళహస్తి ఆర్డీఓ బానుప్రకాష్ రెడ్డి లతో కలిసి జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ ఘనంగా శ్రీకారం

### చెరువులు, కాలువలు, భూగర్భ జలాల సంరక్షణపై సమగ్ర చర్యలు : జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్

ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్



నియోజకవర్గంలోని సురవారి పల్లి గ్రామంలో జలవనరుల శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన "నీటి భద్రత -- సాగు నీటి సంఘాల బాధ్యత" అనే 100 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్నిశ్రీకాళహస్తి నియోజకవర్గం సురావారి పల్లిలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, శ్రీకాళహస్తి ఆర్డీఓ బానుప్రకాష్ రెడ్డి లతో కలిసి జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నీటి వనరుల సమర్థ వినియోగం మరియు సంరక్షణ నేటి అత్యవసర అవసరమని పేర్కొన్నారు. వర్షాధారిత వ్యవసాయంపై ఆధారపడే గ్రామీణ ప్రాంతాల్లో చెరువులు, కాలువలు, భూగర్భ జలాల పరిరక్షణ అత్యంత ప్రాధాన్యం కలిగి ఉందని తెలిపారు.ఈ 100 రోజుల కార్యక్రమంలో భాగంగా చేపట్టే ముఖ్య కార్యక్రమాలను వివరించారు: చెరువులు మరియు కాలువల పునరుద్ధరణ: చెరువుల పూడికతీత, కాలువల శుభ్రత, మరమ్మత్తులు చేపట్టి నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడం. చెరువుల అనుసంధానం: సమీప చెరువులను పరస్పరం అనుసంధానం చేసి వర్షపు నీటిని సమర్థంగా నిల్వ చేసి వినియోగించడం.నీటి సంరక్షణ నిర్మాణాలు: చెక్‌డ్యామ్‌లు, పెర్కొలేషన్ ట్యాంకులు, రీచార్జ్ పిట్స్ వంటి నిర్మాణాల ద్వారా నీటి నిల్వ మరియు భూగర్భ జలాల పునాదరణ.పచ్చదనం పెంపొందించడం: నీటి వనరుల చుట్టుపక్కల చెట్లు నాటడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడడం.భూగర్భ జలాల పునాదరణ: వర్షపు నీటిని నేలలోకి చొచ్చుకుపోయే విధంగా చర్యలు తీసుకుని భూగర్భ జలాల స్థాయిని పెంచడం.సమీకృత నీటి నిర్వహణ గ్రామ స్థాయిలో నీటి వినియోగంపై సమగ్ర ప్రణాళికలు రూపొందించి, సాగు నీటి సంఘాల భాగస్వామ్యంతో అమలు చేయడం.సాగు నీటి సంఘాలు నీటి పంపిణీ, సంరక్షణ, నిర్వహణలో కీలక పాత్ర పోషించాలని కలెక్టర్ సూచించారు. రైతులు నీటి వినియోగంలో బాధ్యతగా వ్యవహరించి, నీటి వృథాను తగ్గించే చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామీణాభివృద్ధి మరియు రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. చెరువులు, కాలువలు పునరుద్ధరణ ద్వారా సాగు విస్తీర్ణం పెరగడంతో పాటు రైతులకు లాభదాయకంగా మారుతుందని తెలిపారు. ప్రతి గ్రామంలో ప్రజల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అలాగే అధికారులు చెరువులు, కాలువల పరిస్థితిని పరిశీలించి, అవసరమైన పనులపై తక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులతో సమావేశం నిర్వహించి వారి సమస్యలు, సూచనలు స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జలవనరుల శాఖ ఎస్. ఈ రాధ కృష్ణా డి ఈ శివారెడ్డి, ఇరిగేషన్ అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, సాగు నీటి సంఘాల సభ్యులు, మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ప్రజాభూమి

జనరల్ 11

మంగళవారం 07 ఏప్రిల్ 2026

# అనుభవ ధ్రువీకరణ పత్రాలను మంజూరు చేయించండి : చిన్న తోటి నాగరాజు

## -గాజులమండ్యం హరిజనవాడలో 50 ఏళ్లుగా స్థిర నివాసాలు



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

రేణిగుంట మండలంలోని గాజులమండ్యం హరిజనవాడ నందు 50 ఏళ్లుగా పక్క భవనాలు నిర్మించుకొని కాపురాలు ఉంటున్నారని నివాసితుల ఇళ్లలకు రెవెన్యూ అధికారులు అనుభవ ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలని జనసేన పార్టీ మండల అధ్యక్షుడు చిన్న తోటి నాగరాజు కోరారు. సోమవారం శ్రీకాళహస్తి ఆర్డిఓ కార్యాలయానికి చేరుకొని ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డికి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ మండల అధ్యక్షుడు చిన్నతోటి నాగరాజు మాట్లాడుతూ గాజులమండ్యం హరిజనవాడ నందు సుమారు 1700 మంది జనాభా 50 ఏళ్లగా పక్క భవనాలు నిర్మించుకొని కాపురాలు ఉంటున్నారని తెలిపారు. స్థిర నివాసాలకు కరెంటు మీటరు కలిగి ఉండి పంచాయతీకు పనులు కడుతున్నామని పేర్కొన్నారు. అయితే గత ప్రభుత్వాలు తమ నివాసాలకు అనుభవ ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయలేదని వాపోయారు. గాజులమండ్యం హరిజనవాడలోని ఇళ్లలకు అనుభవ ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలని ఆయన పేర్కొన్నారు. అందుకు సానుకూలంగా స్పందించిన ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం కచ్చితంగా అనుభవ ధ్రువీకరణ పత్రాలు మంజూరయ్యేటట్లు చేస్తామని హామీ ఇచ్చినట్లు చిన్నతోటి నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి దేవస్థానం బోర్డు మెంబర్ దండి రాఘవయ్య, నియోజకవర్గ నాయకులు దండి నరేంద్ర, రేణిగుంట ఐటీ కో-ఆర్డినేటర్ దీన దయాల్, మండల కార్యదర్శి చెందిలి గోవర్ధన్, చెందిలి బాబు ,ఆశది అంకయ్య, పుత్తూరు రవి ,కోబాకు లోకేష్ ,భూపతి మోహన్ గ్రామస్థులు పాల్గొన్నారు జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా నిర్వహిస్తున్న "దండి మార్చ్ 2.0" సైకిల్ యాత్రకు శ్రీకాళహస్తి పోలీసుల నుంచి ఘన స్వాగతం లభించింది

## మాదక ద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం -- డీఎస్పీ నరసింహమూర్తి

## సమాజానికి స్ఫూర్తిగా నిలవాల్సింది యువతే -- సీఐ ప్రకాశ్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్



వైబ్రెంట్స్ ఆఫ్ కలాం సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ప్రపంచంలోనే అతిపెద్ద డ్రగ్స్ వ్యతిరేక అవగాహన ఉద్యమం "దండి మార్చ్ 2.0" సైకిల్ యాత్ర శ్రీకాళహస్తి మీదుగా సాగింది. ఉమ్మడి 13 జిల్లాలు, 100 నియోజకవర్గాల్లో నిర్వహిస్తున్న ఈ విశాల కార్యక్రమానికి మద్దతుగా శ్రీకాళహస్తి పోలీసులు యాత్రికులకు హృదయపూర్వక స్వాగతం పలికారు. డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంతో తిరుపతి నుంచి విశాఖపట్నం వరకు సుమారు 1000 కిలోమీటర్ల మేర కొనసాగుతున్న ఈ యాత్రలో పాల్గొన్న సైకిల్ యాత్రికులు శ్రీకాళహస్తి పట్టణానికి చేరుకోగా, డీఎస్పీ నరసింహమూర్తి, వన్ టౌన్ సీఐ ప్రకాశ్ కుమార్, టూ టౌన్ సీఐ నాగరాజు, రూరల్ ఎస్సై వెంకటేష్, పోలీసు సిబ్బంది, విద్యార్థులు కలిసి వారికి ఘన స్వాగతం అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించడంతో పాటు, యాత్రికులతో కలిసి కొంత దూరం సైకిల్ ర్యాలీ నిర్వహించారు. "మత్తుకు దూరంగా ఉండండి -- భవిష్యత్తును బలంగా నిర్మించండి", "డ్రగ్స్‌ను వదిలేయండి -- ఆరోగ్యకరమైన జీవితాన్ని ఆహ్వానించండి" వంటి నినాదాలతో కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగింది. డీఎస్పీ నరసింహమూర్తి మాట్లాడుతూ, మత్తు పదార్థాల ప్రభావం నుంచి యువతను కాపాడటం ప్రతి కుటుంబం, విద్యాసంస్థ, సమాజం బాధ్యత అని అన్నారు. డ్రగ్స్ సమస్యను అరికట్టాలంటే అవగాహన కార్యక్రమాలు, ప్రజల్లో చైతన్యం, సమిష్టి కృషి ఎంతో అవసరమని తెలిపారు. సీఐ ప్రకాశ్ కుమార్ మాట్లాడుతూ, యువత తమ లక్ష్యాలపై దృష్టి పెట్టి ఆరోగ్యకరమైన అలవాట్లు అలవర్చుకోవాలని సూచించారు. సమాజంలో మాదక ద్రవ్యాల వ్యాప్తిని అరికట్టేందుకు విద్యార్థులు, యువత, స్వచ్ఛంద సంస్థలు చురుకుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మహాత్మా గాంధీ చేపట్టిన దండి యాత్ర స్ఫూర్తితో కొనసాగుతున్న ఈ కార్యక్రమం సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడమే ప్రధాన ఉద్దేశ్యంగా ముందుకు సాగుతోంది. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, విద్యార్థులు, యువత, సామాజిక కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని డ్రగ్స్ నిర్మూలనకు తమ మద్దతు తెలిపారు.

# ఉచిత కోచింగ్ తరగతులు ప్రారంభించిన ఆర్ అండ్ బి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల టౌన్



పాలిటెక్నిక్ కోర్స్ లతో ఎన్నో రకాల ఉపాధి అవకా శాలు ఉన్నాయని పులివెందుల రోడ్ భవనాల శాఖ అధికారులు శ్రీధర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి లు అన్నారు . స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో పాత రమణప్ప సత్రం పాఠశాలలో ఈ ఏడాది పాలీసెట్, ఏపీ ఆర్ జేసీ ప్రవేశ పరీక్షలకు నిర్వహి స్తున్న ఉచిత కోచింగ్ తరగతులను రొటేరియన్ నాగేశ్వర్ రెడ్డి అధ్యక్షతన ముఖ్య అతిధులు రోడ్ భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి,మండల విద్యాశాఖాధికారి చంద్రశే ఖర్ రావు, లింగాల మండల విద్యాశాఖ అధికారి రామక్రిష్ణయ్య,స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం సుబ్బారెడ్డి, నరేంద్ర గుప్తా, అమర్ నాథ్ రెడ్డి, సుబ్బిరెడ్డి, విజయానందన్ రెడ్డి,శ్యామ్ కుమార్ రెడ్డి, సురేష్ కుమార్ రెడ్డి,జాకీర్, వీర భాస్కర్,సేవాసమితి అధ్యక్షులు రాజు లు ప్రారంభించిన అనంతరం విద్యార్థులకు స్టడీ మెటీరియల్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 17 సంవత్సరాలు నిర్విరామంగా, దిగ్విజయంగా గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే కొన్ని వేల మంది విద్యార్థుల కు ఉన్నత చదువులకు ఊతమంది స్తున్న ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కోచింగ్ ద్వారా పేద ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుంది అని, ఉచిత కోచింగ్ ద్వారా ర్యాంక్ సాధించి కళాశాల లో ఉచిత సీట్ పొందడం, తద్వారా 3 సంవత్సరాలు విద్యార్థుల తల్లిదండ్రులకు ఆర్థికంగా లబ్ది చేకూర్చడం ఎంతో గొప్ప విషయం అన్నారు. ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి, మంచి ర్యాంకులతో గురువులకు పేరు ప్రఖ్యాతులు తీసు కురావాలని వారు సూచించారు. ఈ కార్యక్రమం లో సేవాసమితి సభ్యులు రాఘవేంద్ర రెడ్డి, రామ్ లక్ష్మణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నీటి భద్రత -- సాగు నీటి సంఘాల బాధ్యతపై 100 రోజుల కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పులివర్తి నాని

## చెరువులు, కాలువలు, భూగర్భ జలాల సంరక్షణపై సమగ్ర చర్యలు

ప్రజాభూమి ప్రతినిధి, రామచంద్రపురం

జలవనరుల శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన "నీటి భద్రత -- సాగు నీటి సంఘాల బాధ్యత" అనే 100 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని చంద్రగిరి నియోజకవర్గం రామచంద్రపురం మండలం రాయల చెరువు కట్ట పైన ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రారంభించారు . ఈ 100 రోజుల కార్యక్రమంలో భాగంగా చేపట్టే ముఖ్య కార్యక్రమాలను వివరించారు: చెరువులు మరియు కాలువల పునరుద్ధరణ: చెరువుల పూడికతీత, కాలువల శుభ్రత, మరమ్మత్తులు చేపట్టి నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడం. చెరువుల అనుసంధానం: సమీప చెరువులను పరస్పరం అనుసంధానం చేసి వర్షపు నీటిని సమర్థంగా నిల్వ చేసి వినియోగించడం.నీటి సంరక్షణ నిర్మాణాలు: చెక్‌డ్యామ్‌లు, పెర్కొలేషన్ ట్యాంకులు, రీచార్జ్ పిట్స్ వంటి నిర్మాణాల ద్వారా నీటి నిల్వ మరియు భూగర్భ జలాల పునాదరణ. పచ్చదనం పెంపొందించడం: నీటి వనరుల చుట్టు పక్కల చెట్లు నాటడం ద్వారా పర్యావరణ న మతుల్యత ను కాపాడడం. భూగర్భ జలాల పునాదరణ: వర్షపు నీటిని నేల లోకి చొచ్చుకుపోయే విధంగా చర్యలు తీసుకుని భూగర్భ జలాల స్థాయిని పెంచడం. సమీకృత నీటి నిర్వహణ గ్రామ స్థాయిలో నీటి వినియోగంపై సమగ్ర ప్రణాళికలు రూపొందించి, సాగు నీటి సంఘాల భాగస్వామ్యంతో అమలు చేయడం. సాగు నీటి సంఘాలు నీటి పంపిణీ, సంరక్షణ, నిర్వహణలో కీలక పాత్ర పోషించాలని కలెక్టర్ సూచించారు. రైతులు నీటి వినియోగంలో బాధ్యతగా వ్యవహరించి, నీటి వృథాను తగ్గించే చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన ఆమె ప్రకారం రాయలచెరువుని అభివృద్ధి చేసే దిశగా పనులు ప్రారంభించామని తెలిపారు. గ్రామీణాభివృద్ధి మరియు రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. చెరువులు, కాలువలు పునరుద్ధరణ ద్వారా సాగు విస్తీర్ణం పెరగడంతో పాటు రైతులకు లాభదాయకంగా మారుతుందని తెలిపారు. ప్రతి గ్రామంలో ప్రజల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అలాగే అధికారులు చెరువులు, కాలువల పరిస్థితిని పరిశీలించి, అవసరమైన పనులపై తక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులతో సమావేశం నిర్వహించి వారి సమస్యలు, సూచనలు స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జలవనరుల శాఖ అధికారులు , ఇరిగేషన్ అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, సాగు నీటి సంఘాల సభ్యులు, మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజాభూమి,పులివెందుల



భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్స వాన్ని పురస్కరించుకొని పులివెందుల పట్టణంలో ని నగరిగుట్టలో పులివెందుల అధ్యక్షుడు నవీన్ ఆధ్వర్యంలో వేడుకలను సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధికార ప్రతినిధి వంగల శశిభూషణ్ రెడ్డి హాజరై జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నాయకులు కార్యకర్తలతో కలసి నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ దేశ సేవలో, ప్రజల సంక్షేమంలో ఎప్పుడూ ముందుంటుందని, ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతా నికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా గ్రంథాలయ చైర్మన్ భాను ప్రకాష్ మాట్లాడు తూ బిజెపి పార్టీ స్థాపన దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు అనిల్ కుమార్, ఎస్సీ మోర్చామాజీ జిల్లా అధ్యక్షులు కోడి మూర్తి శ్రీరాములు , లక్ష్మయ్య , విజయలక్ష్మి, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైభవంగా డాక్టర్ సోని, షాహిద్ ల వివాహ వేడుకలు



ప్రజాభూమి పోరుమామిళ్ల : పోరుమామిళ్ల పట్టణానికి చెందిన రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదా పీర్ కుమార్తె డాక్టర్ షేక్ సోని, షాహిద్ ల వివాహ వేడుకలు పోరుమామిళ్లలోని చిత్తా గ్రాండ్ ఫోర్ట్ ఫంక్షన్ హాలు లో అత్యంత వైభవంగా జరిగాయి. పోరుమామిళ్ల పట్టణానికే చెందిన ఫారెస్ట్ కాంట్రాక్టర్ షేక్ మహమ్మద్ గౌస్ ( మున్న) కుమారుడి తో జరిగిన వివాహానికి పలువురు ప్రముఖులు హాజరై శుభాశీస్సులు తెలిపారు. ఈ వివాహ వేడుకలు శని,ఆది, సోమ వారాలలో మూడు రోజులపాటు జరిగాయి. ఎమ్మెల్సీ గోవింద రెడ్డి, పోరుమామిళ్ల మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్, రంగసముద్రం గ్రామపంచాయతీ సర్పంచ్ చిత్త రవి ప్రకాష్ రెడ్డి, వైయస్సార్సీపి బద్వేల్ నియోజకవర్గ అదనపు కార్యదర్శి నల్లేరు విశ్వనాథరెడ్డి, వైసీపీ నాయకులు నాగార్జున రెడ్డి, కాశి నాయన మండల విద్యాశాఖ అధికారులు మహమ్మద్ షఫీ, నిర్మల తదితరులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. వివాహం సందర్భంగా గోవాకు చెందిన కళాకారుల ఏర్పాటుచేసిన పాటకచేరి ఆహుతులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా వధూవరుల వివాహాన్ని ఘనంగా నిర్వహించిన దాదా పీర్, మహమ్మద్ గౌస్ ( మున్న)లను అభినందిస్తూ తమ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బాష, షబ్బీర్, మునీర్, ఖాదర్ వల్లి, షరీఫ్, మోమిన్, దీనావలి, గఫార్, రబ్బాని, షహబాజ్, జమాల్ పీర్ తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# ఘనంగా కొండేపాటి గంగాప్రసాద్ జన్మదిన వేడుకలు

## సేవా కార్యక్రమాలు చేపట్టిన ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ

ప్రజాభూమి ప్రతినిధి: నాయుడుపేట





సూళ్లూరుపేట పట్టణంలో సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రముఖ పారిశ్రామికవేత్త కొండేపాటి గంగా ప్రసాద్ జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు.సోమవారం ఉదయం కొండేపాటి గంగ ప్రసాద్ నివాసంలో భారీ రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని, యువత ఇలాంటి సేవా కార్యక్రమాల్లో ముందుండాలని పిలుపునిచ్చారు.అనంతరం స్థానిక డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినుల సౌకర్యార్థం ఏర్పాటు ఫ్యాన్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థినులతో మాట్లాడి వారి సమస్యల తోపాటు క్షేమ సమాచారాలు అడిగి తెలుసుకున్నారు.సూళ్లూరుపేట సాయి నగర్ లో స్థానిక మహిళలకు చీరలను పంపిణీ చేశారు. మహిళల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు.ఈ కార్యక్రమాల్లో టీడీపీ, జనసేన, బీజేపీ (కూటమి) నాయకులు, కార్యకర్తలు,అభిమానులు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మాధవరం చేనేత క్లస్టర్ లో ఏం జరుగుతోంది?

## రెండేళ్లుగా అందని ఉపాధి.. అధికారులకు కార్మికుల ఫిర్యాదు

ప్రజాభూమి, సిద్దవటం: మాధవరం చేనేత క్లస్టర్ భవనం నిరుపయోగంగా మారిందని, స్థానిక కార్మికులకు ఎటువంటి శిక్షణ కానీ, ఉపాధి కానీ లభించడం లేదని చేనేత కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం కడప కలెక్టరు కార్యాలయంలో జరిగిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో జిల్లా కోపరేటివ్ అధికారి వెంకటసుబ్బయ్యతో పాటు చేనేత జౌళి శాఖ అధికారులకు కార్మిక నాయకులు ఫిర్యాదు చేశారు. కోట్లాది రూపాయల వ్యయంతో నిర్మించిన క్లస్టర్ భవనాన్ని, ఇటీవల మరో 50 లక్షల ప్రజాధనంతో ఆధునీకరించి స్థానికేతరులకు లీజుకు ఇచ్చారు. అయితే రెండేళ్లు గడుస్తున్నా అక్కడ ఎటువంటి ఉత్పత్తి ప్రారంభం కాలేదు. లీజుదారుడు స్థానిక కార్మికులకు శిక్షణ ఇవ్వకపోగా, అసలు భవనం లోపలికి ఎవరినీ అనుమతించడం లేదని కార్మిక సంఘం నేతలు గంజి సుబ్బరాయుడు, శ్రీరాందాసు వెంకట్ ఆరోపించారు. లోపల ఏం జరుగుతుందో అటు ప్రజలకు, ఇటు అధికారులకు తెలియని పరిస్థితి నెలకొందని వారు పేర్కొన్నారు. వెంటనే అధికారులు విచారణ జరిపి, ఈ క్లస్టర్ ద్వారా స్థానిక చేనేత కార్మికులకు ఉపాధి కల్పించాలని లేదా సమర్థులైన స్థానికులకు దీని నిర్వహణ బాధ్యతలు అప్పగించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం యువజన విభాగం కార్యదర్శి అవ్వారు రవిశంకర్, చేనేత నాయకులు మునగపాటి సుబ్బరాయుడు, శ్రీరాందాసు ఆంజనేయులు, సామల చెంగయ్య, చేపూరి లక్ష్మి నరసయ్య తదితర కార్మికులు పాల్గొన్నారు. కాగా సాయంత్రం చేనేత జౌళి శాఖ అధికారులు ఏడిఓ లు శేషగిరిరావు, రవి ప్రకాష్ రెడ్డి లు మాధవరం చేనేత క్లస్టర్ భవనం చేరుకుని చేనేత నాయకులు, కార్మికుల సమక్షంలో లీజుదారున్ని విచారించి వివరాలు సేకరించారు.





# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాభూమి,పులివెందుల

నేడు మండలంలోని కొన్ని గ్రామాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం కలగనుందని రూరల్ ఏఈ రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళ వారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు రోడ్డు విస్తరణ పనులు ఉన్నందు వలన ఆర్ తుమ్మలపల్లి, రాయలపురం, రచ్చు మారి పల్లె,గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగనుందని,కావున దయచేసి విద్యుత్తు వినియోగ దారులు రైతులందరూ విద్యుత్ అధికారులు సహకరించాలని ఆయన కోరారు

# తహసీల్దార్‌ను కలిసిన జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్

## - ప్రాంతీయ సమస్యలు, ప్రభుత్వ సేవలపై చర్చ

ప్రజాభూమి, వేంపల్లె



వేంపల్లె మండలం తహసీల్దార్ మోహన్ కృష్ణను సోమవారం జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువా కప్పి సన్మానించారు. అనంతరం స్వీట్లు అందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ భేటీలో ప్రాంతీయ సమస్యలు, ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సేవలపై చర్చించారు. ఈ సందర్భంగా దాసరి రవిశంకర్ మాట్లాడుతూ పేదలకు ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల సమస్యలను అధికారులు త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. అనంతరం తహసీల్దార్ మోహన్ కృష్ణ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కట్టుబడి ఉన్నారని తెలిపారు.

# పోరుమామిళ్ల మండలం లో ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు :

ప్రజాభూమి పోరుమామిళ్ల :



భారతీయ జనతా పార్టీ 47 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పోరుమామిళ్ల మండలం అంబెడ్కర్ సర్కిల్ లో బీజేపీ జెండా ఎగురవేసి , భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్న పాలనా , దేశ ప్రజల కోసం చేస్తున్న అభిరుద్ది ,దేశం గర్వపడేలా అభిరుద్ది చేస్తున్నారని కొనియాడటం జరిగింది. బద్వేల్ తాలూకా లో పెద్ద ఎత్తున అభిరుద్ది , జాతీయ రహదారుల నిర్మాణం కోసం కేంద్రం సహాయ పడింది అని చెప్పడం జరిగింది . పార్టీ కార్యకర్తలు అందరు పార్టీ ఎదుగుదల కోసం శక్తిమేర పని చేయాలన్నారు . ఇందులో బీజేపీ సీనియర్ నాయకులూ పండరి , రమణాచారి , బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజ , పోరుమామిళ్ల బీజేపీ అధ్యక్షుడు నాగేంద్ర , ప్రధాన కార్యదర్శి దుల్ల శ్రీనివాసులు రెడ్డి , ఉండేలా శ్రీనివాసులు రెడ్డి , ఫణి రావు శర్మ , రవీంద్ర రెడ్డి ,కాశం గురయ్యా ,సాయి కుమార్ ,భరత్ , తమ్మిశెట్టి రమణ , బ్రహ్మయ్య , పెద్ద ఎత్తున పార్టీ అభిమానులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోటార్ సైకిల్, లారీ ఢీ ఇద్దరు యువకులు అక్కడికక్కడేమృతి



ప్రజాభూమి ప్రతినిధి రేణిగుంట.

రేణిగుంట మండలం మా మండూరు సమీపంలోని రేణిగుంట-కోడూరు రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకున్న సంఘటన సోమవారం సాయంత్రం జరిగింది. వివరాల్లోకి వెళితే శెట్టిగుంట కు చెందిన వంశీ, మునిరాజా తిరుపతి నుంచి కోడూరు వైపు మోటార్ సైకిల్ పై వెళ్తున్న క్రమంలో ఎదురుగా వచ్చిన లారీ ఢీకొని తీవ్ర గాయాలవడంతో ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందారని పోలీసులు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను తిరుపతి రుయాకు తరలించారు. రేణిగుంటపోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# ప్రజాభూమి

జనరల్
మంగళవారం, ఏప్రిల్ 07, 2026



# భూగర్భ జలాలు పెంచి నీటి భద్రత కల్పించటమే ప్రభుత్వ లక్ష్యం

## "నీటి భద్రత - సాగునీటి సంఘాల బాధ్యత" ప్రారంభించిన ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్







అవనిగడ్డ / చల్లపల్లి ప్రజాభూమి ప్రతినిధి
భూగర్భ జలాలు పెంచి నీటి భద్రత కల్పించటమే ప్రభుత్వ లక్ష్యం అని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. సోమవారం చల్లపల్లి మండలం వక్కలగడ్డలో బస్ షెల్టర్ వద్ద ఉన్న పంచాయతీ చెరువు వద్ద "నీటి భద్రత - సాగునీటి సంఘాల బాధ్యత" కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారం భించారు. ఈ సందర్భంగా పంచాయతీ చెరువు అభివృద్ధి పనులను పూజలు చేసి ప్రారంభిం చారు. ఎమ్మెల్యే స్వయంగా పలుగుతో మట్టిని తవ్వి చెరువు పూడికతీత పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వంద రోజుల ప్రణాళికలో ఈ నెల 15వ తేదీలోపు పనులను గుర్తించి, 20వ తేదీలోపు అనుమతి పొందాలన్నా రు. మంజూరైన పనులన్నీ జులై 9వ తేదీలోపు ఎనభై రోజుల్లో పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు, పంచాయతీ చెరువుల పూడికతీత, ఫీడర్ ఛానల్స్ అభివృద్ధి, చెరువు కట్టలు బలోపేతం చేయటంతో పాటు గ్రామాల్లో నీటి సంరక్షణ, భూగర్భ జలాలు పెంచేందుకు చేపట్టాలసిన పనులను గుర్తించి పూర్తి చేయటం ద్వారా ప్రభుత్వ లక్ష్యాన్ని సాకారం చేయాలని, తద్వారా భూగర్భ జలాలు పెంచటం సామాజిక బాధ్యతగా అధికారులు గుర్తించి ప్రభుత్వ సమున్నత ప్రణాళికను విజయవంతం చేయాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు, పీసీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, ఎంపీపీ కోట విజయరాధిక, ఏపీఎస్ ఐడీసీ డైరెక్టర్ పైడిపాముల కృష్ణకుమారి, పీఏసీఎస్ చైర్మన్ మల్లుపెద్ది దుర్గామహేష్, తహసీల్దార్ ద్రోణవల్లి వనజాక్షి, ఎంపీడీఓ ఏ.ఏ.ఆనందకుమారి, డిప్యూటీ ఎంపీడీఓ బాలాజీ, ఇరిగేషన్, డ్రైనేజీ శాఖల డీఈఈలు బీబీఎస్ గణపతి, జే.బాబూ నాయక్, ఏఓ కే.మురళీకృష్ణ, ఏఈలు రామ్ కుమార్, భోగాది జగత్, ఉపాధి పథకం ఏపీఓ ఎస్.రాజ్ కుమార్, నీటి సంఘాల అధ్యక్షులు తొట్టెంపూడి రాధాకృష్ణయ్య, గౌరిపర్తి సుబ్బారావు, నూకల నరేష్, ఆర్ఐ కృష్ణమోహన్, పంచాయతీ కార్యదర్శి గరికపూడి శైలజ, వీఆర్ఓ ప్రతిమ, కూటమి నాయకులు, ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## మాల మహానాడు నేతల మద్దతు కోరిన బీసీవై పార్టీ నేతలు



అవనిగడ్డ ప్రజాభూమి ప్రతినిధి
ఏప్రిల్ 11న బీసీవై పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ తలపెట్టిన ఆమరణ నిరాహారదీక్షకు మద్దతు పలికి బీసీ హక్కుల ఉద్యమంలో భాగస్వాములు కావాలని కృష్ణాజిల్లా మాల మహానాడు అధ్యక్షులు దోవా గోవర్ధన్ ను కలిసి మద్దతు కోరిన బీసీవై అవనిగడ్డ నియోజకవర్గ అధ్యక్షులు బొల్లా ఫణి బాబు, చల్లపల్లి మండల కన్వీనర్ రాజుపాటి నాగరాజు,బీసీల రక్షణ చట్టం, సమగ్ర కులగణన, చట్టసభల్లో 44 శాతం రిజర్వేషన్లు, వంటి 5 డిమాండ్లతో ఏప్రిల్ 11న మంగళగిరి బీసీవై పార్టీ కార్యాలయం వద్ద ఆ పార్టీ అధ్యక్షుడు తలపెట్టిన ఆమరణ నిరాహార దీక్షను విజయవంతం చేయమని కోరడం జరిగింది.

## సమాజంలో అసమానతలను విద్యతో తొలగించేందుకు మణి ప్రభాకరరావు కృషి

### -వక్కలగడ్డలో మణి ప్రభాకరరావు విగ్రహం ఆవిష్కరించిన ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

అవనిగడ్డ / చల్లపల్లి ప్రజా భూమి ప్రతినిధి



సమాజంలోని అసమానతలను విద్యతో దూరం చేసేందుకు కృషి చేసిన మహానీయుడు కొక్కిలిగడ్డ మణి ప్రభాకరరావు అని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. సోమవారం చల్లపల్లి మండలం వక్కలగడ్డలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు కొక్కిలిగడ్డ మణి ప్రభాకరరావు ప్రధమ వర్ధంతి సందర్భంగా వారి స్వగృహంలో శిష్యులు ఏర్పాటు చేసిన నూతన విగ్రహాన్ని బుద్ధప్రసాద్ ముఖ్య అతిధిగా విచ్చేసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆదర్శాలను ఆచరణలో పెట్టిన మహానుభావుడు మణి ప్రభాకరరావు అని, ఆయన జీవితం సమాజానికి ఆదర్శనీయమన్నారు. జీవించినంతకాలం సమాజ శ్రేయస్సుకై పాటుపడిన మహోన్నత వ్యక్తి అని, నిస్వార్థ సమాజ సేవకుని విగ్రహావిష్కరణకు ముఖ్యఅతిథిగా రావడం తనకు ఎంతో గర్వంగా ఉందన్నారు. సమాజంలో ఇలాంటి వారు అరుదుగా ఉంటారని, ఉపాధ్యాయ వృత్తిని బ్రతుకుతెరువుకు కాకుండా సమాజాభివృద్ధికి ఉపయోగించిన మంచి మనిషి మణి ప్రభాకరరావు అన్నారు. సమాజంలో కుటుంబ వ్యవస్థలే అస్తవ్యస్తంగా తయారవుతున్న తరుణంలో ఎలాంటి సంబంధం లేని ఏడుగురు విద్యార్థులను దత్తత తీసుకొని వారికి విద్యాబుద్ధులు నేర్పి, తన ఆస్తిని సైతం విద్యార్థులకు రాసిన గొప్ప గురువు అని కొనియా డారు. మణి ప్రభాకరరావు మాస్టారు ఎలాంటి సమాజాన్ని అయితే కోరుకున్నారో ఆ దిశగా వారి శిష్యులు ముందుకు సాగాలని హితవు పలికారు. మాస్టారి శిష్యులు ఆయన ఆస్తికే కాకుండా ఆశయాలకు, ఆదర్శాలకు కూడా వారసులు కావాలని సూచించారు. సమాజం కోసం పరితపించిన వ్యక్తి మణి ప్రభాకరరావు మాస్టారు అని, విద్య ద్వారానే సమాజానికి సేవ అవకాశం ఉందని నమ్మి ఎందరో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దిన మహనీయుడన్నారు. మణి ప్రభాకరరావు ఆశయాలను ముందుకు తీసుకువెళ్లే దిశగా వారి శిష్యులు కృషి చేయాలని సూచిం చారు. విశ్రాంత ఈఓఆ ర్డీ దాసి సీతారామరాజు, మాజీ పీఏసీఎస్ చైర్మన్ హనుమానుల సురేం ద్రనాథ్ బెనర్జీ, దేవభ క్తుని ప్రసాద్, మల్లిపెద్ది అజయ్ కుమార్, కొక్కి లిగడ్డ శివరామకృష్ణ, అల్లూరి బాబూ రావు, ప్రతిభ, వక్కలగడ్డ ఈశ్వరరావు (పసి), శిష్యులు బూసి శ్రీహరి బాబు, చిట్టూరి రామకృష్ణ, చిట్టూరి రవితేజ, లంకా వెంకటేశ్వరరావు, లుక్కా వీర ప్రసాద్, కుంపటి తులసిరామ్, కుంపటి నాగ గోపి నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, ఎంపీపీ కోట విజయ రాధిక, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ గొర్రెపాటి వెంకట రామకృష్ణ, పీఏసీఎస్ చైర్మన్లు యార్లగడ్డ సోమశేఖర ప్రసాద్ (లంకబాబు), మల్లుపెద్ది దుర్గామహేష్, రాష్ట్ర సచివాలయ న్యాయ శాఖ సంయు క్త కార్యదర్శి వెలగపల్లి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచులు సజ్జా వెంకటేశ్వరరావు, వల్లూరు ఉమా, ఏపీఎస్ ఐడీసీ డైరెక్టర్ పైడిపాముల కృష్ణకుమారి, విశాఖ డైరీ డైరెక్టర్ చిన్నం కోటేశ్వరరావు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు ముమ్మనేని రాజకుమార్, మాజీ అధ్యక్షులు నర్రా సాయిబాబు, యార్లగడ్డ శ్రీనివాసరావు, తాతినేని విజయసారథి, పరిశే మౌళి, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



## బందరు రాజకీయాల్లో ముక్కు నేలకు రాస్తావా.. చర్చకు సిద్ధమా?



### మాజీ మంత్రి పేర్ని నాని, ఆయన కుమారుడు కృష్ణమూర్తికి బహిరంగ సవాళ్లు విసిరిన కొరియర్ శ్రీను

మచిలీపట్నం, (ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా) రాజకీయ వారసత్వం, కుటుంబ గౌరవం, మరియు బందరు అభివృద్ధి పేరుతో జరుగుతున్న అక్రమాలపై సంచలన ప్రశ్నలు సంధిస్తున్నాం. ప్రజల పక్షాన నిలబడి, ప్రత్యక్ష సాక్ష్యాలతో అడుగుతున్న ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పే దమ్ము మీకుందా?తండ్రి పరువు రోడ్డున పడేసింది ఎవరు?పేర్ని కృష్ణమూర్తి మీ తండ్రి వివాహానికి సాక్ష్యం ఎవరు? మీ తండ్రి పరువును మీరే రోడ్డున పడేశారన్నది వాస్తవం కాదా?నవరసాలు పలికిస్తూ సినిమాలో అవకాశాల కోసం చూస్తున్నారా లేక రాజకీయాల కోసమా? రాజకీయ వారసుడిగా మీ నాన్న మిమ్మల్ని ఎందుకు గుర్తించలేదు?పెద్దాయన (పేర్ని కృష్ణమూర్తి) మనోవేదనతో మంచాన పడటానికి మీ ప్రవర్తనే కారణం కాదా? ఆయన తదనంతరం కనీసం ఆయన ఆనవాలు కూడా ఉండకూడదని ఆస్తులు అమ్మేసిన మాట నిజం కాదా?బినామీల బాగోతం - ఆస్తుల దందాకల్పనా టెక్స్టైల్స్‌ను అర్ధరాత్రి పూట ఎందుకు పగులగొట్టారు? లక్ష్మీ థియేటర్ డిస్మాంటిల్ పర్మిషన్ వెనుక ఉన్న అసలు రహస్యమేమిటి? ఆనాడు పని చేయని థియేటర్ నేడు 'నటేష్ కన్వెన్షన్'గా ఎలా మారింది?మీ అనుచరులు 2015లో చేసిన భూముల దందాను కాపాడటానికి మీరు, మీ కుమారుడు పడుతున్న తాపత్రయం బందరు ప్రజలకు తెలియదా?దోచుకున్న సొమ్మును కాపాడుకోవడానికే మీకు రాజకీయం అవసరమా? మీ కొడుకు మీ మాటే విననప్పుడు, బందరు ప్రజలపై ఆయన్ని ఎందుకు రుద్దుతున్నారు?కొల్లు రవీంద్రపై అసత్య ప్రచారాలు వద్దు కొల్లు రవీంద్ర ఏ ఒక్క కాపు సోదరుడికి హాని చేయలేదు. కానీ మీరు మాత్రం కక్షసాధింపు రాజకీయాలకు పాల్పడుతున్నారు.జనసేన కార్యకర్తలను కాపాడింది మీరు కాదు.. మీ బినామీల బాగోతం బయటపడుతుందనే భయంతోనే మీరు అక్కడకు వచ్చారు.నా సవాల్.. చర్చకు సిద్ధమా? నేను మాట్లాడిన వాటిలో ఒక్కటైనా తప్పు అని నిరూపిస్తే, నేను రాజకీయం వదిలేస్తాను.. ఈ బందరు నగరాన్ని వదిలి వెళ్ళిపోతాను. ఒకవేళ నిరూపించలేకపోతే, నువ్వు నీ కొడుకు కోనేరు సెంటర్లో ముక్కు నేలకు రాస్తారా? చర్చకు నేను సిద్ధం.. కోనేరు సెంటర్లో కూర్చుందాం.. మీరు వస్తారా?పెద్దాయన పేరు పెట్టుకున్నందుకు ఆయన బుద్ధులు రావాలి కానీ, ఇలాంటి కక్ష రాజకీయాలు కాదు. మీ ఇంటి సమీపం వరకు వచ్చిన జనసేన జెండా దిమ్మ.. త్వరలోనే మీ ఇంటి ముందుకు వస్తుందని కొరియర్ శ్రీను హెచ్చరించారు.

## నీటి భద్రతకు సమష్టిగా ముందడుగు వేద్దాం

- ఇప్పుడే కాపాడుదాం.. రేపటి తరాలకు భద్రత కల్పిద్దాం
- 100 రోజుల కార్యాచరణతో సత్ఫలితాలు సాధిద్దాం
- ఏప్రిల్ 6 నుంచి జులై 14 వరకు 100 రోజుల ప్రత్యేక కార్యక్రమాలు
- విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి,
విజయవాడ:
నీటి వనరుల పరిరక్షణ, సమర్థ వినియోగం, భవిష్యత్ తరాలకు తగిన నీటి భద్రత కల్పించాలనే లక్ష్యంతో ప్రారంభమైన జలధార- నీటి భద్రత - సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమం విజయవంతానికి సమష్టిగా ముందడుగు వేద్దామని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.జల వనరుల శాఖ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీ కేశినేని శివనాథ్, కలెక్టర్ లక్ష్మీశ.. అధికారులతో కలిసి నీటి భద్రత-సాగు నీటి సంఘాల బాధ్యతకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఎంపీ శివనాథ్ మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి దార్శనికతతో నీటి భద్రతపై ప్రత్యేకంగా దృష్టిసారించారని.. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పటిష్ట కార్యాచరణతో జల వనరుల పరిరక్షణకు కృషిచేద్దా మన్నారు. గౌరవ సీఎం నేతృత్వంలో ఇప్పటికే జల భద్రతకు ఎన్నో కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని.. ఇప్పుడు ఈ కార్యక్ర మాన్ని కూడా విజయవంతం చేద్దామని పేర్కొన్నారు.కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ.. ఏప్రిల్ 6 నుంచి జులై 14 వరకు 100 రోజుల కార్యక్రమం జరగనుందని.. నీటి సంరక్షణ, భూగర్భ జల పునరుద్ధరణపై ప్రత్యేకంగా దృష్టిసారించి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సమీకృత నీటి నిర్వహణ, చెరువులు-కాలువల పునరుద్ధరణ, చెరువుల అనుసంధానం, నీటి సంరక్షణ విధానాలు, పచ్చదనం పెంపొందించడం, గ్రామ నీటి బడ్జెట్ లక్ష్యాలతో ఈ కార్యక్రమాలను నిర్వ హించ నున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. భాగస్వామ్య పక్షాలు క్రియాశీలంగా పాల్గొని వీటిని విజయవంతం చేయాలని పేర్కొన్నారు.కార్యక్రమంలో జిల్లా నీటి వనరుల అధికారి (డీడబ్ల్యూఆర్‌వో) పి.రామచంద్రరావు, ఈఈ రామకోటయ్య, డీఈ బాబురావు, జల వనరుల శాఖ సిబ్బంది త పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి పీజీఆర్ఎస్‌కు 97 అర్జీలు

- ప్రతి అర్జీపైనా ప్రత్యేక దృష్టిపెట్టాలి
- గడువులోగా సమస్యకు పరిష్కారం చూపాలి
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి,
విజయవాడ:
ప్రజల నుండి వచ్చిన ప్రతి అర్జీ ప్రభుత్వంపై ఉన్న విశ్వాసానికి ప్రతీక అని, ఆ విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం ప్రతి అధికారి బాధ్యత అని, జిల్లాస్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కు 97 అర్జీలు వచ్చాయని, ప్రతి అర్జీపైనా ప్రత్యేక దృష్టిపెట్టాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, డీఆర్‌వో ఎం.లక్ష్మీన రసింహం తదితరులతో కలిస జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖకు 17, పోలీసు శాఖకు 14, రెవెన్యూ శాఖకు 11, వైద్య ఆరోగ్యానికి 8 అర్జీలు వచ్చాయన్నారు. అదేవిధంగా విభిన్న ప్రతిభావంతులు, విద్య, పంచాయతీరాజ్ శాఖలకు అయిదేసి చొప్పున అర్జీలు వచ్చినట్లు వివరించారు. వ్యవసాయం, గృహ నిర్మాణం, ఇరిగేషన్, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్, ఆర్ అండ్ బీ, భవనాలు, నైపుణ్యాభివృద్ధి, సాంకేతిక విద్యకు రెండు చొప్పున అర్జీలు రాగా విద్యుత్, జెడ్పీ సీఈవో, పౌర సరఫరాలు, ఎండోమెంట్, మత్స్య, అడవులు, కార్మిక, మార్కెటింగ్, కాలుష్య నియంత్రణ, ఆర్ఐవో, గ్రామీణ నీటి సరఫరా, ఎస్సీ కార్పొరేషన్, సాంఘిక సంక్షేమ శాఖలకు ఒక్కో అర్జీ వచ్చినట్లు వివరించారు.పెండింగ్‌లో ఉన్న అర్జీలపై అధికారులు క్రమంతప్పకుండా ఫాలోఅప్ చేయాలని, సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని.. ప్రజల నుండి అందిన ప్రతి అర్జీని నిశితంగా పరిశీలించి, సమస్యల మూల కారణాలను గుర్తించి, శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు.కార్యక్రమంలో పీజీఆర్ఎస్ నోడల్ అధికారి జి.జ్యోతి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ను సన్మానించిన జాయింట్ కలెక్టర్ వివిధ శాఖల అధికారులు



కృష్ణా మచిలీపట్నం
(ప్రజా భూమి ప్రతినిధి)
జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కలెక్టరేట్ లో పీజిఆర్ఎస్ మీటింగ్ హాల్లో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ని ఘనంగా సన్మానించిన జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్ డి ఆర్ ఓ కే.చంద్రశేఖర రావు ఏవిధ శాఖల జిల్లా అధికారులు

## బొమ్మిడి నారాయణస్వామికి బీజేపీ జిల్లా జనరల్ సెక్రెటరీ బాధ్యతలు



మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి
భారతీయ జనతా పార్టీ (బీజేపీ) కృష్ణా జిల్లా రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీగా బొమ్మిడి నారాయణ స్వామిని నియమిస్తూ అధిష్ఠానం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు నియామక పత్రాన్ని జిల్లా అధ్యక్షులు తాతనేని శ్రీరామ్ మరియు యిర్రింకి నాగ శ్రీనివాసు నాయుడు చేతుల మీదుగా నారాయణస్వామికి అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ, పార్టీ పట్ల అంకితభావంతో పనిచేస్తున్న నారాయణ స్వామికి ఈ బాధ్యతలు అప్పగించడం సముచితమని తెలిపారు. గతంలో పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ, కేడర్‌ను సమన్వయం చేస్తూ పనిచేసిన ఆయన అనుభవం, నాయకత్వ లక్షణాలు పార్టీ బలోపేతానికి దోహదపడతాయని పేర్కొన్నారు.జిల్లాలో పార్టీ విస్తరణకు, గ్రామ స్థాయి నుండి పట్టణ స్థాయి వరకు బీజేపీ కార్యకలాపాలను మరింత వేగవంతం చేయడంలో నారాయణ స్వామి కీలక పాత్ర పోషిస్తారని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యంగా యువతను పార్టీ వైపు ఆకర్షించడం, ప్రభుత్వ విధానాలను ప్రజలకు చేరవేయడం, బూత్ స్థాయి కమిటీలను బలోపేతం చేయడం వంటి అంశాల్లో ఆయన ముందుండి పనిచేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా బొమ్మిడి నారాయ ణ స్వామి మాట్లాడుతూ, పార్టీ నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, కృష్ణా జిల్లాలో బీజేపీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రతి కార్యకర్తతో సమన్వయం చేసుకుంటూ పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తానని, గ్రామ స్థాయిలో పార్టీని ప్రజలకు చేరువ చేసే కార్యక్రమాలను చేపడతానని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాగలింగం అయోధ్య రాము, పుప్పాల రాము, గోరంట్ల ప్రసాద్ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మీ సమస్య పరిష్కారానికి నా భరోసా

- అర్జీదారులతో నేరుగా ఫోన్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ డా. జి.లక్ష్మీశ
- జిల్లాలో విజయవంతంగా అమలవుతున్న పీజీఆర్ఎస్ వ్యవస్థ
- సత్వర పరిష్కారంతో పాటు సంతృప్తికర సేవలందించే దిశగా చర్యలు



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
జిల్లాలో ప్రజల సమస్యలను వేగంగా, పారదర్శకంగా పరిష్కరించేందుకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం సమర్థవంతంగా అమలవుతోంది. జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ఆధ్వర్యంలో జిల్లా అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తూ, ప్రజల నుంచి అందుతున్న అర్జీలకు తక్షణ స్పందన ఇవ్వడమే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. జిల్లా, డివిజన్, మండలం, మునిసిపల్ స్థాయిలలో ప్రతి సోమవారం నిర్వహించే పీజీఆర్ఎస్ కార్యక్రమం ద్వారా ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువెళ్లే అవకాశం పొందుతున్నారు. అదనంగా 1100 హెల్ప్‌లైన్, మీకోసం వెబ్‌సైట్, సీఎంవో వంటి వివిధ మార్గాల ద్వారా కూడా అర్జీలు వస్తుండగా.. వాటిని సమగ్రంగా పరిశీలించి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి అర్జీపై నాణ్యమైన, సంతృప్తికర పరిష్కారం అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. సమస్య పరిష్కారం మాత్రమే కాకుండా అర్జీదారుల సంతృప్తి స్థాయిని కూడా తెలుసుకునే విధంగా కలెక్టర్ స్వయంగా ఫోన్ ద్వారా వారితో మాట్లాడుతున్నారు. ఈ విధానం ద్వారా పరిష్కార ప్రక్రియపై ప్రజల నమ్మకం మరింత బలపడుతోంది.తాజాగా 17 అర్జీలకు సంబంధించిన అర్జీదారులతో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ నేరుగా ఫోన్‌లో మాట్లాడి, వారి సమస్యల పరిష్కార స్థితి, అందించిన సేవలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ చర్యలు ప్రజల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ సంకల్పాన్ని ప్రతిబింబిస్తున్నాయి. జిల్లా పరిపాలన ప్రజల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని, సమయానుకూలంగా, సమర్థవంతంగా పరిష్కరించేందుకు కట్టుబడి ఉందని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు.

## ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన అర్జీదారులతో మాట్లాడిన కలెక్టర్

మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి:



రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయానికి అర్జీలు పెట్టుకున్న నలుగురితో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సోమవారం మధ్యాహ్నం స్వయంగా మాట్లాడారు. బాపులపాడు మండలం కొత్తపల్లి గ్రామం నివాసి వాసిరెడ్డి సూర్యప్రసాద్, గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం చెందిన గంజి భాస్కరరావు, మొవ్వ మండలం నిడుమోలు గ్రామానికి చెందిన బత్తిన ఈశ్వరరావు, పెనమలూరు మండలం ఫోరంకి గ్రామానికి చెందిన తాడిగడప నివాసి దుర్గాప్రసాద్ భూ విభజన, ఎస్సీ బ్యాక్లాగ్ ఖాళీ నియామకం, భూముల నష్టపరిహారం, నిషేధిత జాబితా నుండి భూముల తొలగింపు అంశాలపై పరిష్కారం కోసం దరఖాస్తులు పెట్టుకున్నారు.ఈ విషయమై జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో అర్జీదారుల సమస్యను ఎంతో ఓపికగా ఆలకించి అందుబాటులో ఉన్న రికార్డులను పరిశీలించి వారికి అర్థమయ్యే విధంగా వివరించి ఎండార్స్మెంట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో మీ కోసం నోడల్ అధికారి విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ పోతురాజు పాల్గొన్నారు.

Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at West Godavari and published at D. No.11-12-124, Nawabpetcolony,3rd Division, Eluru editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1219.cell:9502116677



## ఏఎంసి చైర్మన్ పల్లి మంగాదేవికి ఎంపీ హరీష్ మాధుర్ అభినందనలు

**ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట**

కొత్తపేట అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ (ఏఎంసి) చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన పల్లి మంగాదేవికి అమలాపురం పార్లమెంట్ సభ్యుడు గంటి హరీష్ మాధుర్ అభినందనలు తెలిపారు. ఇటీవల రావులపాలెంలో జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఢిల్లీలో పార్లమెంట్ సమావేశాలు కొనసాగుతున్న నేపథ్యంలోఎంపీ హాజరు కాలేకపోయారు. ఈ నేపథ్యంలో సోమవారం వానపల్లి గ్రామంలో పల్లి భీమారావు స్వగృహానికి విచ్చేసిన ఎంపీ హరీష్ మాధుర్, చైర్మన్ పల్లి మంగాదేవిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా పల్లి భీమారావు--మంగాదేవి దంపతులను శాలువ కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చెల్లి అశోక్, పోలబత్తుల సుబ్రహ్మణ్యం, గనిశెట్టి వీరేష్, నూకల వీరన్న, సిద్ధబత్తుల బహుదూర్, అప్పారి శ్రీను, అంబటి సాగర్ తదితరులు పాల్గొన్నారు. మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేసి రైతులకు ఉపయోగపడేలా పనిచేయాలని ఎంపీ హరీష్ మాధుర్ ఈ సందర్భంగా సూచించారు.

## మంత్రి లోకేష్‌తో ఎమ్మెల్యే సత్యప్రభ భేటీ

### నియోజకవర్గ అభివృద్ధిపై చర్చించిన ప్రత్తిపాడు ఎమ్మెల్యే



**ప్రజాభూమి ప్రతినిధి - ప్రత్తిపాడు**

ప్రత్తిపాడు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఎమ్మెల్యే శ్రీమతి వరుపుల సత్యప్రభ రాజా చురుకైన అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం ఉండవల్లిలోని నివాసంలో రాష్ట్ర విద్య, ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్‌ను ఆమె మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలోని పలు కీలక పెండింగ్ పనులు, మౌలిక సదుపాయాల కల్పనపై మంత్రితో సుదీర్ఘంగా చర్చించారు. ఈ భేటీలో ప్రత్తిపాడు నియోజకవర్గానికి సంబంధించి పలు ప్రధాన విన్నపాలను మంత్రి దృష్టికి ఎమ్మెల్యే తీసుకెళ్లారు నియోజకవర్గంలో దెబ్బతిన్న అంతర్గత రహదారుల పునర్నిర్మాణం, ప్రతి గ్రామానికి రక్షిత తాగునీటి సదుపాయం కల్పించాలని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు, విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణాన్ని అందించాలని స్థానిక యువతకు ఐటీ మరియు ఇతర రంగాలలో ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు ఎమ్మెల్యే వివరించిన సమస్యలపై మంత్రి లోకేష్ సానుకూలంగా స్పందించారు. కూటమి ప్రభుత్వ హయాంలో ప్రాధాన్యత క్రమంలో అన్ని సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం ఉంటుందని, త్వరలోనే సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహిస్తామని మంత్రి స్పష్టం చేసినట్లు ఎమ్మెల్యే సత్యప్రభ పేర్కొన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా, ప్రత్తిపాడును అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు.

## విధ్వంసం, అహంకారమే జగన్ నైజం: యనమల రామకృష్ణుడు ధ్వజం

**ప్రజాభూమి ప్రతినిధి - తుని**



మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి రాష్ట్ర ప్రయోజనాలపై ఇసుమంతైనా ఆలోచన లేదని, విధ్వంసం మరియు అహంకారమే ఆయన నైజమని మాజీ ఆర్థిక మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. 'మావిగన్' పేరుతో జగన్ మరోమారు ఆంధ్రప్రదేశ్ పై విషం చిమ్ముతున్నారని, దీనివల్ల ఆయన అసలు స్వరూపం బయటపడిందని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రేయింబవళ్ళు శ్రమిస్తూ రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తుంటే, దానిని జీర్ణించుకోలేక జగన్ అడుగడుగునా మోకాలడ్డుతూ ద్రోహం చేస్తున్నారని ధ్వజమెత్తారు. గత ఐదేళ్ల విధ్వంసకర పాలనకు 2024 ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా జగన్ వక్రబుద్ధి మారలేదని యనమల విమర్శించారు. శాశ్వత రాజధానిగా అమరావతికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చట్టబద్ధత కల్పిస్తుంటే, దానిని అడ్డుకోవడానికే 'మావిగన్' నాటకానికి తెరలేపారని ఆరోపించారు. గతంలో మూడు రాజధానుల పేరుతో ప్రజలు చెంప చెల్లుమనిపించినా జగన్‌కు గుణపాఠం రాలేదన్నారు. రాజధాని వంటి కీలక అంశంలో సొంత పార్టీ నేతల భావాలను కూడా గౌరవించకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని, రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీస్తున్న జగన్ నాయకుడిగా ఉండటానికి ఏమాత్రం అనర్హుడని యనమల రామకృష్ణుడు స్పష్టం చేశారు.

## నీటి భద్రతతోనే సుస్థిర అభివృద్ధి: యనమల రాజేష్




**ప్రజాభూమి ప్రతినిధి - తుని**

తుని మండల పరిషత్ కార్యాలయంలో 'నీటి భద్రత - సాగు నీటి సంఘాల భద్రత' అనే అంశంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు మరియు తుని నియోజకవర్గ శాసనసభ్యురాలు, ప్రభుత్వ విప్ యనమల దివ్య ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న యనమల రాజేష్ మాట్లాడుతూ, వ్యవసాయ రంగానికి సాగునీరు ప్రాణాధారమని, సాగునీటి సంఘాలను బలోపేతం చేయడం ద్వారానే రైతులకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు. నీటి వనరుల సంరక్షణ మరియు వినియోగంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఆయన కోరారు. ఎంపీపీ బొప్పన రాము మరియు తుని మండల టీడీపీ అధ్యక్షుడు చింతంనీడి అబ్బాయి మాట్లాడుతూ, సాగునీటి సరఫరాలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారులు, కార్యదర్శులు, తెలుగుదేశం పార్టీ మరియు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. క్షేత్రస్థాయిలో నీటి భద్రతను పర్యవేక్షించడంలో అధికారుల పాత్ర కీలకమని, రైతు సంఘాలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని నాయకులు ఈ సందర్భంగా సూచించారు.

## పెద్దమట్టపల్లి సచివాలయాన్ని సందర్శించిన ఎంపీపీ, సీపీఎం బృందం

**ప్రజాభూమి ప్రతినిధి - వి.ఆర్.పురం.**



మండల పరిధిలోని పెద్దమట్టపల్లి సచివాలయాన్ని సోమవారం ఎంపీపీ కారం లక్ష్మి, సీపీఎం బృందంతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా సచివాలయ పనితీరుపై స్థానిక ప్రజలు ఎంపీపీ కు ఫిర్యాదుల వెల్లువ కురిపించి, సచివాలయ కార్యదర్శి వైఖరిపై ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రజల ఫిర్యాదులపై ఎంపీపీ కారం లక్ష్మి తీవ్రంగా స్పందిస్తూ సచివాలయ వ్యవస్థ ఉద్దేశమే ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించడమని, కానీ ఇక్కడ పరిస్థితి దానికి విరుద్ధంగా ఉందని మండిపడ్డారు. ?ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించాల్సిన కార్యదర్శి, విధి నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని, ప్రభుత్వ నిధులను పక్కదారి పట్టించడమే కాకుండా, పేద ప్రజల నుంచి ముక్కుపిండి డబ్బులు వసూలు చేయడం వంటి?అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న సచివాలయ కార్యదర్శిపై ఉన్నతాధికారులు తక్షణమే విచారణ జరపాలని ఎంపీపీ డిమాండ్ చేశారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న సదరు అధికారిని తక్షణమే విధులనుంచి తొలగించాలని ఆమె కోరారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఇటువంటి అవినీతి చర్యలను సహించేది లేదని, అవసరమైతే ఉన్నత స్థాయి అధికారులకు ఫిర్యాదు చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ?ఈ కార్యక్రమంలో ఎంపీపీతో పాటు ఎంపీటీసీ ప్రదీప్ కుమార్, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సున్నం రాజులు, జిల్లా కమిటీ సభ్యులు సోయం చిన్నబాబు, మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు పంకు సత్తిబాబు, నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# హైకోర్టు ఆదేశాలతో కదిలిన యంత్రాంగం

### రావులపాలెంలో హైవే ఆక్రమణల తొలగింపుకు శ్రీకారం

**ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట**



డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముఖ ద్వారం రావులపాలెంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ జామ్ సమస్య, ట్రాఫిక్ సమస్య పరిష్కారంలో భాగంగా సర్వీస్ రోడ్డులో ఉన్న ఆక్రమణలు తొలగించమని హైకోర్టు ఆదేశాలు జారీచేసింది. ఎట్టకేలకు రాష్ట్ర హైకోర్టు ఆదేశాలతో రావులపాలెం సెంటర్‌లో హైవే ఆక్రమణల తొలగింపుకు అధికారులు సోమవారం శ్రీకారం చుట్టారు. గత కొంతకాలంగా ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యలు, ప్రమాదాల నేపథ్యంలో కోర్టు జోక్యం చేసుకోవడంతో అధికార యంత్రాంగం రంగంలోకి దిగింది. హైవే, రెవెన్యూ, గ్రామ పంచాయతీ శాఖల అధికారులు సమన్వయంతో, రావులపాలెం పోలీసుల భద్రత మధ్య మూడు జెసిబిలతో ఆక్రమణల తొలగింపు పనులు ప్రారంభించారు. హైవే ఇరువైపులా ఏర్పాటు చేసిన రేకుల షెడ్లు, తాత్కాలిక కట్టడాలను కూల్చివేస్తున్నారు. ఉదయం 9 గంటల సమయంలో పనులు ప్రారంభమైనప్పటికీ, మధ్యలో భారీ వర్షం కురవడంతో కొంతసేపు నిలిపివేశారు. అనంతరం వర్షం తగ్గగానే తిరిగి చర్యలు కొనసాగించారు. ఇదివరకే హైవే అధికారులు ఆక్రమణదారులకు నోటీసులు జారీ చేసి, ఏప్రిల్ 5లోపు స్వచ్ఛందంగా తొలగించుకోవాలని సూచించారు. కొందరు ఆ మేరకు తమ నిర్మాణాలను స్వయంగా తొలగించుకోగా, మిగిలిన వాటిని అధికారులు మార్కింగ్ చేసి జెసిబిలతో కూల్చివేస్తున్నారు. హైవే శుభ్రపరిచే చర్యలను ప్రజలు, ప్రయాణికులు స్వాగతిస్తున్నారు. అయితే భవిష్యత్తులో మళ్లీ ఆక్రమణలు జరగకుండా డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేయాలని, సర్వీస్ రోడ్లను విస్తరించాలని స్థానికులు కోరుతున్నారు. రావులపాలెం సెంటర్ కోనసీమకు కీలక ప్రవేశ ద్వారం కావడంతో నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ముఖ్యంగా ప్రతి శనివారం వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనానికి లక్షలాది భక్తులు రావడంతో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా మారుతోంది. ఫ్లైఓవర్ సౌకర్యం లేకపోవడంతో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుని ప్రాణ నష్టం కూడా సంభవిస్తున్నది. ఇలాంటి పరిస్థితుల్లో జొన్నాడ వంటి చిన్న ప్రాంతాల్లో ఫ్లైఓవర్లు నిర్మిస్తూనే, రావులపాలెంను విస్మరించడంపై ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. కొంతమంది రాజకీయ నాయకుల అడ్డంకుల వల్ల ఫ్లైఓవర్ నిర్మాణం ఆలస్యం అవుతోందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తరచూ జరుగుతున్న ప్రమాదాలు, ట్రాఫిక్ ఇబ్బందులపై కొందరు హైకోర్టును ఆశ్రయించగా, కోర్టు తీవ్రంగా స్పందించి వెంటనే ఆక్రమణలు తొలగించాలని ఆదేశించింది. దీంతో అధికారులు వేగంగా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో హైవే అధికారులు, రావులపాలెం తహసీల్దార్ ముక్తేశ్వరరావు, కొత్తపేట డిఎస్పి సుంకర మురళీమోహన్, టౌన్ సిఐ శేఖర్ బాబు, పోలీస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి ఎల్. దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోదీ నాయకత్వంలో బీజేపీ అతిపెద్ద రాజకీయ శక్తిగా ఎదిగింది

**ప్రజాభూమి ప్రతినిధి - వి.ఆర్.పురం.**



నరేంద్ర మోదీ నాయకత్వంలో బీజేపీ దేశంలోనే అతిపెద్ద రాజకీయ శక్తిగా ఎదిగిందనీ, బీజేపీ ప్రవేశ పెట్టిన ప్రభుత్వ ఫలాలు సమాజంలో ఆఖరి వరుసలో ఉన్న వ్యక్తికి కూడా అందేలా చూడాలని కార్యకర్తలకు బీజేపీ మండల అధ్యక్షులు ముత్యాల రాంబాబు పిలుపునిచ్చారు. మండల అధ్యక్షులు ముత్యాల రాంబాబు ఆధ్వర్యంలో సోమవారం బీజేపీ 46వ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా భారత్ మాతాకీ జై అంటూ పార్టీ నినాదాలతో జండా ఎగరవేసి, ఆవిర్భావ దినోత్సవంని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన పార్టీ కార్యకర్తలకు పలు సూచనలు ఇచ్చారు. "మన ఊరు మన జెండా" ప్రతి గ్రామంలో బిజెపి జెండా దిమ్మ ఏర్పాటు చేయాలని, కేంద్ర పథకాలపై ప్రజలో అవగాహన కల్పించాలని, "జనతా వారధి " ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలనీ, "మనసులో మాట" విద్యార్థులకు మంకీ బాతును చెరువు చేసి జాతీయ చైతన్యం పెంపొందించేలా కృషి చేయాలని కార్యకర్తలకు సూచనలు చేశారు. ఉయిక రత్తయ్య (మండల సెక్రెటరీ) సొంది నాగేశ్వర రావు (గిరిజనమోర్చా), కామేశ్వరి (జిల్లా కార్యదర్శి), సన్యాసి మల్లయ్య సీనియర్ నాయకులు, ఉయిక శంకరయ్య యువమోర్చా అధ్యక్షులు, ఉయిక పండు, వీ దుర్గారావు, వీ మల్లేష్, ముత్యాలశంకర్ కుందూరి పావనిపాల్గొన్నారు.

## కొత్తపేటలో ఘనంగా బీజేపీ46వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

**ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట**




భారతీయ జనతా పార్టీ (బీజేపీ) 46వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు కొత్తపేట మండలంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. మండల అధ్యక్షుడు సంపతి కనకేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభంలో స్థానిక బోడిపాలెం వంతెన సెంటర్ వద్ద పార్టీ జెండాను ఎగురవేసి నాయకులు వందన సమర్పణ చేశారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టి పరస్పరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాలూరి సత్యానందం మాట్లాడుతూ, దేశసేవ, దేశాభివృద్ధే లక్ష్యంగా ప్రారంభమైన బీజేపీ నేడు కోట్లాది భారతీయుల ఆశయాలకు ప్రతిబింబంగా నిలిచిందన్నారు. సిద్ధాంతం - సేవ - సమర్పణ అనే మార్గదర్శకాలతో ముందుకు సాగుతూ, అటల్ బిహారీ వాజపేయి, లాల్ కృష్ణ అద్వానీ, నరేంద్ర మోదీ వంటి నాయకుల స్ఫూర్తితో దేశాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్నామని పేర్కొన్నారు. "సబ్కా సాథ్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్" అనే మహత్తర లక్ష్యంతో గ్రామ స్థాయి నుంచి దేశ స్థాయి వరకు ప్రతి భారతీయుడి జీవితంలో మార్పు తీసుకురావడమే పార్టీ ధ్యేయమని తెలిపారు. అభివృద్ధి, పారదర్శకత, సుస్థిరతకు కట్టుబడి పనిచేస్తున్న పార్టీగా బీజేపీ నిలుస్తోందన్నారు. ఈ సందర్భంగా పార్టీ స్థాపకులు, నాయకులు, అలాగే అహర్నిశలు కృషి చేస్తున్న ప్రతి కార్యకర్తకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గొలకోటి వెంకటేశ్వరరావు, బీజేపీ యువమోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి పాలూరి జయప్రకాష్ నారాయణ, సీనియర్ నాయకులు కోటిపల్లి సుబ్రహ్మణ్యం, మండల ఉపాధ్యక్షుడు సబ్బవరపు సత్యనారాయణ, కముజు శివ, అన్యం సత్యనారాయణ, కిసాన్ మోర్చ నాయకులు ఉద్దరాజు ప్రసాదరాజు, కోటిపల్లి దామోదర్, యువమోర్చ మండల అధ్యక్షుడు వలపశెట్టి కిరణ్, మైనారిటీ మోర్చ మండల అధ్యక్షుడు అజ్జరపు సత్యనారాయణ, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై అందిన అర్జీలను ప్రత్యేక దృష్టితో పరిష్కారించాలి

### జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్

**ప్రజాభూమి ప్రతినిది - కాకినాడ**



పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందిన అర్జీలను ప్రత్యేక దృష్టితో పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ అధికారులను ఆదేశించారు. జిల్లా స్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమం, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలు సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగాయి. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్.. జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, సీపీవో పీ.త్రినాథ్, డీఆర్డీఏ పీడీ జి.శ్రీనివాసు, డీఎల్డీవో వాసుదేవరావు తదితర అధికారులతో కలిసి హాజరై, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు, వినతులు స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం, సమగ్రమైన విచారణ చేపట్టి తగిన పరిష్కారం అందించాలని ఆయా శాఖల అధికారులను జేసీ ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, కార్డులలోని పేర్లు మార్పులు చేర్పులు, పింఛన్లు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, మురికి కాలువలపై ఆక్రమణలు తొలగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం వంటి అంశాలపై మొత్తం -396 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందిన అర్జీలకు అధికారులు ప్రాధాన్యతను ఇచ్చి ప్రత్యేక దృష్టితో పరిస్కరించాలన్నారు. రీ ఓపెన్ చేసిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, అర్జీదారులకు సంతృప్తికరమైన సమాధానాలు ఇవ్వాలని ఆదేశించారు. శాఖల వారిగా పరిష్కరించిన అర్జీల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు జేసీ సూచించారు.

రెవెన్యూ క్లినిక్ కు 10 అర్జీలు..

రెవిన్యూశాఖలో సమస్యల పరిష్కారం నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి వారం నిర్వహిస్తున్న రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం సోమవారం పీజీఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ వివేకానంద హాలు పైన జరిగింది. ఈ కార్యక్రమంలో డీఆర్వో డా.టి.తిప్పే నాయక్.. కెఆర్ఆర్సీ ఎస్డీసీ జి.రత్నమణి, సర్వే అధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే, భూముల వివరాలు ఆన్ లైన్ లో నమోదు, జాయింట్ ఎల్పీఎంలు, 22ఏలోని భూములు, సర్వే నెంబర్లు ఇతర రెవెన్యూ అంశాలపై మొత్తం10 అర్జీలు అందాయని డీఆర్వో తిప్పే నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి తిప్పే నాయక్.. రెవెన్యూ డివిజన్ అధికారులు, అన్ని మండలాల తహశీల్దార్లతో అర్జీల పరిష్కార పురోగతిపై సమీక్ష నిర్వహించి ఈ అర్జీలను గడువులోపు పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమాలలో అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు, అన్ని మండలాల తహశీల్దార్లు, సర్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విఆర్ పురం ఎస్ఐ ని మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మార్పీఎస్ బృందం



**ప్రజాభూమి ప్రతినిధి - వి.ఆర్.పురం.**

కొత్తగా విఆర్‌పురం మండలానికి వచ్చిన ఎస్ఐ సాదిక్‌ను సోమవారం విఆర్ పురం బీసీ కాలనీ గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ సభ్యుల బృందం ఆయనను కలిసి శాలువాతో సత్కరించి, స్వీట్స్ అందించారు. ఈకార్యక్రమంలో గడ్డం వెంకటేశ్వరరావు, గడ్డం కృపారావు, గడ్డం సుధాకర్, ములకలపల్లి సరోజిని, బింగి విష్ణుమూర్తి, ఎమ్మార్పీఎస్ యూత్ గడ్డం కిరణ్, గడ్డం పవన్, తుంగ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త దేవాలయాల నిర్మాణం కంటే జీర్ణోదరణ ఉత్తమం



**ప్రజాభూమి ప్రతినిధి - తాళ్లపూడి**

నూతన దేవాలయాల నిర్మాణం కంటే దేవాలయాల జీర్ణవర్ధరణ చేయటం మరింత పుణ్య కార్యక్రమంగా శాస్త్రాలు చెబుతున్నాయని వైఖసన ఆగమ శాస్త్ర రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ఖండవల్లి సూర్య నారాయణాచార్యులు పేర్కొన్నారు. తాళ్లపూడి మండలం అన్నదేవరపేట గ్రామంలో గల పురాతన సీతారామచంద్ర స్వామి దేవాలయానికి పునర్నిర్మాణపు పనులు చేపట్టడానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంలో దేవాలయంలోని సీతారామ, హనుమత్ విగ్రహ మూర్తులను ప్రక్కనే ఉన్న రామమందిరంలో ప్రతిష్టించారు. ఈ నేపధ్యంలో ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించారు. రానున్న పుష్కరాల సంధర్బంగా టీడీపీ ప్రభుత్వ హయాంలో దేవాలయాలకు మహార్దశ కలగ నుందని చెప్పవచ్చు. దీనిలో భాగంగానే అన్నదేవరవపేటలోని పురాతన ఆలయ పునర్జీవనం పొందనుంది. సుమారు 80 లక్షల రూపాయలు పుష్కర గ్రాంట్ మంజూరై నట్లు దేవాదాయ శాఖ ఈ.ఓ ఎం వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ నేపథ్యం లో గ్రామ ప్రముఖులు అల్లూరి విక్రమాదిత్య మాట్లాడుతూ అప్పట్లో యలమ దొరలు నిర్మించారని, ఆలయాన్ని పునర్నిర్మించే అవకాశం అన్నదేవరపేట వాసులకు వచ్చిందని, విద్య, ఐ.టి.శాఖ మాత్యులు నారా లోకేష్ ఆశీస్సులతో దేవాలయానికి మంచిరోజులు రానున్నాయని, ఆ భగవంతుని ఆసిస్సులు అందరికి ఉండాలని ఆయన ఆకాంక్షించారు. విగ్రహ ప్రతిష్ఠ పూజ కార్యక్రమాలలో గ్రామస్థులు, కూటమి నాయకులు పాల్గొన్నారు. బిక్కవోలు కేశవ రామాచార్యులు, పెద్దిట్టీ శ్యామ్ సోదరులు పూజా కార్యక్రమలు చేపట్టారు.

# నిడదవోలు నారాయణ విద్యార్థులకు స్నాతకోత్సవం

**ప్రజా భూమి ప్రతినిధి-నిడదవోలు**

నిడదవోలు స్థానిక రామ్ నగర్ నారాయణ ఒలింపియాడ్ స్కూల్‌లో ప్రైమరీ విద్యను పూర్తి చేసుకుని హైస్కూల్ విద్యలోకి అడుగుపెడుతున్న 5వ తరగతి విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలో ముఖ్య అతిథిగా విచ్చేసిన క్లస్టర్ ప్రిన్సిపాల్ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే సర్టిఫికెట్లు, మెమోంటోలు మరియు స్నాతకోత్సవ పట్టాలను అందజేసి వారిని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పాఠశాల స్థాయిలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో చదువు పట్ల మరింత ఆసక్తి పెరగడమే కాకుండా, వారిలో దాగి ఉన్న ప్రతిభ బయటకు వస్తుందని, ఇది భవిష్యత్తులో వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి ఎంతో తోడ్పడుతుందని హర్షం వ్యక్తం చేశారు. ప్రైమరీ విద్యలో



సాధించిన విజయాలను స్ఫూర్తిగా తీసుకుని, హైస్కూల్ విద్యలో కూడా విద్యార్థులందరూ అంకితభావంతో చదివి అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసిస్తూ వారిని తగిన విధంగా ప్రోత్సహిస్తున్న నారాయణ విద్యా విధానంను వక్తలు కొనియాడారు. విద్యార్థులు తరగతి గదిలో క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తున్న విధానమును మరియు సహ విద్యార్థులతో మెలిగిన కొన్ని సందర్భాలను విద్యార్థులకు బోధించే ఉపాధ్యాయులు కళ్ళకు కట్టినట్లు విచ్చేసిన తల్లిదండ్రులకు వర్ణించారు. తల్లిదండ్రులు ఆనంద పరవశ్యమయ్యారు. ఈ సందర్భంగా డిగ్రీ పట్టా తీసుకొని వాస్తవ ప్రపంచంలో ఉద్యోగ ప్రయత్నం చేయాల్సిన పరిస్థితులను కళ్ళకు కట్టినట్లుగా సంస్థల ప్రి ప్రైమరీ కో-ఆర్డినేటర్ సాహితీ వివరించారు. నారాయణ పాఠశాలలో విద్యార్థులను ప్రోత్సహించేందుకు మరియు ఎటువంటి పోటీపరిక్షలనైనా ధృఢంగా ఎదుర్కొని, విజయం సాధించేందుకు నారాయణ విద్యా విదానం రూపొందిందని సంస్థల డి.జి.ఎం.రామిరెడ్డి అన్నారు. తల్లిదండ్రులకు తమపిల్లలు చిన్ననాటినుంచి విజయాలు సాధించాలని కోరిక ఉంటుంది, ఆకోరికలకు సమాధానం ఒక్క నారాయణ పాఠశాల మాత్రమే అని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు తల్లిదండ్రులను అలరించాయి. కార్యక్రమంలో అందంగా తీర్చిదిద్దినందుకు పాఠశాల ప్రైమరీ ఇంచార్జి కనక దుర్గ, ప్రైమరీ అధ్యాపక బృందం మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బందిని యాజమాన్యం తరుపున ఆర్ అండ్ డి హెడ్ వాణి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాంప్రసాద్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తమ పిల్లల తొలి విద్యా విజయాలను కళ్ళారా చూసిన తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేయడంతో ఈ కార్యక్రమం ఘనంగా ముగిసింది.

# గ్రంథాలయాల ఆధునీకరణే లక్ష్యంగా పనిచేయాలి

- **మంత్రి కందుల దుర్గేష్**
- **ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ జుత్తిగ నాగరాజుకు మంత్రి కందుల దుర్గేష్ దిశానిర్దేశం.**
- **బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా మంత్రి దుర్గేష్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జుత్తిగ నాగరాజు**
- **పార్టీ బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచన**

**ప్రజా భూమి ప్రతినిధి-నిడదవోలు**

ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధి, ఆధునీకరణపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ సూచించారు. సోమవారం నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలం తీపర్రులో జరిగిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి దుర్గేష్‌ని ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన జుత్తిగ నాగరాజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ ఆయనకు అభినందనలు తెలుపుతూ పలు కీలక సూచనలు చేశారు. గ్రంథాలయాల్లో విద్యార్థులకు, నిరుద్యోగ యువతకు పోటీ పరీక్షలకు ఉపయోగపడే అత్యాధునిక పుస్తకాలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ప్రస్తుత కాలానికి అనుగుణంగా గ్రంథాలయాలను కేవలం పుస్తకాలకే పరిమి



తం చేయకుండా డిజిటల్ వసతులతో ఆధునీకరించాలని కోరారు. ఉండి నియోజకవర్గ జనసేన ఇంచార్జిగా కూడా బాధ్యతలు నిర్వహిస్తున్న నాగరాజుకు జనసేన పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేసే దిశగా కృషి చేయాలని మంత్రి సూచించారు. నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, గ్రంథాలయాల అభివృద్ధికి మరియు పార్టీ పటిష్టతకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఈ సందర్భంగా జుత్తిగ నాగరాజు మంత్రి దుర్గేష్ కి విన్నవించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

# మృతదేహం కోసం చేస్తున్న గాలింపు చర్యలను పరిశీలించిన ఏఎస్పి





**ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం.**

మండలంలోని రాజుపేట గ్రామానికి చెందిన బొర్రా శివరామకృష్ణ గత శుక్రవారం ఈతకు వెళ్లి గల్లంతు అయిన మృతదేహం కోసం చేస్తున్న గాలింపు చర్యలను, ఏఎస్పి బి హేమంత్ సోమవారం పరిశీలించారు. శబరినదిలో గల్లంతైన శివరామకృష్ణ దేహం కోసం ఆ రోజు నుండి గజ ఈతగాళ్ళు, కాకినాడ నుంచి వచ్చిన ఎస్ డి ఆర్ ఎఫ్ టీం, కూడ ఎస్ డి ఆర్ ఎఫ్ బోట్ మరియు లంగారు ధ్వారా, డ్రోన్ ద్వారా గాలింపు చర్యలను ఎస్ఐ సాదిక్ ఆద్వర్యంలో ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఏఎస్పి ఎస్ టి ఆర్ ఎఫ్ బృందనికి, స్తానిక పోలీస్ సిబంది కి, రెవెన్యూ సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఎవరు కూడ శబరి నదిలో ఇతకు వెళ్లకుండా ఉండేలా హెచ్చరిక బోర్డు లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఎటపాక సిఐ కన్నప్పరాజు, ఎస్ఐ సాదిక్, వీఆర్వో భవాని, స్తానిక పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కూనవరం గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారిగా డీ కే కాంతారావు



**ప్రజాభూమి ప్రతినిధి-ఉప్పలగుప్తం**

ఉప్పలగుప్తం మండలం కూనవరం గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారిగా ఉప్పలగుప్తం డిప్యూటీ ఎంపీడీవో డీ కే .కాంతారావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. తొలుత ప్రత్యేక అధికారి కాంతారావుకి సర్పంచ్ వాకపల్లి ఈశ్వరి సత్యనారాయణ కూటమి నాయకులు పుష్పగుచ్ఛం అందించారు. సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన పంచాయతీ అధికారి గదిలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రామంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలోఆకుల రాము. ఆకుల బుజ్జి .పండు వెంకటేశ్వరరావు మాజీ సర్పంచ్ సెక్రటరీ బాలాజీ .వెటర్నరీ వెంకట రమణ. పంచాయతీ గుమాస్తా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# 30 ఏళ్ల తర్వాత వెలుగులు...
# ఇంకా ఒక లైన్ పెండింగ్‌తో మంత్రిపాలెం కాలనీ ఆశగా ఎదురుచూపులు

**ప్రజాభూమి ప్రతినిధి – పరవాడ**

అనకాపల్లి జిల్లా పరవాడ మండలం, పెందుర్తి నియోజకవర్గ పరిధిలోని మంత్రి పాలెం కాలనీ (85వ వార్డు), సర్వే నెంబర్ 266లో 1992లో ఇచ్చిన పట్టాలున్నప్పటికీ దాదాపు 30 ఏళ్లుగా ప్రాథమిక సదుపాయాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా విద్యుత్ సౌకర్యం లేక చీకట్లలోనే జీవనం కొనసాగించిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికీ కాలనీకి కరెంటు పోల్స్ ఏర్పాటు కావడం ప్రజల్లో ఆనందాన్ని నింపింది. జనసేన కూటమి నాయకులు జెర్రిపోతుల అప్పారావు, వీర మహిళ



పచ్చికూరు వెంకట వరలక్ష్మి, బాబురావు, సానా పతి రాజు, గొల్లవెల్లి శ్రీను, కర్ణం రెడ్డి శ్రీను, మాధవ్, గళ్ళ చిన్నారావు, ప్రకాష్, సాలాపు రాజు, అల్లు మల్లరాజు, జెర్రిపోతుల సన్యాసిరావు కృషితో ఈ సమస్య పరిష్కార దిశగా ముందడుగు పడింది. విద్యుత్ శాఖ ఏఈ అశోక్, లైన్మెన్ రమణ సహకారంతో కాలనీలో కరెంటు పోల్స్ ఏర్పాటు చేయడం జరిగింది. అయితే కాలనీలో ఒక లైన్ మాత్రమే వేయగా, అదే కాలనీలో మరో లైన్ స్టేజ్ దగ్గర పార్క్ ప్లేస్ వద్ద ఇంకా పెండింగ్‌లో ఉంది. ఆ లైన్ కూడా పూర్తయితే కాలనీ మొత్తం విద్యుత్ సౌకర్యం పొందే అవకాశం ఉంది. ఇప్పటికైనా మిగిలిన లైన్ పనులు త్వరగా పూర్తి చేసి కాలనీ మొత్తం వెలుగుల్లో ముంచాలని ప్రజలు కోరుతున్నారు.

## మండల వ్యాప్తంగా 100 నిఘా నేత్రాలు ఏర్పాటుకు కృషి
### ఆర్థిక తోడ్పాటుకు మాజీ డిసిసిబి సభ్యులు పోలిరెడ్డి సుబ్బారెడ్డి




**ప్రజాభూమి బ్యూరో-అన్నమయ్య**

లక్కిరెడ్డిపల్లి మండల వ్యాప్తంగా 100 నిఘా నేతల ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామని ఎస్సై గోల్కొండ శోభ అన్నారు సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రతి గ్రామంలో మూడు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు దాతలు ప్రజాప్రతినిధులు స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు ప్రజలు సహకరించాలని ఆమె కోరారు అలాగే మాజీ డిసిసిబి డైరెక్టర్ పోలిరెడ్డి సుబ్బారెడ్డి రూ 20 వేల రూపాయల విలువగల సోలార్ అనుసంధానంలో సీసీ కెమెరాలు అందజేస్తానన్నారు ఇలాంటి దాతలు మరింత మంది ముందుకొస్తే మండల వ్యాప్తంగా దొంగతనాలు చోరీలు ఇతర వ్యక్తుల సంచారం కట్టడి చేస్తామని ఆమె అన్నారు సీసీ కెమెరాలు ఉండటంవల్ల కొత్త వ్యక్తులు వచ్చిన కెమెరాలు రికార్డు అవుతాయని చోరీకి పాల్పడే వాళ్లను అదుపులోకి తీసుకునేందుకు మరింత సులువుగా ఉంటుందన్నారు.

# అభివృద్ధి, సంక్షేమంతో పాటు ప్రజా భద్రత ప్రభుత్వ లక్ష్యం

- **అభివృద్ధికి చిరునామా హిందూపురం**
- **పోలీస్ శాఖకు వాహనాల అందజేతలో ఎమ్మెల్యే బాలకృష్ణ**

**ప్రజాభూమి ప్రతినిధి – హిందూపురం టౌన్**

అభివృద్ధి, సంక్షేమంతో పాటు ప్రజల భద్రత, ఆరోగ్య భద్రత సైతం ప్రభుత్వ బాధ్యతని హిందూపురం శాసనసభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం హిందూపురం పర్యటనకు వచ్చిన నందమూరి బాలకృష్ణ కు పట్టణ అధ్యక్షులు వెంకటేష్ పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. సాయంత్రం బాలకృష్ణ నివాసం వద్ద స్వచ్ఛంద సంస్థల సహకారంతో పోలీస్ శాఖకు మూడు బొలెరో వాహనాలు, 9 అపాచీ ద్విచక్ర వాహనాలను జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ కు అందజేశారు. అంతకు ముందు ఎమ్మెల్యే బాలకృష్ణ జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ తో కలిసి జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాలకృష్ణ మాట్లాడుతూ, ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులతో ఉన్నప్పటికీ ప్రజా సంక్షేమం, అభివృద్ధి, భద్రతపై ఎక్కడా రాజీ పడకుండా నిధులను కేటాయి




స్తోందన్నారు. హిందూపురం నియోజకవర్గంలో శాంతిభద్రతల పరిరక్షణ, పోలీసు వ్యవస్థను బలోపేతం చేయడం లక్ష్యంగా చేసుకొని, కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా ముగ్గురు కార్పొరేట్ వ్యాపారులతో చర్చించి, పోలీస్ శాఖకు వాహనాలను సమకూర్చి ఇవ్వడం జరిగిందన్నారు. గతంలో పోలీస్ శాఖకు రూ.30 లక్షలతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, మరో రూ.10 లక్షలతో పోలీస్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు, రూ. 10 లక్షల తో మహిళా పోలీసుల సౌకర్యార్థం మరుగుదొడ్ల ఏర్పాట్లను చేశామన్నారు. నిత్యం ప్రజా భద్రత కోసం కష్టపడుతున్న పోలీస్ శాఖకు తాము ఎంత సహకరించిన తక్కువేనన్నారు. అదే విధంగానే ప్రజల ఆరోగ్య భద్రత సైతం తన బాధ్యతగా ఎన్.టి.ఆర్ రథాన్ని ఏర్పాటు చేసి ప్రతిరోజూ నియోజకవర్గంలో వైద్య పరీక్షలను ఏర్పాటు చేసి ఉచితంగా మందులను సైతం పంపిణీ చేస్తున్నామన్నారు. భద్రతమైన సమాజం, ఆరోగ్యమైన జీవనం అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు బాలకృష్ణ వివరించారు. రాష్ట్రంలోనే అభివృద్ధి చెందిన నియోజకవర్గం ఏదైనా ఉందంటే అది హిందూపురం నియోజకవర్గం అని చెప్పుకునేలా ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. జిల్లా ఎస్ పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ, ప్రజల రక్షణ కోసం నిత్యం కష్టపడుతూ శాంతి భద్రతలను కాపాడే పోలీసులకు ఈ నూతన వాహనాలు మరింత సహాయపడతాయన్నారు. పోలీస్ సిబ్బందికి ఈ వాహనాల అందజేత సంతోషకరమని, సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు ఈ వాహనాలు దోహదపడతాయని తెలిపారు. అనంతరం పోలీస్ శాఖ తరపున జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, స్థానిక డి.ఎస్.పి మహేష్ బాలకృష్ణకు ప్రత్యేక మెమొంటోను ఇచ్చి కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా పోలీస్ శాఖకు వాహనాలు అందించిన వ్యాపారులకు బాలకృష్ణ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శులతో పాటు టిడిపి నాయకులు, పట్టణ సిఐలు, తదితరులు పాల్గొన్నారు.

## అర్లగట్టు తవ్వకాలపై అనుమానాలు - రైతుల్లో ఆందోళన



**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

ఎన్టీఆర్-ఏలూరు జిల్లాల సరిహద్దులోని తోటపల్లి గ్రామ పరిధిలో అర్లగట్టు ప్రాంతంలో జరుగుతున్న తవ్వకాలు వివాదాస్పదంగా మారుతున్నాయి. సుమారు నాలుగు హెక్టార్లకు మాత్రమే అనుమతులు ఉన్నాయని నిర్వాహకులు చెబుతున్నప్పటికీ, తవ్వకాలు ఆ పరిమితిని మించుతున్నాయన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తవ్వకాల ప్రభావంతో గ్రామీణ రహదారులు దెబ్బతినడం, మామిడి తోటలు నష్టపోవడం జరుగుతోందని రైతులు చెబుతున్నారు. లారీల రాకపోకల వల్ల రోడ్లు దెబ్బతిని, నీటి సరఫరా కూడా ప్రభావితమవుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా, గన్నవరం నియోజకవర్గంలో మైనింగ్‌కు అనుమతులు లేవని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పేర్కొనడం, ప్రస్తుతం జరుగుతున్న తవ్వకాలపై సందేహాలను పెంచుతోంది. ఇటీవల గ్రావెల్ తరలింపు పెరగడం కూడా చర్చనీయాంశమైంది.

## నూతన కోర్సులతో ఇంటర్మీడియట్ విద్యా సంవత్సర అడ్మిషన్లు
### -జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ లీలాధర్ రెడ్డి




**ప్రజా భూమి ప్రతినిధి-పులివెందుల టౌన్**

పులివెందులలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఇంటర్మీడియట్ నూతన కోర్సులతో నూతన విద్యా సంవత్సరానికి గాను అడ్మిషన్లు ప్రారంభమై నవని కళాశాల ప్రిన్సిపల్ లీలాధ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం విలేకరులతో ఓ ప్రకటనలో మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు యధా విధంగా నూతన విద్యా సంవత్సరానికి సంబంధించి ఎంపీసీ, బైపిసి, సీఈసీ, హెచ్ ఇ సి, నర్సింగ్ , కంప్యూటర్ సైన్స్ విభాగం నందు అడ్మిషన్లతోపాటు నూతనంగా మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ , కమర్షియల్ గార్మెంట్ టెక్నాలజీ తదితర విభాగాల లో రానున్న విద్యా సంవత్సరానికి గాను అడ్మిషన్లు జరుగుచున్నవని ఆసక్తి గల పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు దరఖాస్తు చేసుకొనవలెనని తెలియజేశారు.

## యానాంలో కాంగ్రెస్ అభ్యర్థి తరుపున ప్రచారం లో పాల్గొన్న పులివెందుల నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి

**ప్రజా భూమి ప్రతినిధి-పులివెందుల**



పాండిచ్చేరి రాష్ట్రం యానాం నియోజకవర్గం లో ప్రస్తుత ఎమ్మెల్యే ఇప్పటి కాంగ్రెస్ అభ్యర్థి గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ అభ్యర్థి గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్,యానాం కాంగ్రెస్ అద్యక్షుడు దినేష్, అభ్యర్థి సతీమణి స్నేహారెడ్డి ,అభ్యర్థి అమ్మ భారతి, ఆంధ్ర ప్రదేశ్ కెకెసి రాష్ట్ర అద్యక్షులు కైపు వెంకట కృష్ణ రెడ్డి , ఆంధ్ర ప్రదేశ్ మహిళా అధ్యక్షులు అమర్జా బేగ్ ల తో పాటు పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జ్ మూలంరెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి కలిసి యానాం పురవీధులలో కాంగ్రెస్ కి ఓటు వేయాలంటు ప్రజలను అభ్యర్థించారు . ఈ కార్యక్రమంలో నాయకులు ఫిరోజ్ హుస్సేన్, వీరమల్లు, బాబి, రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి స్థాపన దినోత్సవ వేడుకలు



**ప్రజా భూమి ప్రతినిధి-కుకునూరు**

మండల కేంద్రమైన కుకునూరులో బిజెపి పార్టీ జెండా ప్రాంగణంలో పార్టీ నాయకులు కార్యకర్తల నడుమ బిజెపి 46వ స్థాపన దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. బిజెపి మండల పార్టీ అధ్యక్షులు కెవిఎన్ దొర జెండా ఆవిష్కరణ చేశారు. బిజెపి ధార్మిక సెల్ జిల్లా కో కన్వీనర్ వాడపల్లి లక్ష్మాచార్యులు మాట్లాడుతూ బిజెపి పార్టీ 1980 ఏప్రిల్ 6న అటల్ బీహార్ వాజ్పేయి గారి ఆధ్వర్యంలో ప్రారంభించబడింది అని నాటి నుండి నేటి వరకు పార్టీ భారతదేశ అభివృద్ధి కోసం పనిచేస్తున్నదని తెలిపారు. పార్టీ మండల మాజీ అధ్యక్షులు జిల్లా నాయకులు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దేశానికి పార్టీ నాయకులు చేసిన సేవలు కృషి గురించి కొనియాడారు. నాయకులు కార్యకర్తలు స్వీట్స్ పంచి పార్టీ ఆవిర్భావ వేడుకలు జరుపుకున్నారు. ప్రతి కార్యకర్త నాయకుడు పార్టీ అభివృద్ధి కోసం పనిచేయాలని తీర్మానించుకున్నారు .ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుప్తా లక్ష్మణరావు , ఎం బుచ్చయ్య చౌదరి, పి నాగేశ్వరరావు, ఎం విగ్నేశ్వర రావు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బి అప్పారావు, మండల కార్యదర్శి వీ శేషగిరి యాదవ్, బాల మణికంఠ మరియు కార్యకర్తలు టీ నాగేశ్వరరావు ఎం మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## వర్షం ప్రభావం- విద్యుత్ సరఫరాకు అంతరాయం, మరమ్మతులు ప్రారంభం

**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**



సోమవారం మధ్యాహ్నం కురిసిన భారీ వర్షం కారణంగా ఆగిరిపల్లి-నూజివీడు రహదారిలోని వడ్లమాను గ్రామ సమీపంలో మరియు ఎస్ఎఫ్ఐ స్కూల్ పక్కన చెట్లు కరెంట్ పోల్స్‌పై పడటంతో విద్యుత్ తీగలు కింద పడిపోవడంతో ఆగిరిపల్లి మండలం పరిధిలోని అమ్మవారి గూడెం, నరసింగపాలెం, చొప్పరమెట్ల, తాడేపల్లి గ్రామాల్లో విద్యుత్ సరఫరా పూర్తిగా అంతరాయం కలిగింది. సమాచారం అందుకున్న వెంటనే ఏఈ మస్తాన్ ఖాన్ స్పందించి సిబ్బందితో కలిసి మరమ్మతు పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏడి జె బాలాజీ, లైన్మెన్ శోభన్ బాబు, ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.